

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 20, మార్చి 2025 | 16 పేజీలు




## పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 , బి ఎన్ ఎస్ ఎస్ అమలు

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

వరంగల్ క్రైమ్, ప్రభాత వార్త

వరంగల్ పోలీస్ కమిషనరెట్ పరిధిలో జరిగే పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో అయా పరీక్ష కేంద్రాల వద్ద మార్చి 21 నుండి ఏప్రియల్ 4 వరకు సెక్షన్ 163 తీవిళీళీ యాక్ట్ 2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని ఓ ప్రకటనలో తెలిపారు.పదవ తరగతి పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాలకు ఐదు వందల మీటర్ల దూరం వరకు ఇద్దరికి..

9లో..

2 లో..





## అంకెల గారడి తప్ప..

# రాష్ట్ర సంక్షేమం కొరవడినది..

- వరంగల్ కు ఒరిగింది లేదు..
- బడ్జెట్ లో అండర్ డ్రైనేజీ ఊసే లేదు..
- ఆటో డ్రైవర్ల సంక్షేమం మరిచిన ప్రభుత్వం..
- ఆరు పథకాలు గ్యారెంటీకి క్లారిటీ లేదు..

**హన్మకొండ బ్యూరో, ప్రభాత వార్త :** ప్రజా ప్రయోజనాలే ధ్యేయంగా, పారదర్శకంగా ,జవాబు దారి తనంతో 2025 26 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ అంకెల గారడి తప్ప వరంగల్ జిల్లా కు ఒరిగింది ఏమీ లేదని రాజకీయ విశ్లేషకులు , ఆర్థిక వేత్తలు భావిస్తున్నారు. సంక్షేమం అభివృద్ధి సమపాళ్లల్లో పెట్టడంలో సఫలీకృతం అయ్యామని ప్రకటించడం తప్ప ఒరిగింది ఏమీ లేదని భావిస్తున్నారు. ఎన్నిక కోడ్ అమలు కావడం తో అభివృద్ధి పనులకు అంతరాయం కలిగింది అనడం హాస్యాస్పదంగా భావిస్తున్నారు.పనులు చేయలేక సాకులు చెప్పడం ఇదే నెమో అనిపించింది. తెలంగాణ రైజింగ్ 2050 ప్రణాళికలతో పాలన ముందుకు సాగుతున్న విషయం, ప్రస్తావన నిట్టూర్పు మిస్తుంది.రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ 200 బిలియన్ డాలర్లు రాబోయే 10ఏండ్ల కాలంలో దాన్ని ఐదు రెట్లు అభివృద్ధి చేసి వెయ్యి బిలియన్ డాలర్లు వ్యవస్థ రూపాంతరం చెందే దిశగా కార్య చరణ ఉంటుంది అనడం భావ్యమేనా.



## లక్ష్మీనర్సింహస్వామి జాతరనా...!

# రాజకీయ వర్గాల జాతరనా...!

- జాతరలో రాజకీయ రంగుల ప్రభబండ్లను నిషేదించాలని భక్తుల వేడుకోలు
- హైందవ ధర్మాన్ని కాపాడటమంటే హిందుసనాతన ధర్మ లక్షణం ఇదేనా..?

**సంగెం, మార్చి 18, ప్రభాతవార్త:** సృష్టికి సృష్టి జగన్మాత అయితే ప్రతిసృష్టికి త్రిమూర్తులైన బ్రహ్మా, విష్ణు, ఈశ్వరులు వీరిలో దశవతారుడైన ఒకరు విష్ణుమూర్తి ఈ దశవతార రూపంలో ఒక భాగమే లక్ష్మినర్సింహస్వామి అవతారం ఒకటి లోక కళ్యాణం కోసం శ్రీమన్నారయుడు కలియుగంలో విభిన్న రూపాల్లో వివిధ ప్రదేశాల్లో నెలకొన్నాడు. తెలంగాణ ప్రదేశాల్లో కూడా ఎన్నో ప్రాంతాల యందు వెలిశాడు దశవతారుడు.



2 లో..



## ఎస్ఎస్సి పరీక్షలు

# పక్కడ్బందీగా నిర్వహించాలి

- జిల్లాలో 49 పరీక్ష కేంద్రాలకు మూడు ప్లేయింగ్ స్క్వాడ్లు
- పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు
- భయాందోళన లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసేలా చర్యలుండాలి
- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ కలెక్టరేట్ మార్చ్ 19 ప్రభాతవార్త:** ఈనెల 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు పదవ తరగతి వార్షిక పరీక్షలను అధికారులు సమన్వయంతో పక్కడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. బుధవారం కలెక్టరేట్లో సంబంధిత శాఖల అధికారులతో పరీక్షల నిర్వహణపై సమీక్షి ంచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 వరకు పరీక్షలు నిర్వహిస్తారని, జిల్లాలో 49 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, అందుకు 49 ముఖ్య పర్యవేక్షకులు 49 శాఖ అధికారులు, మూడు ఫ్లయింగ్ స్క్వాడ్లు , నలుగురు కస్టోడియన్లు 461 మంది ఇన్విజిలేటర్లను నియమించామని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు,144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్ష కేంద్రాల సమీపంలో జిరాక్స్ సెంటర్లను...

16లో..

# అంకెల గారడి తప్ప.. రాష్ట్ర సంక్షేమం కొరవడినది..

మొదటిపేజీ తరువాయి

2024 25 ఆర్థిక సంవత్సరం లో తెలంగాణ స్థూల రాష్ట్ర ఉత్పత్తి గత సంవత్సరంతో పోలిస్తే 10.1 శాతం జిడిపి వృద్ధి రేటు నమోదు కావడం అంకెల గారడి తప్ప ఒరిగింది ఏమీ లేదని భావిస్తున్నారు. విద్యాశాఖకు గత ఏడాది కంటే స్వల్పంగా పెరిగినప్పటికీ సరిపోని కేటాయింపులు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న 15!! హామీకి ఆమడదూరంలో కేటాయింపు. ఈ సంవత్సరం రూ 3,04,965 కోట్ల బడ్జెట్లో విద్యకు కేటాయించింది రూ 23108 కోట్లు (7.57!!). గత సంవత్సరం రూ 2,91,159 కోట్ల బడ్జెట్ లో విద్యకు కేటాయించింది రూ 21292 కోట్లు (7.32!!) రూ 1816 కోట్లు ( 0.25!!) పెరిగినప్పటికీ కాంగ్రెస్ పార్టీ హామీకి ఆమడదూరంలోనే ఆగిపోయింది. పాఠశాల విద్యకు రూ 19464 కోట్లు, ఉన్నత విద్యకు రూ 3643 కోట్లు కేటాయించారు. విద్యాశాఖ పరిధిలో ఉన్న 26067 పాఠశాలలను గాలికొదిలేసి, రెసిడెన్షియల్, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ గురించి మాత్రమే ప్రభుత్వం మాట్లాడుతున్నది. గురుకులాల్లో చదివేది 5.5 లక్షల మంది మాత్రమే. ప్రభుత్వ, జిల్లాపరిషత్, మండల పరిషత్ పాఠశాలల్లో చదివే విద్యార్థులు 16 లక్షలు. వారిలో అత్యధికులు బడుగు బలహీన వర్గాల వారు మరియు బాలికలు. వీరికి నాణ్యమైన విద్య అందించడానికి ఈ కేటాయింపులు ఏమాత్రం సరిపోవు. విద్యాశాఖ పరిధిలోని పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు, మెరుగైన మధ్యాహ్నభోజనం అందించేందుకు, నాణ్యమైన విద్యను అందించడానికి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా విద్యకు 15!! నిధులు కేటాయించాలని టిఎస్ యుటిఎఫ్ డిమాండ్ చేస్తోంది. కృతజ్ఞతలతో చావ రవి అధ్యక్షుడు, ఎ వెంకట్ ప్రధాన కార్యదర్శి. టిఎస్ యుటిఎఫ్.

### అర కొర నిధుల కేటాయింపులతో విద్య మెరుగు పరచలేము
### విద్యకు ప్రాదన్యమివ్వని రాష్ట్ర బడ్జెట్

**కడారి భోగేశ్వర్ : టి పి టి ఎఫ్.పూర్వ రాష్ట్రకార్యదర్శి**

ప్రభుత్వ బడుల వసతుల కల్పనలో జాతీయస్థాయిలో 36 రాష్ట్రాల్లో తెలంగాణ 32వ స్థానంలో ఉండగా.. నాణ్యమైన విద్య, సమర్థంగా బడుల నిర్వహణలో 27వ స్థానంలో ఉందని తెలంగాణ విద్యా కమిషన్ తెలిపితే, ఆ స్థితిని మెరుగు పరిచే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజు ప్రవేశపెట్టిన రెండో బడ్జెట్లో విద్య కు నిధుల కేటాయింపు లేదు. గత సంవత్సర కేటాయింపు 21,292 ఉండగా , ఈ సంవత్సరం 0.26 శాతం నిధుల కేటాయింపు అధికంగా ఉంది. ఇది మొత్తం బడ్జెట్ 3,04,965 కోట్లలో విద్య కు 23,108 కోట్ల రూపాయలు ( 7.57 శాతం నిధులు) ప్రభుత్వ విద్యా సంస్థల అభివృద్ధి కి ఏ మాత్రం సరిపోవు. గత సంవత్సరం కన్నా బడ్జెట్ పరిమాణం 1816 కోట్లు మాత్రమే పెరిగినట్లు కనిపించినా , పెరిగిన ధరలు, ద్రవ్యోల్బణానికి సరిపోతుంది. ఉప ముఖ్యమంత్రి తన ప్రసంగంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ గురించి గొప్పగా చెప్పారు. కాని 18,259 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు, 4843 ఉన్నత పాఠశాలల గురించి ప్రస్తావన లేదు. అవి నిధుల లేమితో కునారిల్లుతాయి.కాగా కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్ లో 15 శాతం నిధులు కేటాయిస్తామని సగమే కేటాయించడం ప్రజల కు ఇచ్చని హామీని నెరవేర్చ లేదు. 662 గురుకులాలు స్వంత భవనాలు లేవని ప్రసంగంలో ప్రస్తావించిన మంత్రి భవనాల కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించలేదు.వెరసి బడ్జెట్లో విద్యారంగ అభివృద్ధికి ప్రాధాన్యత కొరవడింది.

### తెలంగాణ బడ్జెట్ పై బిజెపి హనుమకొండ జిల్లా మాజీ అధ్యక్షురాలు శ్రీమతి రావు పద్మ రెడ్డి గారి స్పందన:



కాగితాలకే తప్ప..... కార్యాచరణకు నోచుకోని కల్పితాల బడ్జెట్ ఇది. అంకెల గారడీ ద్వారా మరోసారి తెలంగాణ ప్రజలను నిట్టనిలువునా మోసం చేసిన బడ్జెట్ ఇది. అంచనాలు భారీ.. కేటాయింపులు, అమల్లో మాత్రం సారీ అని కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి స్పష్టం చేసింది. ఇదీ రాష్ట్ర ప్రభుత్వ అసమర్థత పాలనకు నిదర్శనం. ఆరు గ్యారంటీలు అని ఎంతో అట్టహాసంగా ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ వాటి అమలు పై ప్రజలు ఆశలు వదులుకునేలా బడ్జెట్ నీ రూపకల్పన చేసింది. పదేళ్ల పాటు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అఖాతంలోకి నెట్టేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం తీరు రాష్ట్రాన్ని పెనం పై నుంచి పొయ్యిలోకి పడేసినట్లు చేసింది. 15 నెలల పాటు పాలించిన తర్వాత కూడా 6 గ్యారెంటీలు, 420 వాగ్దానాల అమలును పూర్తిగా విస్మరించింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం. వివిధ ప్రాజెక్టులకు భారీగా ప్రకటనలు చేసినా.. కేటాయింపులు, ఆచరణ శూన్యమని ఈ బడ్జెట్ ద్వారా స్పష్టమైంది. ఎన్నికల హామీలపై ప్రజలు ఆశలు వదులుకోవాలని తెలంగాణ బడ్జెట్ నిరూపించింది. ప్రభుత్వ ఆదాయం, రాబడిపై కనీస అవగాహన లేకుండా అంచనాలు రూపొందించారు. రైతులను, యువతను, విద్యార్థులను, మహిళలను, వృద్ధులను, ఉద్యోగులను ఇలా ప్రతి వర్గాన్ని అత్యంత దారుణంగా మోసం చేసింది రేవంత్ రెడ్డి ప్రభుత్వం. అప్పుల విషయంలో.. బీఆర్ఎస్ ప్రభుత్వం తీరును తలదన్నేలా.. కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తోంది. విశ్వవిద్యాలయాల భూమిని అమ్మి నిధులు సమకూర్చుకోవాలనే కాంగ్రెస్ ప్రభుత్వం విధానాల వలన పెద మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత చదువులు దూరం చేయాలనే ఆలోచన. అమలుకు నోచుకోని హామీలు ఇచ్చి, అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. వాటిని అమలు చేయకుండా తప్పించుకుటోంది. ప్రజాసంక్షేమాన్ని, రాష్ట్రాభివృద్ధిని విస్మరించిన ఈ బడ్జెట్ ను ఖండిస్తున్న .

# లక్ష్మీనర్సింహస్వామి జాతరనా...! రాజకీయ వర్గాల జాతరనా...!

మొదటిపేజీ తరువాయి



ఆనాటి నుండి విష్ణుస్వరూపుడైన లక్ష్మినర్సింహస్వామి భక్తుల పూజలు అందుకుంటూ కోరిన కోరికలు తీర్చే మహిమాన్వితగల శ్రీమన్నారయుడిగా ఒక జాతరలాగా మారిపోయి కొమ్మాల లక్ష్మినర్సింహస్వామి జాతరగా నాటి నుండి పిలువబడుతుంది. ఈ జాతరలో ప్రభబండ్లకు ప్రాముఖ్య ఎలా వచ్చిందంనేది వివరాల్లోకి వెళితే శ్రీమన్నారయుడి మహిమన్వీములో భాగంగా కొమ్ముల అనే ప్రాంతంలో కొమ్ముమవంశీయులు అనే రైతులు వ్యవసాయం చేసుకుంటూ జీవనాధారం పొందేవారు. ప్రతి యేటా లాగానే పంట చేలల్లో విత్తనాలు నాటారు. ఆ సంవత్సరం పంట చేనులు బాగా ఏపుగా పెరిగి కాపు రావడంతోనే అక్కడ అడువుల్లో ఉండే జంతువులు నక్కలు, తోడెల్లు, ఏదులు, అడవిపందులు రైతుల పంటలు పూర్తిగా నాశనం చేయసాగాయి. కొమ్ముల వంశీయుల నుండి ఒక రైతు నిద్రాహారాలు మాని వ్యవసాయ చేను వద్దనే పడుకొని ఆ రాత్రి గాఢ నిద్రలో ఉన్న ఆ రైతు కళలోకి లక్ష్మినర్సింహస్వామి ఏనుగు రూపంలో కళలో వచ్చి మీరు జంతువులను చంపకండి, నీను మీ పంట చేల్ల కాడ కాపల ఉంటానని చెప్పి మాయమై పోయాడు. ఈ కళ వృత్తాతం రైతు ఇంటికి వెళ్లిన తర్వాత గ్రామంలోని వారి వంశీయులందరికి చేరవేశాడు. దీంతో వారు జంతువులను వేటాడం మానేశారు. ఆ సంవత్సరం నుండి పంట చేల్లు నాశనం కాకుండా బాగా పండేవని భక్తులకు నమ్మకం ఆ నమ్మకంతోనే భక్తులు ప్రతి సంవత్సరం గడ్డి, చెక్కలతో తయారు చేసిన ఏనుగు, గుర్రం, నెమల్లు, వివిధ రకాల బొమ్మలను ఎడ్ల బండ్లపై పెట్టుకొని జాతరలో వస్తుంటే ఎంతో ఆకర్షనీయంగా నేటికి కనిపిస్తుంటాయి. కొమ్మాల లక్ష్మినర్సింహస్వామి అంటేనే భక్తులకు కోరిన కోర్కెలు తీర్చే మహిమగల దేవుడని భక్తులు మొక్కుతున్న తీరుగా వివిధ రూపాలంకరణలతో ప్రభబండ్లు కట్టుకొని అందంగా అలంకరించుకొని దానిపై దగ దగ మెరిసే కంచు చెంబులు, బోర్లించుకొని నాటి కర్రతో తయారు చేసిన ఎడ్లబండ్లను అలంకరించి అరచేతులతో రంగులు అద్దుకొని ఎడ్ల ఒంటిపై అచ్చులు అద్దేవారు. వాటి కొమ్ములకు అలంకరణ చేసి వాటి నడుమ బెల్టుపట్టీలు, కాళ్లకు గజ్జులు, మెడకు మువ్వలు కట్టేవారు. బండి వెనుకల వంట సామాగ్రి మేకపొట్టేళ్లు, గొర్రె పొట్టేళ్లు, ఎడ్లకు మేత కట్టుకొని జాతరకు తరళే ముందు ఇంటి గుమ్మం ముందు ఊరి పొలిమేర దాటే వారకు డప్పు చప్పుళ్లతో ఒక దాని వెంట ఒక బండి వెళుతుంటూ చూపరులను ఆకుట్టుకునేది. భక్తుల్లో ప్రత్యేకమైన మొక్కుబడిగా ఒక్కటి ఉంది. ప్రభబండ్లలో ఒక్కటిగా కనిపించేది. మేకపోతుల బండి ఈ మేకపోతుల బండి జాతరలో ప్రత్యేక ఆకర్షణీయంగా కనబడుతుంది. ఇది ఒక్కింత ఆశ్చర్యకింపులను చేస్తుంది. ఇందులో మేకపోతుల బండి లాగడం అంటే, మేకపోతులు ఏంటి బండి లాగడం ఏమిటనే సందేహం కలుగుతుంది. అది భగవంతుని మహిమాన్వితమని భక్తుల విశ్వాసం. పంటలు బాగా పండితే ధాన్యం చెల్లిస్తామని భక్తులు మొక్కుతుంటారు. అందుకు భగవంతునికి ధాన్యం కూడా సమర్పిస్తారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో లక్ష్మినర్సింహస్వామి దేవాలయాలు ఉన్నా కూడా నేడు వరంగల్ జిల్లా, గీసుగొండ మండలం, కొమ్మాల గ్రామంలో ఇది ఒక ప్రత్యేకమైనటువంటిదిగా స్వామి వెలిసిన నాటి నుండి భక్తులు మొక్కులు చెల్లించుకునేటివి. ఈ జాతరలో ఒక విశేషనమైనదిగా చెప్పవచ్చు. భక్తుల కోర్కెలు కూడ సఫలీకృతం అవ్వడంతో ఇతర జిల్లాల నుండి కూడా భక్తులు, కొమ్మాల లక్ష్మినర్సింహస్వామి దేవాలయానికి వస్తుంటారు. ఇంతటి విశేషమైన జాతర ఎప్పుడు జరుగుతుందనే వివరాల్లోకి వెళితే ప్రతి సంవత్సరం హోలి పౌర్ణమి నుండి ప్రారంభమై తెలుగు సంవత్సరాది ఉగాధి వరకు కొనసాగుతుంది. జాతరలో భాగంగా పది రోజులు భక్తులతో దేవాలయం కిక్కిరిసిపోతుంది. ఇందులో ఐదవ రోజు లక్ష్మిదేవితో సమేతంగా పారవేటకు మాడవీదుల్లో రథోత్సవం వేద బ్రాహ్మనోత్తములచే అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. ఈ రథోత్సవం నాడు లక్ష్మిదేవితో సహా భక్తులకు దర్శనమిస్తారు. ఈ రోజు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. తెల్లవారు ఆరవ రోజు నుండి భక్తుల సందడి నెమ్మదిగా తగ్గుముఖం పడుతూ మరో ఐదు రోజులు జాతర కొనసాగుతుంది. అనంతరం భక్తుల తాకిడి నెమ్మనెమ్మదిగా తగ్గుతూ వస్తూ ఉగాధి పర్వదినం వరకు మందకోడిగా భక్తులు వస్తుంటారు. దీంతో జాతర ముగుస్తుంది. తరువాయి రోజుల్లో భక్తులు నిత్యం దైవ దర్శనం కోసం వస్తుంటారు. ఇంతటి పవిత్రమైన జాతరను నాటి నుండి నేటి వరకు కూడా వస్తుంటారు. ఆనాటి జాతర సాంప్రదాయాలను నేటి వ్యవసాయ రైతులు కొనసాగించడం ఒక ఆచారమైతే దీనిని రాజకీయ వర్గాలు మాత్రం తమదైన శైలిలో తమ రాజకీయ పార్టీల రంగుల జెండాలతో నిచ్చెన లాంటి ఎత్తయిన ప్రభబండ్లను తయారు చేసి వాహనాలపై పెట్టుకొని వారి వారి వ్యక్తిగత రాజకీయ వర్గాలతో పోటిపడుతూ ప్రశాంతంగా జరిగే జాతరను రాజకీయ జాతరకు మార్చడం ఎంత వరకు సబము అంటూ భక్తులు బాహాటంగానే విమర్శలు చేస్తున్నారు. హిందు సమాజం అంటే ఇదేనా. హైందవ ధర్మం కాపాడటం అంటే హిందు సానాతన లక్షణం, హిందు సంస్కృతి యొక్క లక్ష్యం ఇదేనా అంటూ శాంతి భద్రతలకు భంగం కలగకుండా భక్తులకు ప్రశాంతతను కల్పించే విధి పోలీసువారిది అయితే దానిని విఘాతం కలిగించి పోలీసు వారి విధులకు బంగం కలిగించి మల్లి వారిపైననే నెపాలు మోపే లక్ష్యం రాజకీయ వర్గాలదా అంటూ భక్తులు తమ ఆవేదనను వెల్లడిస్తున్నారు. భక్తుడికి భక్తి ఒక్కటి మాత్రమే ఆ భక్తి ద్వారానే భగవంతుడి ద్వారా విముక్తి పొందడం. భక్తుని యొక్క లక్ష్యం మాత్రమే. పరమాత్ముడు సకల సృష్టిజీవును కాపాడే వాడు. కాని హింసకు ఎప్పుడు తావివ్వడు. ఏదేమైనా రాభోయే జాతరలో రాజకీయ పార్టీ రంగులతో తయారు చేసే ప్రభబండ్లను నిషేదించాలని నిషేదించి జాతరకు సజావుగా సాగే విధంగా ప్రశాంతత వాతావరణం కల్పించి భక్తులకు వుమక్తి కలిగేలా ప్రశాంతత వాతావరణం నెలకొల్పాలని ప్రజా ప్రభుత్వ ప్రతినిధులను అధికారులను పోలీస్ అధికారులను భక్తులు వేడుకుంటున్నారు.









# మహిళలకు ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ

**పోచంపల్లి ఫౌండేషన్ మరియు ఏపీఎల్ హెల్త్ కేర్ వారి ఆర్థిక సాయం**

*మార్చి 19, ప్రభాతవార్త బాలసముద్రం :*

పోచంపల్లి ఫౌండేషన్ మరియు ఏపీ ఎల్ హెల్త్ కేర్ వారి ఆర్థిక సహాయంతో సెంటర్ ఫర్ అర్బన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ వారి నిర్వహణలో మహిళలకు గతంలో ఉచిత శిక్షణ ఇచ్చిన నేపథ్యంలో వారికి బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయం బుధవారం రోజున ఉచితంగా కుట్టు మిషన్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ, శ్రీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు శ్రీ దాస్యం వినయ్ భాస్కర్, మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై కుట్టు మిషన్లు 378 మంది లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూమహిళల అభ్యున్నతి కోసం, ఆర్థికాభివృద్ధి కోసం కుట్టు మిషన్లను అందజేయడం జరుగుతోందని అన్నారు.పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందించడం జరుగుతోందని తెలిపారు.బీఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాద్ తర్వాత వరంగల్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసింది, కేసీఆర్ గారు వరంగల్ కి టెక్స్ టైల్స్ పార్కును తీసుకొచ్చారు.మహిళలకు ఉద్యోగ , ఉపాధి అవకాశాలు కల్పించడానికి నగరంలో కమ్యూనిటీ హాల్స్ నిర్మించడం జరిగింది. ఎన్నికలకు ముందు కుట్టు మిషన్లను పంపిణీ చేయాలని అనుకున్నాం. కానీ నేడు పంపిణీ చేస్తున్నాం.మహిళలకు బి ఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఆపదలో ఆదుకుంటుందని అన్నారు.వచ్చే నెల 27వ తేదీన జరిగే బి ఆర్ ఎస్ సభకు అధిక సంఖ్యలో పాల్గొని విజయంతం చేయాలి అని అన్నారు.ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ45 రోజుల పాటు మహిళలకు ఉచితంగా భోజనం పెట్టి ట్రైనింగ్ ఇచ్చాం.ఒకరి మీద ఆధారపడకుండా మహిళలు వారి కాళ్ల మీద వారు మీద నిలబడాలి.అధికారంలో లేకున్నా ఇచ్చిన మాట ప్రకారం ఉచితంగా కుట్టు మిషన్లు అందిస్తున్నాం.ఈ సర్టిఫికెట్స్ తో టెక్స్ టైల్ పార్క్ లో ఉద్యోగాలు పొందవచ్చు.ఇప్పటి వరకు 6వేల మందికి కుట్టు మిషన్లు అందించాం.. రానున్న రోజుల్లో మరో 3వేల కుట్టు మిషన్లు అందిస్తాం.కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇస్తామన్న ఏ ఒక్క పథకానికి బడ్జెట్ లో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు.మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూబీఆర్ఎస్ ప్రభుత్వం మహిళల అభివృద్ధికి, సంక్షేమానికి పెద్దపీట వేయడం జరిగిందని అన్నారు. ఈ కుట్టు మిషన్లను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షి ంచారు. టెక్స్ టైల్ పార్క్ ను కాంగ్రెస్ పార్టీ విస్మరించింది.... పెద్దపెద్ద కంపెనీలకు ప్రోత్సాహకలు



తగ్గిపోయాయి.మహిళలకు ఈ ప్రభుత్వం చేసిందేమీ లేదు. మహిళలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది అని అన్నారు.



# నూతన ఓటర్ల నమోదుకు రాజకీయ పార్టీలు సహకరించాలి

**బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే**

**వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

నూతన ఓటర్ల నమోదుకు రాజకీయ పార్టీలు సహకరించాలని వరంగల్ (తూర్పు) నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి/ బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే రాజకీయ పార్టీ ప్రతినిధులను కోరారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయం లో వరంగల్ (తూర్పు)నియోజక వర్గ పరిధిలోని వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశం లో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ సమ్మర్ రివిజన్ ఆఫ్ ఎలక్టోరోల్స్ లో భాగంగా నూతన ఓటర్ల నమోదు కు ఫారం6 7, 8 నమోదు గురించి రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వరంగల్ (తూర్పు) నియోజకవర్గంలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని రివిజన్ షెడ్యూల్ లో భాగం గా 1 ఏప్రిల్ 2025 నుండి ప్రారంభం ఐన ఓటరు నమోదు గురించి సమూలం గా ఆర్ ఓ వివరించారు అదేవిధంగా ఈ సి రేషియో జనరల్ రేషియో యువ ఓటర్ల నమోదు కు తగు చర్యలు తీసుకోవాలని అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులను కోరారు. పోలింగ్ స్టేషన్లో వారీగా ఓట్ల నమోదు తొలగింపు మార్పులు చేర్పుల గురించి శ్రద్ధ వహించి ఓటరు నమోదు శాతం పెంపునకు సహకరించాలని ఈ సందర్భం గా ఆర్ ఓ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. ఈ కార్యక్రమం లో వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్ కుసుమ శ్యామ్ సుందర్ (టిడిపి)హరి శంకర్ (బిజెపి) రజనీ కాంత్ (వై ఎస్ ఆర్ సిపి) ఏం డి హెబ్ దుల్ల(ఏం ఐ ఎం) కాంగ్రెస్ బి ఎస్ పి పార్టీ ల ప్రతినిధులు పాల్గొన్నారు.



# కమర్షియల్ ట్రేడ్ కచ్చితంగా వసూలు చేయండి

**బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే**

**ట్రేడ్ వసూళ్ల పురోగతి పై ఉన్నతాధికారులకు దిశా నిర్దేశ్యం**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

వేగవంతంగా కమర్షియల్ ట్రేడ్ వసూలు చేయాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. బుధవారం కమర్షియల్ ట్రేడ్ పన్ను వసూళ్ల పై ప్రజారోగ్య విభాగ ఉన్నతాధికారులు డిప్యూటీ కమిషనర్ లతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కమర్షియల్ ట్రేడ్ వసూళ్ల ను వేగవంతం చేయడానికి సానిటరీ ఇన్స్పెక్టర్లు, రెవెన్యూ అధికారులు జవాన్లతో బృందాలు ఏర్పాటు చేసి కాజీపేట సర్కిల్ కు 7 బృందాలు కాశిబుగ్గ సర్కిల్ కు 7 బృందాలను కేటాయించి ప్రతి రోజు పెద్ద మొత్తం లో బకాయి లు ఉన్న కమర్షియల్ షాపుపై ప్రత్యేక దృష్టి సారించి ట్రేడ్ వసూళ్లు జరిపేలా ప్రణాళిక బద్ధం గా చర్యలు చేపట్టాలని ఆస్తి పన్నుల వసూళ్లలో గడువు లోగా లక్ష్యాన్ని చేరుకోవాలని లేకుంటే చర్యలు తప్పవని కమిషనర్ అన్నారు.ఈ కార్యక్రమంలో సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి, జి ,రవీందర్, ఎంహెచ్ఓ డా. రాజేష్, ఐటి మేనేజర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు. .



# జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో విజయోస్తు కార్యక్రమం

*పర్వతగిరి, మార్చి 19, ప్రభాతవార్త*

స్థానిక జడ్పిహెచ్ఎస్ పార్వతగిరి పాఠశాలలో 2024-25 పదవ తరగతి చదివి ఈనెల 21 నుండి పబ్లిక్ పరీక్షలు రాయబోయే విద్యార్థులకు ఆ పాఠశాల 9వ తరగతి విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు విజయోస్తు కార్యక్రమాన్ని నిర్వహించారు.పాక రమేష్ బాబు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మరియు ప్రధాన వ్యక్తగా ఇదే పాఠశాలలో చదువుకున్న ఎథికల్ కేరీర్ గైడెన్స్ సంస్థకు చైర్మన్ అయినటువంటి గూడెల్లి శివప్రసాద్ గంటసేపు సమాజంలో విద్యార్థుల పాత్ర మరియు తల్లిదండ్రుల బాధ్యత గురించి సుదీర్ఘ ఉపన్యాసం ఇచ్చారు.విద్యార్థులు అనవసర విషయాల పట్ల ఆసక్తి తగ్గించి తన భవిష్యత్తు కేరీర్ గురించి కష్టపడాలని సూచించారు.ఈ పాఠశాల విద్యార్థులకు ఉచిత కేరీర్ గైడెన్స్ అందిస్తానని ఈ పాఠశాలను దత్తత తీసుకొని ఈసీజి అమలు




పరుస్తానని తెలిపారు.కార్యక్రమం ఆశాంతం గురుపాద స్తోత్రం తల్లిదండ్రుల పాద పూజ నిర్వహించి విద్యార్థుల విజయాన్ని కాంక్షిస్తూ తల్లిదండ్రుల చేత హాల్ టికెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి జి.లింగారెడ్డి,50 మంది తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కేశ్రీధర్, మనోహర్, పరుషరాములు, ఎం భాస్కర్, శాంతికిరణ్, రాధాకృష్ణ కుమారి, రజిత, తిరుమల,రేఖ, రవి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# ఉరి వేసుకుని వ్యక్తి మృతి.

*శాయంపేట, మార్చి 19, (ప్రభాతవార్త)*

కడుపునొప్పి భరించలేక వ్యక్తి ఉరి వేసుకుని మరణించినట్లు ఎస్సై జక్కుల పరమేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం శాయంపేట మండలం పత్తిపాక గ్రామానికి చెందిన మిరియాల ఓదేలు కడుపునొప్పి భరించలేక ఇంట్లో ఎవరు లేని సమయంలో (స్లాబ్)కు ఆనుకుని ఉన్న రేకుల షెడ్ లోని ఇనుప రాడ్కు తాడు సహాయంతో ఉరివేసుకున్నట్లు తెలిపారు. మృతునికి భార్య,ఇద్దరు కూతుళ్లు ఉన్నట్లు వెల్లడించారు. పెద్ద కూతురును నడికూడ మండలం పులిగిల్ల గ్రామంకు,చిన్న కూతురును ఇదే పత్తిపాక గ్రామానికి వివాహం చేసినట్లు తెలిపారు. అయితే పెద్ద కూతురు డెలివరీ కావడంతో తమ స్వగ్రామం పులిగిల్లకు మృతుని భార్య సమ్మక్క పోయిందన్నారు. చిన్న కూతురు గుడెప్పాడ్ లోని ఎన్ఎస్ఆర్ లో పనిచేస్తుందని తేదీ 18 మార్చి 2025 రోజు ఉదయం విధుల్లోకి వెళ్లి సాయంత్రం వచ్చే సరికి తన తండ్రి ఉరివేసుకుని చనిపోయినట్లు తెలిపిందన్నారు. మృతుని భార్య సమ్మక్క ఫిర్యాదు మేరకు శవాన్ని పంచనామ నిర్వహించి శవపరీక్ష కొరకు పంపినట్లు ఎస్సై వెల్లడించారు.



# ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

*నర్మెట, మార్చి19 ప్రభాతవార్త :*

ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన నర్మెట మండలంలోని అమ్మాపూర్లో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుండెగోని మహిపాల్ (35) హైదరాబాద్ నాంపల్లిలో ఆటో డ్రైవర్గా జీవనం సాగిస్తున్నాడు. మూడు పెళ్లిళ్లు జరిగినా అతని ప్రవర్తన సరిగా లేకపోవడంతో భార్యలు వదిలి వెళ్ళిపోయారు. ఈ క్రమంలో మద్యానికి బానిసైన మహిపాల్ నాలుగు రోజుల క్రితం అమ్మాపురం గ్రామానికి వచ్చాడని తెలిపారు. కాగా, మహిపాల్ ప్రతిరోజు మద్యం తాగి వచ్చి తల్లిదండ్రులతో గొడవ పడుతూ బుధవారం ఉదయం ఇంట్లో ఎవరు లేని సమయంలో చీరతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతుడి తండ్రి కృష్ణమూర్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ నైనాల నగేష్ తెలిపారు.

# అక్రమంగా తరలిస్తున్న టేకు కలప పట్టివేత

**వెంకటాపురం - చర్ల రహదారి ఆలుబాక వద్ద స్వాధీనం**

**వెంకటాపురం రేంజ్ కార్యాలయానికి తరలింపు**

*ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం),ప్రభాత వార్త:*

అక్రమ కలపను ఫారెస్ట్ అధికారులు పట్టుకున్నారు.ములుగు జిల్లా వెంకటాపురం ఫారెస్ట్ సబ్ డివిజన్ వెంకటాపురం రేంజి పరిధి లోని ఆలుబాక వద్ద ఫారెస్ట్ అధికారులకు మంగళవారం రాత్రి వాహనంలో అక్రమంగా తరలిస్తున్న టేకు కలపను ఛేదించారు. వెంకటాపురం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎస్. వంశీకృష్ణ వివరాలు వెల్లడించారు.ఆలుబాక సెక్షన్ ఆఫీసర్ చంద్రమోహన్, బీట్ ఆఫీసర్ అరుణకుమార్ బేస్ క్యాంపు సిబ్బంది నమ్మదగిన సమాచారం తనఖీలు చేపట్టారు. తనఖీలు చేస్తున్న నేపథ్యంలో వాహనాన్ని నిలిపి తనఖీ చేస్తుండగా డ్రైవర్ చీకట్లో పరారయ్యాడు. కలప వాహనాన్ని స్వాధీనం చేసుకొని వెంకటాపురం ఫారెస్ట్ రేంజ్ కార్యాలయానికి తరలించినట్లు తెలిపారు. అయితే కలప విలువ, కేసు నివేదికను ఎఫ్ డి ఓ కు పంపనున్నట్లు తెలిపారు. కలప విలువ వివరాలను, కొలతలు వేసిన అనంతరం తెలుపుతామని ఎఫ్ఆర్ఓ వంశీకృష్ణ మీడియాకు తెలిపారు. అక్రమ కలప రవాణ సమాచారాన్ని ఫారెస్ట్ అధికారులకు తెలియపరచాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు.




## భూపాలపల్లి రహదారి కోసం అటవీ శాఖకు టోకెన్ అమౌంట్ చెల్లింపు

**4,67,75,250 చెల్లింపుతో తొలగిన అడ్డంకులు**

**మంత్రి శ్రీధర్ బాబుకు పాలాభిషేకం**

మల్హార్ రావు, మార్చి 19, ప్రభాతవార్త



మండల కేంద్రమైన తాడిచర్ల మానేరు బ్రిడ్జి నుండి జిల్లా కేంద్రమైన భూపాలపల్లి వరకు 33.70 కోట్ల వ్యయంతో డబల్ రోడ్డు నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఐటీవల జీవో విడుదల చెయ్యగా అందులో భాగంగా అటవీ శాఖ అనుమతి కోసం టోకెన్ అమౌంట్ నాలుగు కోట్ల 67 లక్షల 75,250 రూపాయల మొత్తాన్ని ప్రభుత్వం మంగళవారం చెల్లించింది. దీంతో భూపాలపల్లి రహదారికి అది పెద్ద అడ్డంకిగా మారిన అటవీ అనుమతుల సమస్య తీరినట్లు అయింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహార్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దుల శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవో విడుదల చేసి వారం రోజులు గడవకముందే నిధులు విడుదల చేసిన మంత్రి శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు..కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే చేతల ప్రభుత్వం అని నిరూపితమైందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు కేసరపు చంద్రయ్య, సొసైటీ డైరెక్టర్ ఒన్న తిరుపతిరావు, మాజీ ఎంపిటిసి సభ్యుడు తిర్రి సమ్మయ్య గౌడ్, నాయకులు బొబ్బిలి రాజు, పేరాల వెంకటేశ్వర్‌రావు ఇందారపు చంద్రయ్య, పేరాల మురళీధర్ రావు ఇందారపు ప్రభాకర్, ఇందారపు రాజసమయ్య, పుప్పాల రాజు, కటకం మధుసూదన్, రావుల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## యువత రాజీవ్ యువ వికాస పథకం సద్వినియోగం చేసుకోవాలి

**కాంగ్రెస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మంత్రి రాజ సమ్మయ్య**

**దరఖాస్తు చివరి తేదీ ఏప్రిల్ 5**

మల్హార్ రావు, మార్చి 19, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యువత కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస పథకం కోసం యువకులు పెద్ద ఎత్తున దరఖాస్తు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు మంత్రి రాజ్యసమ్మయ్య అన్నారు.ఎన్నికల సమయంలో మేనిఫెస్టో కమిటీ చైర్మన్ ప్రస్తుత ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీల్లో ఒకటైన నిరుద్యోగ యువకులకు చేయూత అంశంలో భాగంగా ఈ పథకం రూపొందించడం జరిగిందని ఆయన అన్నారు. తెలంగాణ శాసనసభలో ఈ పథకం ప్రవేశపెట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. గత పది ఏళ్లలో నిరుద్యోగులకు ఏ విధమైన రుణములు ఇవ్వక యువత నిర్వీర్యులమైన పరిస్థితి ఎదుర్కొంటుందని అలాంటి సందర్భంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో యువ వికాస పథకం ప్రారంభించిన సందర్భంగా ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి తో పాటు తెలంగాణ క్యాబినెట్ మంత్రులకు మరియు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం భూపాలపల్లి జిల్లా దళిత కాంగ్రెస్ అధ్యక్షులు దండు రమేష్ లకు దళిత కాంగ్రెస్ తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.

## బడుగుల బతుకులు మార్చేది ఈ బడ్జెట్

**కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య**

కాటారం, మార్చి 19, ప్రభాతవార్త



అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్ర వార్షిక బడ్జెట్ నీ ఆర్థిక శాఖ మంత్రివర్యులు బట్టి విక్రమార్క బుధవారం ప్రవేశ పెట్టారని కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య తెలిపారు. రాష్ట్ర బడ్జెట్ అక్షరాలా మూడు లక్షల నాలుగు వేయిల తొమ్మిది వందల అరవై ఐదు కోట్లు అని తెలిపారు.ఈ సందర్భంగా కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ ఏర్పడినా తరువాత కూడా పేద ప్రజల సంక్షేమం కొరకు ఇంత భారీ మొత్తం లో నిధులు ఇవ్వడం మొదటిసారి అని,ఈ బడ్జెట్ తో రైతుల అభ్యున్నతి కొరకు మరియు బడుగు బలహీన వర్గాల ప్రజలు మరియు మహిళల ఆర్థిక ఎదుగుదలకు ఉపయోగపడుతుందని, ఈ బడ్జెట్ తో రాష్ట్ర సంక్షేమం అభివృద్ధితో ముందుకు దూసుకెళ్తుందని అన్నారు.ఈ బడ్జెట్ లో వ్యవసాయనికి 24439 కోట్లు, ఎస్సి సంక్షేమానికి 40232 కోట్లు, వైద్య రంగానికి 12393 కోట్లు, బీసీ సంక్షేమనికి 11405 కోట్లు, మైనారిటీ సంక్షేమానికి 3591 కోట్ల నిధులు కేటాయించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డికి, మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబుకి, బట్టి విక్రమార్కకి ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ ఎంపీటీసీ కుమ్మరి అశోక్, భూపెల్లి రాజు, ఆత్మకూరి కుమార్ యాదవ్,గద్దం కొమురయ్య యాదవ్,బొరెల్లి మహేష్, మరుపాక రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఇంటర్ ప్రథమ సంవత్సర వార్షిక పరీక్షలు

మహాదేవపూర్, మార్చి 19, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సర వార్షిక పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. చివరి రోజు రసాయన శాస్త్రం, వాణిజ్యశాస్త్రం పరీక్షకు జనరల్ విద్యార్థిని విద్యార్థులు 110 మంది మరియు ఒకేషనల్ 44 మంది విద్యార్థిని విద్యార్థులకు గాను వివిధ కారణాలవల్ల 09 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదని, ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని పరీక్ష కేంద్రం చీఫ్ సూపరిడెంట్ చంద్ర పలకల ప్రసాద్, డిపార్ట్మెంటల్ అధికారి బుర్ర రాజాబాబు తెలిపారు.

## మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమే వర్గీకరణ..

**కాటారం ఎమ్మార్పీఎస్**

**మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ**

కాటారం, మార్చి 19, ప్రభాతవార్త

మాదిగ జాతిపితైన మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల పోరాట ఫలితం కారణంగానే ఏబిసిడి వర్గీకరణ సాధ్యమైందని కాటారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ పేర్కొన్నారు. తెలంగాణ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదిస్తూ తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ కాటారం మండలంలో సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీ రాభిషేకం నిర్వహించి స్వీట్లు తినిపించుకున్నారు. రాబోయే ఉద్యోగ నోటిఫికేషన్లలో వెంటనే ఏబిసిడి వర్గీకరణను అమలు చేయాలని మంతెన చిరంజీవి మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇది మాదిగ జాతి గర్వించే శుభపరిణామమని మాదిగలు, మాదిగ ఉపకులాల ప్రజలు సంబరాలు చేసుకోవాలని చిరంజీవి మాదిగ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ సీనియర్ నాయకులు చంద్రగిరి అశోక్, మండల ఉపాధ్యక్షుడు మంతెన శ్రావణ్, మంతెన శ్రీనివాస్, కోలుగూరి రాజు, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి అసమర్థ పాలనకు నిదర్శనం ఈ బడ్జెట్

**ఆరు గారంటీలను తుంగలో తొక్కి**

**కాంగ్రెస్ కార్యకర్తల జేబులు నింపే కుట్ర**

**యువ వికాసంలో విద్యార్థులకు బదులు కాంగ్రెస్ కార్యకర్తలు తెలంగాణ ప్రజలను నట్టేట ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కేదారి గీతా**

మహాదేవపూర్, మార్చి 19, ప్రభాతవార్త



కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన రెండవ బడ్జెట్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్ధ పాలనకు నిదర్శనమని బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కేదారి గీత పత్రికా ప్రకటన ద్వారా తీవ్రంగా విమర్శించారు. ప్రకటనలో భాగంగా ఎన్నికల ముందు వంద రోజుల్లో అమలు చేస్తామన్న ఆరు గారంటీలను తుంగలో తొక్కి కాంగ్రెస్ కార్యకర్తల జేబులు నింపడానికి ప్రజాధనం దుర్వినియోగం చేయడానికి బడ్జెట్ లో కేటాయింపులు చేయడం సిగ్గు చేటన్నారు. వంద రోజుల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చిన ఆరు గారంటీలను 500 రోజులైనా అమలు చేయకపోగా, అందులో పేర్కొన్న అంశాలను తప్పుదారి పట్టించే ప్రక్రియకు ప్రభుత్వం కుట్రలు చేస్తోందన్నారు. ఆరు గారంటీల్లో యువ వికాసం పేరుతో ప్రతి విద్యార్థికి రూ. 5 లక్షల విద్యాభరోసా కార్డు ఇస్తామని చెప్పి ఇప్పుడు యువ వికాసం పథకాన్ని కాంగ్రెస్ కార్యకర్తల జేబులు నింపే పథకంగా మార్చారన్నారు. అందులో భాగంగా బడ్జెట్ లో రూ. 6 వేల కోట్లు కేటాయించి వాటిని విద్యార్థులకు బదులు కాంగ్రెస్ కార్యకర్తలకు పప్పు, బెల్లంలా పంచిపెట్టాలని చూస్తున్నారని విమర్శించారు. రూ. 2 లక్షల 90 వేల కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టిన గత సంవత్సరంలోనే రూ. 70 వేల కోట్ల లోటుందని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే ప్రకటించి ఇప్పుడు రూ. 3 లక్షల 5 వేల కోట్లకు ఎలా పెంచారని, గత సంవత్సరంతో పోల్చితే ఇప్పుడు ఆదాయం ఎలా పెరిగిందని ఆయన ప్రశ్నించారు. కొత్తగా రూ. 500 కోట్లు పెట్టుబడి పెట్టడానికి కూడా తన ప్రభుత్వం వద్ద డబ్బులు లేవని బేల మాటలు మాట్లాడిన ముఖ్యమంత్రి ఆరు గారంటీలను అమలు చేయడం మానుకుని రూ. 6 వేల కోట్లు కార్యకర్తలకు పంచడానికి బడ్జెట్ కేటాయించడం ఎంతవరకు సమంజసమన్నారు. ఎవడబ్బ సొమ్మని కాంగ్రెస్ కార్యకర్తలకు పంచుతారని, తెలంగాణ అక్కాచెల్లెళ్లకు ప్రతినెలా ఇస్తా అన్న రూ. 2500 కు బడ్జెట్ లో కేటాయింపులు ఎందుకు చేపట్టలేదని ప్రశ్నించారు. పరిపాలన చేతకాక తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టను జాతీయ స్థాయిలో దిగజార్చిన రేవంత్ రెడ్డి ఇప్పటికైనా అబద్దాల పునాదుల మీద చేస్తున్న పరిపాలనకు ఫుల్ స్టాప్ పెట్టి వాస్తవంలోకి రావాలని కోరారు. అప్పు చేసి పప్పుకూడు రాష్ట్రానికి ముప్పని రేవంత్ రెడ్డి చెప్తే ఇక అతను అబద్దాలను మానేసి, అప్పులకు తావులేకుండా అసలు సిసలు బడ్జెట్ ప్రవేశ పెడతాడని ఆశించిన ప్రజలకు నిరాశయే ఎదురైందన్నారు. అంకెల గారడీతో ఆరు గారంటీలకు ఎగనామం పెట్టి, రైతులను, విద్యార్థులను, నిరుద్యోగులను, ఆటో డ్రైవర్లను, గిగ్ వర్కర్లను, మహిళలను, ఉద్యోగులను, సబ్బండ వర్గాలను నిండా ముంచిన బడ్జెట్ అని ఆమె విమర్శించారు.

## రాజీవ్ యువ వికాస పథకంలో సబ్సిడీ రుణాలు

భూపాలపల్లి రూరల్, మార్చి 19, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకం తో అన్ని కులాల వారికి స్వయం ఉపాధి కల్పించేందుకు నాలుగు లక్షల వరకు ఆర్థిక సాయం అందిస్తుందని దీనిలో కనీసం 60!! నుండి 80!! సబ్సిడీ కూడా అందిస్తుందని దరఖాస్తు చేయడానికి చివరి తేదీ 5 4 2025 తెలిపారు.. దరఖాస్తు కు కావలసినవి ఆధార్ కార్డు కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు పాన్ కార్డు పాస్ ఫోటో లబ్ధిదారుడి ఫోన్ నెంబర్ , ఒక రేషన్ కార్డు లోని సభ్యులలో ఒకరికి మాత్రమే ఈ అవకాశం అని ఈ పథకానికి ఉపాధి అంశాలుగా వ్యవసాయ, పశు పోషణ, సొంత వ్యాపారాల కు ఈ పథకం దోహదపడుతుందని జిల్లా అధికారులు తెలిపారు.

## దేశ భవిష్యత్తును మార్చే నిర్ణయం ఒక దేశం ఒక ఎన్నిక

ప్రభాత వార్తా సుబేదారి:

వన్ నేషన్‌వన్ ఎలక్షన్, ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి దూరదృష్టిని ప్రతిబింబించే చారిత్రాత్మక నిర్ణయం. ఒకే దేశం ఒకే ఎన్నికతో ప్రజాధనం వృథా కాకుండా ఉంటుంది, పరిపాలనలో వేగం పెరుగుతుంది,అభివృద్ధికి అవరోధాలు తొలుగుతాయి. ఈ నిర్ణయం పరిపాలనలో సమన్వయాన్ని మెరుగుపరచడమే కాకుండా, ఎన్నికల ఖర్చులను తగ్గిస్తుంది. భారత దేశానికి ప్రధాన శత్రువు కాంగ్రెస్ పార్టీ. బిజెపి రాష్ట్ర నాయకులు, న్యాయవాది రావు అమరేందర్ రెడ్డి... బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి అధ్యక్షతన ఒకే దేశం, ఒకే ఎన్నిక : బిజెపి దృష్టికోణం అనే అంశం పై హనుమకొండ జిల్లా స్థాయిలో వర్క్ షాప్. ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర నాయకులు, న్యాయవాది శ్రీ రావు అమరేందర్ రెడ్డి. కర్యశాలలో పాల్గొన్న మాజీ మేయర్ డా టి. రాజేశ్వర్ రావు, మాజీ ఎమ్మెల్యే మర్తినేని ధర్మారావు, బిజెపి హనుమకొండ జిల్లా మాజీ అధ్యక్షురాలు శ్రీమతి రావు పద్మ రెడ్డి, రాష్ట్ర నాయకులు చాడ శ్రీనివాస్ రెడ్డి, డా.పగడాల కాళిప్రసాద్, దొంతి దేవేందర్ రెడ్డి, ఒకే దేశం, ఒకే ఎన్నిక కర్యశాల జిల్లా కన్వీనర్ కే. సంపత్ రెడ్డి, సహ కన్వీనర్ సంద్ర మధు. కార్యశాలలో పాల్గొన్న జిల్లా నాయకులు, డివిజన్/మండల అధ్యక్షులు మరియు ఒకే దేశం ఒకే ఎన్నిక డివిజన్ మండల కన్వీనర్లు, కో కన్వీనర్లు, తదితరులు"ఒకే దేశం, ఒకే ఎన్నిక" (One Nation, One Election) ద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నాయి అని, ఇది దేశ భవిష్యత్తును మార్చే విషయం అని బిజెపి రాష్ట్ర నాయకులు, న్యాయవాది శ్రీ రావు అమరేందర్ రెడ్డి గారు అన్నారు.

"ఒకే దేశం, ఒకే ఎన్నిక : బిజెపి దృష్టికోణం" (One Nation, One Election) అంశం పై భారత దేశంలో ఏకకాలిక ఎన్నికల సంస్కరణల కర్యశాలను ఈరోజు హనుమకొండ హంటర్ రోడ్ దీన్ దయాళ్ నగర్ లోని బిజెపి హనుమకొండ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి గారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కర్యశాలకి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు, న్యాయవాది శ్రీ రావు అమరేందర్ రెడ్డి హాజరై ఒకే దేశం, ఒకే ఎన్నిక మరియు దీని ఆవశ్యకత గురించి బిజెపి నాయకులకు కార్యకర్తలకు వివరించారు.

దేశంలో ప్రతి సంవత్సరం ఏదో ఒక రాష్ట్రం, ఏదో ఒక ఎన్నిక జరుగుతూనే ఉండటం వల్ల అభివృద్ధికి ఆటంకం కలుగుతుంది అని, ఆర్థికంగా కూడా చాల భారం కలుగుతుందని, రాజకీయంగా కూడా అనిశ్చితి ఏర్పడుతుందన్నారు. అందుకే ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోది గారు దూర దృష్టితో జమిలి ఎన్నికలపై మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవిద్ ఛైర్మన్ గా, హోమ్ మంత్రి అమిత్ షా, గులాం నబీ ఆజాద్, కశ్యప్ ఇలా అన్ని వర్గాల వ్యక్తులతో కమిటీ వేయటం జరిగిందని అన్నారు. ఆ కమిటీ నివేదిక ప్రకారం దేశంలో ఒకే సారి రాష్ట్ర, కేంద్ర ఎన్నికలు నిర్వహించి మూడు నెలల వ్యవధిలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి తర్వాత నాలుగున్నర సంవత్సరాల పాటు ఎన్నికలు లేకుండా కేవలం పాలన పై దృష్టి కేంద్రీకరించవచ్చు అని పేర్కొన్నారు.

ఒకే దేశం ఒకే ఎన్నిక విషయంలో కాంగ్రెస్ పార్టీతో పాటు వామపక్ష పార్టీలు, కొన్ని ప్రాంతీయ పార్టీలు కావాలనే రాద్ధాంతం చేసి ప్రజల్లో అభద్రతా భావాన్ని పెంపొందించాలని చూస్తున్నాయన్నారు. కావున ఈ అంశంపై బీజేపీ దృక్కోణాన్ని జాతీయ, రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో కార్యశాలలు నిర్వహించి కార్యకర్తలకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ యొక్క కర్యశాలని ఏర్పాటు చేయడం జరిగింది అని, ఇది ప్రజలకు వివరించాల్సిన భాధ్యత బిజెపి నాయకులు కార్యకర్తల పై ఉంది అని అమరేందర్ రెడ్డి గారు అన్నారు.

**దీని వల్ల ప్రధాన ప్రయోజనాలు:**

1.సంపద, వ్యయ నియంత్రణ – ప్రతి ఎన్నిక కోసం ఖర్చు చేసే వేల కోట్ల రూపాయల ప్రజా ధనం ఆదా అవుతుంది. 2.శాశ్వత అభివృద్ధి – ప్రభుత్వం పాలనపై దృష్టి సారించేందుకు వీలవుతుంది. తరచూ జరిగే ఎన్నికల వల్ల పాలనా పనులు అంతరాయమవ్వకుండా ఉంటాయి. 3.ఎన్నికల కమిషన్‌పై భారం తగ్గింపు – నిరంతర ఎన్నికల నిర్వహణ భారాన్ని తగ్గిస్తుంది, సిబ్బంది వినియోగం మెరుగుపడుతుంది. 4.వ్యవసాయ మరియు అభివృద్ధి ప్రాజెక్టులకు ఊతం – ఎన్నికల కోడ్ (లీడిది) కారణంగా అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోవడం తగ్గుతుంది. 5.రాజకీయ స్థిరత్వం – అసెంబ్లీ !! పార్లమెంట్ ఎన్నికలు ఒకేసారి జరగడం వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం పెరుగుతుంది.



## పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పట్ల తక్షణమే స్పందించాలి

### ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్ శంఖ్వర్

పరకాల మార్చి 19 (ప్రభాతవార్త)

పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్ శంఖ్వర్ అన్నారు. పరకాల పోలీస్ స్టేషన్ బుధవారం తనిఖీ చేసి పోలీసు స్టేషన్ పరిసరాలు,రికార్డుల నిర్వహణ,విధులలో భాగంగా మెయింటేన్ చేసే రిసెప్షన్, జీడీ ఎంట్రీ తదితర రికార్డును ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు సైబర్ మోసలపై, మాధకద్రవ్యాల పట్ల జరుగు అనర్థాలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని,ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నడుస్తున్నాయని అడిగి తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24!!7 గస్తీ నిర్వహించాలన్నారు.స్టేషన్ పరిధిలో సైబర్ మోసాల గురించి, గంజాయి వలన కలుగు అనర్థాల గురించి అవగాహన కల్పించాలని సూచించారు.అధికారులు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించి శాంతిభద్రతలు అదుపులో ఉంచాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల కొరకు స్టేషన్ పరిధిలో ప్రతి రోజు వాహనాల తనిఖీ చేపట్టాలన్నారు. స్టేషన్ పరిధిలోని ప్రజలకి మైనర్ డ్రైవింగ్, హెల్మెట్ డ్రైవింగ్, రాంగ్ రూట్, ర్యాష్ డ్రైవింగ్ ,మద్యం సేవించి వాహనాలు నడవడం వల్ల కలిగే అనర్థాల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. డీసిపి వెంట పరకాల ఏసిపి సతీష్ బాబు సి.ఐ క్రాంతికుమార్,ఎస్.ఐలు శివ కృష్ణ, రమేష్ సిబ్బంది ఉన్నారు.






## స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెపుతారు

మార్చి 19, ప్రభాతవార్త బాలసముద్రం :

రాష్ట్ర శాసనసభలో రాష్ట్ర ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆర్భాటంగా శాసనసభ లో నేడు ఆర్భాటంగా మూడు లక్షల నాలుగు వేల తొమ్మిది వందల ఆరువై ఐదు కోట్ల రూపాయల తో బడ్జెట్ ప్రవేశపెట్టిన తీరు, వివిధ వర్గాలకు కేటాయించిన నిదులు మాటలు బారెడు చేతలు చారెడు మాదిరిగా ఉన్నాయి అని, ఈ బడ్జెట్ గత బి ఆర్ యస్ అంకెల గారడీ బడ్జెట్ గా ఉంది అని, పాత సీసాలో కొత్త సారాయి లాగా ఉందని దీనితో రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రజలు పాలక కాంగ్రెస్ పార్టీని చిత్తు గా ఓడిస్తారు అని అందుకు తగిన మూల్యం చెల్లించటానికి కాంగ్రెస్ పాలకులు సిద్దంగా ఉండాలని యంసిపిఐ(యు) హనుమకొండ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గడ్డం నాగార్జున హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఉదాహరణకు జనాభా లో 50 శాతం గా ఉన్న మహిళా, శిశు సంక్షేమానికి కేవలం రూపాయలు 2,862 కోట్లు, ఈ మధ్య రాష్ట్ర ప్రభుత్వం చేసిన జన కుల గణనలో నూటికి 56 శాతం గా ఉన్న బిసి ల అభివృద్ధి సంక్షేమానికి రూపాయలు 11, 405 కోట్లు ఏ మూలకు సరి పోతాయి అని నిన్న అసెంబ్లీలో 42 శాతం బిసి రిజర్వేషన్ కు ఈ నిదులు ఎలా సరి పోతాయి అని, ఇది ఏ మాత్రం ప్రజా పాలన కాదు అని స్పష్టం అవుతోంది అని అన్నారు.షెడ్యూల్ కులాల కు, షెడ్యూల్ తెగలకు కలిపి చూస్తే రూపాయలు 57, 401 కోట్లు కెటాయించి వాటిని ఎలా ఖర్చు పెడుతారో చెప్పలేదు అని కాగితాల మీద కెటాయింపు తప్ప మరేమీ కాదు అన్నారు. రాష్ట్ర బడ్జెట్ లో యువజన రంగానికి నిదులు కెటాయింపు లేదని అందులో పారిశ్రామిక రంగానికి రూపాయలు 3, 527 కోట్లు ఇచ్చారు అని వీటితో పరిశ్రమలు స్థాపన ఎలా ? ఉద్యోగం కల్పన ఎలా సాధ్యం అని క్రీడారంగం నకు కేవలం రూపాయలు 465 కోట్లు కేటాయిస్తే ఎలా నైపుణ్యం పెరుగుతుంది అని, ప్రోత్సాహం ఎలా సాధ్యం అని అన్నారు. ఆరోగ్య శ్రీ బకాయి లే నేడు కెటాయించిన బడ్జెట్ రూపాయలు 12,393 కోట్లు అయితే మరి రానున్న సంవత్సరం వైద్య రంగం ఎలా ముందుకు పోతుంది అని ప్రభుత్వ వైద్యం అందని ద్రాక్ష గా మారుతోంది అని అన్నారు. విద్యా రంగానికి బడ్జెట్ లో 20 శాతం నిదులు కెటాయించక కుండా కేవలం రూపాయలు 23,108 కోట్లు కెటాయించటం వలన ఫీజు రీయింబర్స్మెంట్ బకాయి లు, మండలానికి ఒక ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు, గురుకుల విద్యాలయాల అభివృద్ధి, గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాల ల అభివృద్ధి కి ఈ బడ్జెట్ ఏ మాత్రం సరిపోతుంది అని ప్రశ్నించారు.మొత్తం గా విద్య, వైద్య కార్పోరేట్ శక్తులకు ఉపయోగ పడుతుంది అని అన్నారు. రాష్ట్ర ప్రజలకు ఆరు గ్యారంటీ ల పేరుతో ఇచ్చిన హామీల అమలు కు ఈ బడ్జెట్ కెటాయింపు లో పైసా కూడా కెటాయింపు లేక పోవడం తన ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన వాగ్దానాలను తుంగలో తొక్కి కప్పదాటు చర్యలకు దిగుతున్న తీరు ప్రజలు సహించరు అని యంసిపిఐ(యు) హెచ్చరిస్తుంది. బడ్జెట్ లో బిసి లకు, మహిళలకు, నిరుద్యోగ యువతకు, విద్య, వైద్య, ఆరు గ్యారంటీ ల అమలు కు బడ్జెట్ ను సవరించాలని యంసిపిఐ(యు) హనుమకొండ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గడ్డం నాగార్జున డిమాండ్ చేశారు



## ఎర్రగట్టు స్వామి జాతర హుండీ లెక్కింపు

### జాతర ఆదాయం 16,33,296 రూపాయలు.

హసన్ పర్తి, మార్చి 19, ప్రభాతవార్త.

హసన్ పర్తి మండల కేంద్రంలో, హసన్ పర్తి, భీమారం గ్రామాల సంయుక్త నిర్వహణలో హోళీ పర్వదినాన్ని పురస్కరించుకొని, మొదలైన శ్రీ ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు, ఐదు రోజులపాటు లక్షలాది మంది భక్తులు మొక్కులు చెల్లించుకోవడం ద్వారా వచ్చిన ఆదాయం 16 లక్షల 33 వేల 296 రూపాయలు అని ఆలయ కార్య నిర్వహణ అధికారి వెంకట్రావు తెలిపాడు. మంగళవారం జాతర ముగియడంతో బుధవారం ఉదయం 11 గంటలకు హుండీల లెక్కింపు ప్రారంభించారు. శ్రీ రాజరాజేశ్వర సేవా సమితి సభ్యులు, శ్రీ ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి జాతర ఉత్సవ కమిటీ సభ్యులు, ఆలయ కార్య నిర్వహణ అధికారి వెంకట్రావు సమక్షంలో హుండీలను తెరిచారు. సుమారు రెండు గంటల పాటు లెక్కించిన హుండీల ద్వారా వచ్చిన ఆదాయం 5 లక్షల 88,, 225 రూపాయలుగా వచ్చిందని వెంకట్రావు తెలిపాడు. జాతర సమయంలో వివిధ మార్గాల ద్వారా వచ్చిన ఆదాయం క్రింది విధంగా ఉందివేలం పాటల ద్వారా.......6,22,50000 రూపాయలు, స్వామివారి కళ్యాణోత్సవం ద్వారా11,160 రూపాయలు, శీఘ్రదర్శనం ద్వారా 68,80000 రూపాయలు, ప్రత్యేక దర్శనం ద్వారా 1925400 రూపాయలు,, అర్చన, అష్టోత్తరం ద్వారా 60,70000 రూపాయలు, విరాళముల ద్వారా 12,364 00 రూపాయలు, స్వామి వారి కట్నాల ద్వారా 685700 రూపాయలు, కేశఖండన ద్వారా 4000 రూపాయలు, గండ దీపం ద్వారా 36,23400 రూపాయలు, తాయ్ బజార్ ద్వారా33,96600 రూపాయలు వచ్చినట్లు కార్యనిర్వహణ అధికారి వెంకట్రావు తెలిపాడు. గత సంవత్సరం వివిధ మార్గాల ద్వారా జాతర సమయంలో వచ్చిన ఆదాయం 12,8371300 రూపాయలు కాగా, ఈ సంవత్సరం జాతర ఆదాయం16,33,29600 రూపాయలుగా ఉందని ఆయన తెలిపాడు. ఈ సంవత్సరం గత సంవత్సరం కంటే3 లక్షల, 49 వేల, 583 రూపాయలు అదనంగా వచ్చినట్లు వెంకట్రావు తెలిపాడు.



# ములుగులో చలివేంద్రం చలివేంద్రం ప్రారంభించిన మంత్రి సీతక్క

### ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**ములుగు, మార్చి 19, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రములో కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షుడు స్వర్గీయ నల్లెల కుమారస్వామి జ్ఞాపకార్థం ములుగు జిల్లా హాస్పటల్ ముందు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ ఆధ్వర్యములో చలి వేంద్రం ఏర్పాటు చేయగా పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరై చలి వేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి మంత్రి వర్యులు సీతక్క మాట్లాడుతూ రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పెరిగి, వడగాలులు వీస్తున్నందున ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు ఎండలో బయట తిరగొద్దని, వడదెబ్బ తగిలే అవకాశం ఉందన్నారు. ప్రజలు వీలైనంత వరకు పగటి పూట ఇంటి వద్దనే గడపాలని, అత్యవసర పనులకు మాత్రమే బయటకు రావాలని అత్యవసర సమయాల్లో బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగులు, చేతి రుమాలు, టవల్ వినియోగించాలని, బయటి పదార్థాలు తినకూడదని, ఎక్కువగా నీళ్లను తాగాలని, పళ్ల రసాలు, కొబ్బరి నీళ్లు, మజ్జిగ లాంటి ద్రవ పదార్థాలను తీసుకోవాలన్నారు. ఎవరైనా వడదెబ్బకు గురైతే వెంటనే దగ్గరలోని ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లి సకాలంలో చికిత్స పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడా కుల అశోక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా, బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్.ఆర్.ఎస్. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

**2020 సంవత్సరంలో అనధికార లే ఔట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణకు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి సువర్ణ అవకాశం.**

**ఈ నెల 31వ తేదీలోగా ఫీజు చెల్లిస్తే 25!! రాయితీ.**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**



**ములుగు, మార్చి 19, ప్రభాత వార్త :** అనధికార లే ఔట్ల క్రమబద్ధీకరణకు, ప్లాట్ల రెగ్యులరైజేషన్ కు 2020 సంవత్సరంలో ఎల్.ఆర్.ఎస్ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు ప్రస్తుతం ఫీజు చెల్లించుటకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన 25 శాతం రాయితీ అవకాశాన్ని జిల్లాలోని అర్హులైన వారందరూ గడువు లోగా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రభుత్వం కొన్ని నూతన నిర్ణయాలు తీసుకుందని, ఎఫ్.టి.ఎల్, నిషేధించిన సర్వే నెంబర్లు మినహా ఎల్.ఆర్.ఎస్ 2020 కు దరఖాస్తు చేసుకున్న అందరికీ రెగ్యులరైజేషన్ రుసుము నిర్ణయించామని తెలిపారు. రుసుము ఎంత అనేది ఎవరైనా తమ సెల్ నెంబర్ ద్వారా లాగిన్ అయ్యి పరిశీలించవచ్చని అన్నారు. ఫీజు చెల్లించేందుకు అర్హత ఉన్న ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుదారులు ఎవరైనా ఈనెల 31వ తేదీ లోగా చెల్లిస్తే 25 శాతం మినహాయింపు ఉంటుందని తెలిపారు. రుసుము చెల్లించిన వారి దరఖాస్తు అధికారులు పరిశీలించి రెండు రోజుల్లోనే అనుమతి మంజూరు చేస్తారని తెలిపారు. అనధికారి కంగా లేఅవుట్లు చేసి అందులో 10 శాతం ప్లాట్లను విక్రయించిన వారికి మిగతా ప్లాట్లను క్రమబద్ధీ కరించుకునే అవకాశం ఉందని అన్నారు. ప్లాట్ రిజిస్ట్రేషన్ సమయంలో కూడా ఎల్.ఆర్.ఎస్ రుసుము చెల్లించి క్రమబద్ధీకరణ చేసుకోవచ్చని తెలిపారు. క్రమబద్ధీకరించని భూము లలో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు, నిర్మాణాలకు అనుమతించడం ఉండదని తెలిపారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమబద్ధీకరణ చేసుకోవాలని, ఈ నెల 31వ తేదీ వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25!! రాయితీ పొందాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ములుగు బస్టాండుకు మోక్షం ఎన్నడో

**నెలలు గడుస్తున్నా ప్రజల కోరిక నెరవేరేది ఎన్నడో**

**రాయంచు నాగరాజు**

**బీజేపీ ములుగు మండల అధ్యక్షులు**



**ములుగు, మార్చి 19, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయం లో మండల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ములుగు మండల అధ్యక్షులు రాయంచు నాగరాజు గారు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని నూతన బస్టాండ్ నిర్మాణం అనేది ఒక కల గానే ఉంటున్నది తప్ప ముందుకు పోవడం లేదు. గత పాలకుల నుండి మొదలు పెడితే ఇప్పటి వరకు కూడా మొదలు పెట్టలేని పరిస్థితి ఉన్నది. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం నూతన బస్ స్టాండ్ నిర్మాణం కోసం గత మూడు నెలల క్రితం సుమారు 5 కోట్ల రూపాయల వరకు మంజూరు చేశారు. కానీ ఇప్పటివరకు బస్టాండ్ నిర్మాణం కోసం శంకుస్థాపన కూడా జరగలేదు. ఇప్పుడు ఉన్న బస్ స్టాండ్ లో ఎక్కువ మొత్తంలో బస్సులు నిలపలేని పరిస్థితి ఉన్నది. కాబట్టి ఎటువంటి ఆటంకాలు లేకుండా త్వరగా నూతన బస్ స్టాండ్ ని నిర్మించి ప్రజలకు అసౌకర్యాలు లేకుండా నిర్మాణం పూర్తి చేయాలనీ కోరుతున్నాం. అదే విధంగా ఏటూరునాగారం మండలంలో బస్సు డిపో నిర్మిస్తా అంటున్నారు స్వాగతిస్తున్నాం. కానీ ములుగు జిల్లా కేంద్రంలో కనీసం మినీ బస్సు డిపో అయినా నిర్మించాలి. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బస్సులు సమయానికి రాక, సరిపడా బస్సులు లేక గంటల తరబడి బస్సుల కోసం ఎదురుచూస్తున్నారు ప్రయాణికులు. మన జిల్లాలో ఉన్న మంత్రి గారు అభివృద్ధి పనులపై దృష్టి సారించాలని, త్వరితగతిన బస్టాండ్ నిర్మాణం చేయాలని అదే విధంగా మినీ బస్ డిపో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ములుగు ప్రజలు కోరుకుంటున్నారని ములుగు మండల అధ్యక్షులు రాయంచు నాగరాజు అన్నారు. ఈ కార్యక్రమం లో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బైకాని మహేందర్, కొత్తపల్లి విజేందర్, ఉపాధ్యక్షులు ఎరువా పాపిరెడ్డి, యాద సంపత్, కట్టయ్య, నాయకులు లకావత్ రాజ్ కుమార్, వైనాలా సంపత్, బీజేవైఎం నాయకులు కుక్కల పవన్ కుమార్, అప్పాని సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పశుసంవర్ధక శాఖ ఫోరం ములుగు జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణ

*ములుగు, మార్చి 19, ప్రభాతవార్త :*

తెలంగాణ పశుసంవర్ధక శాఖ ఫోరమ్ ములుగు జిల్లా (టీఎన్జీవోస్ అనుబంధం) జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి సిహెచ్ రజిత మరియు కార్యదర్శి ఎం సుదర్శన్ ఆధ్వర్యంలో టీఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు శ్రీ పోలు రాజు ముఖ్యఅతిథిగా హాజరై వెటర్నరీ ఫోరం నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు పోలురాజు మాట్లాడుతూ ఫోరం కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ అందరు కలిసికట్టుగా సంఘటితంగా పోరాడితేనే సమస్యల్ని పరిష్కరించుకోగలుగుతామని ఉద్యోగుల హక్కుల సాధనకై అందరు ముందుకు రావాలని కార్యవర్గ సభ్యులకి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వెటర్నరీ ఫోరం అధ్యక్షురాలు శ్రీమతి సిహెచ్ రజిత మాట్లాడుతూ టీఎన్జీవోస్ గొడుగు కింద తమరిని చేర్చుకోవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా కార్యదర్శి మేడి చైతన్య, కోశాధికారి ఎ .కుమారస్వామి, మహిళా విభాగం కోశాధికారి శ్రీమతి వి.కవిత, వెటర్నరీ ఫోరం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## బిసిలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించిన కాంగ్రెస్

ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం),ప్రభాత వార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు రాజకీయంగా విద్యాపరంగా, ఉద్యోగపరంగా 42 శాతం రిజర్వేషన్ను ప్రకటిస్తూ అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదం పొందడంపై మండల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేసారు. వెంకటాపురం మండలం మరికాల గ్రామపంచాయతీ ప్రజల సమక్షంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసినట్లు ప్రకటనలో తెలిపారు. టిపిసిసి ములుగు జిల్లా లీగల్ సెల్ చైర్మన్ కిరణ్ కుమార్ వర్మ, భద్రాచలం ఎస్సీ సెల్ డివిజన్ చైర్మన్ రావుల నరేంద్ర కుమార్( నాని) ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేసారని యాసం రమేష్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్టి మల్ల దేవ సహాయం, యాసం రమేష్, బోట లక్ష్మీ ◌్మనారాయణ, బోటా పురుషోత్తం, తోట వెంకటేష్, తోట నరసింహారావు, బొల్లె బాలాజీ, గారా హరినాథ్, తోట నరసింహులు, పాణ్యం జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం

**బీసీలకు 42 శాతం ప్రకటనపై హర్షం**

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్**



**ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం),ప్రభాత వార్త:** బీసీల42 శాతం రిజర్వేషన్ ప్రకటన నేపథ్యంలో కాంగ్రెస్ నాయకులు సంబురాలు చేసుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసారు. వెంకటాపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. బీసీల రిజర్వేషన్ పెంపు బిల్లు అసెంబ్లీలో పెట్టేందుకు కృషి చేసిన మంత్రులు, ఎమ్మెల్యేలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేసారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును ఏకగ్రీవ తీర్మానం చేసినందుకు హర్షం వ్యక్తం చేసారు. వెంకటాపురం మండల అధ్యక్షులు మాట్లాడుతూ ఎస్టీలకు కూడా బీసీల మాదిరిగానే రిజర్వేషన్ పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. రాజీవ్ యువశక్తి పథకమును మండలంలోని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ప్రకటనలో తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు చిడం శివ, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు సాయి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరుప శ్రీనివాసరావు ,రాంబాబు డైరెక్టర్ సాయి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మంగపేట ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థుల బహుకరణ.

**మంగపేట మార్చి19, ప్రభాత వార్త.మంగపేట** ఉన్నత పాఠశాలలో 1996 97 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు పాఠశాల లో చదువుతున్న విద్యార్థులకు దాదాపు రూపాయలు 30,000 విలువైన రిఫ్రిజిరేటర్ ను బహుమతిగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోదెం మేనక పూర్వ విద్యార్థులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపడం జరిగింది.

# సీఎం, మంత్రి సీతక్క చిత్ర పటాలకు పాలాభిషేకం



**తెలంగాణ రాష్ట్రం అవలంభించిన కుల గణన యావత్తు భారతదేశానికే ఆదర్శం**
**ఎన్నికల ముందు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని నెరవేర్చిన సీఎం...**
**వెనుకబడిన కులాలకు అండగా కాంగ్రెస్ పార్టీ.....**
**అందరినీ సమంగా చూస్తూ, సమాన వాటా కల్పించాలనేదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం**
**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ.**

*గోవిందరావుపేట ప్రభాతవార్త.*

బుధవారం మండల కేంద్రంలో, బస్టాండ్ ఆవరణ పరిధిలో ఇందిరా గాంధీ విగ్రహం వద్ద ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు, గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షులు కాడబోయిన రవి ఆధ్వర్యంలో బీసీ బిల్లును అసెంబ్లీలో ఆమోద్ ముద్ర తెలిపిన శుభ సందర్భంగా ఏర్పాటు చేసిన పాలాభిషేక మహోత్సవ కార్యక్రమానికి మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ విచ్చేసి బీసీలకు జనాభా దామాషా ప్రకారం సమాన వాటా కల్పిస్తూ, అసెంబ్లీ ఆమోదం తెలిపిన శుభ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క ల చిత్ర పటాలకు పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భముగా వెంకటకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రజా పాలన యావత్తు భారత దేశానికే ఆదర్శం అని, ఎన్నికల ముందు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని నెరవేర్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి, మంత్రి సీతక్క కి, కి మరియు మంత్రి కొండా సురేఖ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన అధికారంలోకి వచ్చాక సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించి, కులాల ప్రకారం కుల గణన చేసి, జనాభా దామాషా ప్రకారం ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో, ఎన్నికల్లో సమాన వాటా కల్పిస్తూ, బీసీలకు 42!! రిజర్వేషన్ కల్పించిన శుభ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క ల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోనే అత్యత్తమ పథకాలతో రైతులకు గిట్టుబాటు ధర, రెండు లక్షల పంట రుణమాఫీ, రైతు భరోసా ద్వారా ఎకరానికి సంవత్సరానికి 12000/ రూపాయలు, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, ఉచిత విద్యుత్, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ ఎన్నో పథకాలతో పేదరిక నిర్మూలన లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన దూసుకుపోతుంది అని, దేశంలోనే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రాలన ఆదర్శం అని అన్నారు. అన్ని వర్గాల, కులాల ప్రజలకు సమాన హక్కులు, అవకాశాలు కల్పించడం కాంగ్రెస్ పార్టీ గొప్పతనం అని అన్నారు.ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు అందరూ పాల్గొన్నారు.




## కమలాపురంలో చలివేంద్రం ప్రారంభం

*మంగపేట మార్చి19, ప్రభాతవార్త*



జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మంగపేట మండలం కమలాపురం ఆటోస్టాండ్ వద్ద గ్రామపంచాయతీ ఆద్వర్యంలో గ్రామస్తుల సమక్షంలో ప్రధాన రహదారిపై బుధవారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. గ్రామపంచాయతీ కార్యదర్శి కొండూరి కిషోర్ కుమార్ మాట్లడుతూ ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజల దాహార్తి తీర్చడం గ్రామపంచాయతీ అదికారులు భాధ్యత అని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో గ్రామపెద్దలు పచ్చా శేషగిరిరావు, చింతా పున్నారావు, మాజీ జడ్ పీ టీ సీ గుమ్మడి సోమయ్య, కమలాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బెవర సత్యనారాయణ, నిమ్మల రాంబాబు, గాజర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి, మంత్రులకు పాలాభిషేకం.

*మంగపేట మార్చి 19, ప్రభాతవార్త.*



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క చిత్ర పటాలకు మంగపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైలా జయరాం రెడ్డి ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం పాలాభిషేకం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కుటుంబ సర్వే కులగణన చేసి బీసీలకు 42!! రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో ఆమోదం తెలిపిన ప్రజా ప్రభుత్వనికి క్యాబినెట్ మంత్రి వర్గానికి కాంగ్రెస్ పార్టీకి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అవలంభించిన కుల గణన యావత్తు భారతదేశానికే ఆదర్శం అన్నారు. ఈరోజు రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు,ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్దలు పైడాకుల అశోక్ సూచనల మేరకు, మంగపేట మండల బీసీ సెల్ అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ ఆధ్వర్యంలో బీసీ బిల్లును అసెంబ్లీలో ఆమోద ముద్ర తెలిపిన శుభ సందర్భంగా ఏర్పాటు చేసిన పాలాభిషేక మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి విచ్చేసి బీసీలకు జనాభా దామాషా ప్రకారం సమాన వాటా కల్పిస్తూ, అసెంబ్లీ ఆమోదం తెలిపిన శుభ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుములు రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భముగా వెంకటకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రజా పాలన యావత్తు భారత దేశానికే ఆదర్శం అని, అలాగే తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వపాలన అధికారంలోకి వచ్చాక సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించి, కులాల ప్రకారం కుల గణన చేసి, జనాభా దామాషా ప్రకారం ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో, ఎన్నికల్లో సమాన వాటా కల్పిస్తూ, బీసీలకు 42!! రిజర్వేషన్ కల్పించి మేమెంతో మాకంత అనే విధంగా కచ్చితంగా ఏకగ్రీవ తీర్మానం ఆమోదం పొందడం పట్ల సంతోషం వ్యక్త పరుస్తున్నాం అని అన్నారు ఈకార్యక్రమంలోమండ్నల లోని జిల్లా నాయకులు, మండల నాయకులు, మండల సీనియర్ నాయకులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు ఉచిత ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నుల పంపిణీ.

*మంగపేట మార్చి 19, ప్రభాతవార్త.*



మంగపేట మండల కేంద్రంలో ఉన్న ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు జవంగుల రవీందర్ వారి తండ్రి జవాంగుల చంద్రశేఖర్ జ్ఞాపకార్థం విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను, పెన్నులను బుధవారం పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ప్రదానోపాధ్యా యురాలు పోడెం మేనక మాట్లాడుతూ దాతలకు కృతజ్ఞతలు తెలియచేస్తూ విద్యార్థులు పరీక్షలలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని అన్నారు.

## ప్రయణికులను అభినందించిన పోలీసులు

**తలకు రక్షణగ హెల్మేట్ ధరించిన ప్రయణికులు**
**అందరు ఆదర్షంగా నిలవాలని పోలీసుల సూచన.**



**తాడ్వాయి ప్రభాతవార్త (మార్చి19)** భైకుపై ప్రయణిస్తున్న ఇద్దరు ప్రయణికులను తాడ్వాయి పోలీసులు అభినందించారు. చిన్నబోయిన పెల్లివైపునుంచి హన్మకొండ వైపునకు భైకుపై ప్రయణిస్తు ఇద్దరు కూడతలలకు హెల్మేట్ దరించారు భైకుపై హన్మకొండకు వెల్తున్న ఆప్రయణికులను తాడ్వాయి వద్దవాహనాలను ఆపి ఎస్స శ్రీకాంత్ రెడ్డి అదనపు ఎస్సై లు ఆప్రయణికులను ఆపి అభినందించారు ఈరోజుల్లో తలకు ఒకరు హెల్మెట్ ధరించడమె కష్టంగ ఉంటుంది. కాని ఇద్దరు ప్రయణికులు హెల్మేట్ దరించడం అంటే మామూలూ విషయం కాదని పోలీసు అధికారులు హర్షనీయమన్నారు. అందరుకూడా అ ఇద్దరు ప్రయణికులను ఆదర్షంగా తీసుకునీ ప్రయణిస్తె ప్రమాదాలు జరిగినా తలకు ప్రమాదం జరుగ కుండా కాపాడు తుందని తెలిపారు.బుధవారం తాడ్వాయి రోడ్ పై వాహనాల తనఖీలొ ఈవిషయం వెలుగులోకి వచ్చింది. ఈవిషయం జిల్లా అంతట దావనంలా వ్యాపించింది. సంచలనం కలిగించింది. జిల్లాపోలీసు ఉన్నతాదికారులు ప్రజలకు ప్రమాదాలపై తాడ్వాయి పోలీసులు కలిగీస్తున్న అవగాహన పట్ల అభినందించారు.

## శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**బియ్యం అండ్ హెచ్ ఓ డాక్టర్ గోపాల్ రావు**



**ములుగు, మార్చి 19, ప్రభాత వార్త :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం లోని సమావేశ మందిరంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న డాటా ఎంట్రీ ఆపరేటర్స్ మరియు స్టాఫ్ నర్స్ లకు డిజిటల్లైజేషన్ ఎలక్ట్రానిక్స్ హెల్త్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం మీద ఒకరోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు ముఖ్యఅతిథిగా విచ్చేసి సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ ఎలక్ట్రానిక్స్ హెల్త్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగి వివరాలను ప్రత్యేకమైన ఎలక్ట్రానిక్స్ హెల్త్ మేనేజ్మెంట్ సిస్టంపోర్టల్ నమోదు ద్వారా రోగి వివరాలు మెడికల్ రిపోర్ట్స్ మరియు తీసుకునే చికిత్సను వివరాల హిస్టరీ నిక్షిప్తమై ఉండడం వలన మరి ఎప్పుడైనా వ్యాధి ముదిరి జిల్లా స్థాయిలలో చికిత్సను పొందేటప్పుడు ఈ వివరాలు ఉపయోగపడతాయని దీనివల్ల సమయము ఆదాయి రోగికి తక్కువ టైంలో మెరుగైన వైద్య సేవలు అందించవచ్చునని గోపాల్ రావు తెలిపారు.

## కొన్ని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి ఎస్ఎఫ్ఐ డిమాండ్

**ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సాధు రాకేష్**

**ములుగు, మార్చి 19, ప్రభాతవార్త :** ములుగు, మార్చి 19, ప్రభాతవార్త : ప్రవేట్ పాఠశాలలో కనీస మోలిక సదుపాయలేక విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సాదు రాకేష్ డిమాండ్ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఆ ప్రైవేట్ పాఠశాలలో కనీస మోలిక సదు పాయాలు ఫ్యాన్లు, త్రాగునీరు, బాత్రూంలో, లేక విద్యార్థులు అనేకమైన ఇబ్బందులు పడుతున్నారు. పలుమార్లు అధికారులకు తెలియజేసిన గాని ఆ అధికారులు దున్నపోతు మీద వర్షం పడ్డట్టే ప్రవర్తిస్తున్నారు. తప్ప విద్యార్థుల సమస్యలపై ఇప్పటివరకు పరిష్కరించ లేదని వారు డిమాండ్ చేశారు గతంలో కొన్ని ప్రైవేటు పాఠశాలలో రేకుల షెడ్లు ఉన్న పాఠశాలలో సీజ్ చేయాలని అదేవిధంగా కాంపౌండ్ వాల్ లేక పాఠశాలలోకి విషపు పురుగులు వచ్చే అవకాశాలు ఉన్నాయని కూడా పలుమార్లు అధికారులు తెలియజేసిన గాని అధికారులు నిమ్మకు నేరేసినట్టే చూస్తున్న తప్ప విద్యార్థుల సమస్య పరిష్కరించకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా ఆ ప్రైవేట్ పాఠశాల విచారణ జరిపి సీజ్ చేయకపోతే మేము పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాల కైనా సిద్ధం అవుతామని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు జోడు సాయి చరణ్, అంకం అరుణ్ కుమార్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# రుణాల పంపిణీలో లక్ష్యాలను సాధించాలి

## -జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

*మహబూబాబాద్ బ్యూరో,మార్చి19,ప్రభాతవార్త:*

ప్రభుత్వం రుణాల పంపిణి నిర్దేశిత లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాదించేందుకు బ్యాంకర్లు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పొతో కలసి ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో క్రాఫ్‌లోన్స్ 69.50శాతం అగ్రికల్చర్ టర్మ్‌లోన్స్ 107.44 శాతం, స్వయం సహాయ సంఘాల రుణాలు 109.48శాతం లక్ష్యాలను పూర్తిచేసినట్లు తెలిపారు. పూర్తిస్థాయిలో రుణపంపిణీ లక్ష్యాన్ని అదిగమించాలన్నారు. ఆయా రంగాల్లో పలు బ్యాంకులు లక్ష్యానికి అనుగుణంగా రుణాలు అందిస్తుండగా మరికొన్ని బ్యాంకులు వెనుకంజలో ఉండిపోతున్నాయన్నారు. గ్రామీణప్రాంత ప్రజలకు బ్యాంకింగ్ సేవలను సమర్ధవంతంగా అందించాలన్నారు. వరిధాన్యం కొనుగోలు ప్రక్రియకు ఇబ్బంది లేకుండా అర్హత కలిగిన రైస్‌మిల్లర్లకు వెంటనే బ్యాంకు గ్యారెంటీలు మంజూరు చేయాలని బ్యాంకర్లకు సూచించారు. వ్యవసాయశాఖతో పాటు ఇతర పశుసంవర్ధక, ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీ తదితర శాఖలతో సమన్వయం చేసుకొని ప్రభుత్వ పథకాల కింద ఎంపికైన లబ్ధిదారులకు సకాలంలో రుణాలు అందించాలన్నారు. రుణాలు తీసుకున్న వారు యూనిట్లు స్థాపించారా లేదా అని నిశితంగా పరిశీలించాలన్నారు. స్వయం సహాయక సంఘాలకు పూర్తిస్థాయిలో లింకేజి రుణాలు పంపణీ చేయాలని, సబ్సిడి రుణాల పంపిణీలో జాప్యం చేయవద్దని సూచించారు. వీది వ్యాపారులకు విరివిగా ముద్ర రుణాలతో పాటు స్టాండ్ అప్ ఇండియా కింద రుణాలు అందించాలన్నారు. ఈ సమావేశంలో ఆర్.బి.ఐ ఎల్‌డిఓ సాయిచరణ్, డిఆర్డివో మధుసూదనరాజు, లీడ్‌బ్యాంక్ మేనేజర్ సత్యనారాయణమూర్తి, నాబార్డు ఏజీఎం చంద్రశేఖర్, డిఏఓ విజయనిర్మల, డివిహెచ్‌ఓ డాక్టర్ కిరణ్‌కుమార్, డిహెచ్‌ఓ మరియన్న, మెప్మా పీడి విజయ, ట్రైబల్ వెల్ఫేర్ దేశిరాంనాయక్, జిల్లా పరిశ్రమల కేంద్రం మేనేజర్ శ్రీమన్నారాయణరెడ్డి, వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు, బ్యాంకర్లు పాల్గొన్నారు.



## పది విద్యార్థుల హాల్ టికెట్స్ పాఠశాలలకు పంపడం జరిగింది

### అందరి విద్యార్థులు వెబ్సైట్ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చు..

### జిల్లా విద్యాశాఖ అధికారి ముద్రమల్ల రాజేందర్

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

ఈ నెల 21 నుంచి ఏప్రిల్ 4 వరకు పదో తరగతి పరీక్షలు జరగనున్న నేప థ్యంలో ఏర్పాట్లపై బుధవారం ఐడిఓసి కార్యాలయం నుండి డీఈఓ రాజేందర్ చీఫ్ సూపరింటెండ్లు, డిపార్ట్మెంటల్ అధికారుల లతో జూమ్ మీటింగ్ నిర్వహించారు. హాల్టికెట్లను ఆయా పాఠశాలలకు పంపామని, ఎవరైనా హాల్ టికెట్స్ అందని విద్యార్థులు వెబ్సైట్ నుంచి కూడా డౌన్లోడ్ చేసుకోవచ్చని వివరించారు. పరీక్షలకు సంబంధించి ఏమైనాసమస్యలు ఎదురైతే పరిష్కరించేందుకు హైదరా బాద్ లోని ప్రభుత్వ పరీక్షల విభాగం కార్యాలయంలో 24 గంటలూ పనిచేసేలా కంట్రోల్రూమ్ ఏర్పాటుచేశారని, 040 23230942 నంబరుకు ఫోన్ చేయవచ్చని వెల్లడించారు.5 నిమిషాల వరకు అనుమతి ఉందని తెలిపారు. పరీక్షలు ఉదయం 9.30 గంటలకు ప్రారంభ మవుతాయని, అయితే 5 నిమిషాల వరకు ఆలస్య మైనా.. అంటే 9.35 గంటల వరకు విద్యార్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారని తెలిపారు. పరీక్షా కేంద్రం ఎక్కడుందో ముందురోజే చూసుకోవాలని దాని వల్ల సమయం ఆదా అవుతుందని, విద్యార్థులు చివరి నిమిషం వరకు వేచియుండక ముందుగానే పరీక్షా కేంద్రాల కు వెళ్లాలని సూచించారు. ఓఎంఆర్ పత్రంపై ముద్రించిన వ్యక్తిగత వివరాలను విద్యార్థులు పరిశీలించాలని, ఏదేని సందేహం ఉంటే ఇన్విజిలేటర్ కు తెలియజేయాలని తెలిపారు. ఓఎంఆర్ పత్రంపై ఉన్న గడిలో ఆన్సర్ బుక్లెట్ సీరియల్ నంబరు తప్పనిసరిగా రాయాలన్నారు. ప్రశ్నపత్రం ఇవ్వగానే ప్రతీ పేజీ పైనా హాల్టికెట్ నంబరు రాయాలని, ఆన్సర్ షీటుపై మాత్రం హాల్టి టికెట్ నంబరు, పేరు రాయరాదని పరిశీలించాలని సూచించారు. సంతకం కూడా చేయకూడదని తెలిపారు. మొబైల్ ఫోన్స్ ఎలక్ట్రానిక్ వస్తువులను అను మతించొద్దని, ఇంటర్, ఓపెన్ స్కూల్ సొసైటీ తరహాలో 24 పేజీల ఆన్సర్ బుక్లెట్ ఇస్తారని తెలిపారు. సైన్స్ ఈసారి రెండు వేర్వేరు రోజుల్లో (భౌతికశాస్త్రం, జీవశాస్త్రం) నిర్వహిస్తున్నారన్నారు. ఆ రెండు పరీక్షలతోపాటు ఒకేషనల్ పరీక్షలకు 12 పేజీల బుక్లెట్ ఇస్తారని తెలిపారు. ఇక అదనపు షీట్లు ఇవ్వరని సూచించారు. చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల అధ్యక్షునికి పరామర్శ

*చెన్నారావుపేట, మార్చి 19, ప్రభాతవార్త*

భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు దామెరుప్పుల శేఖర్‌ను ఆ పార్టీ నాయకులు బుదవారం పరామర్శించారు. అధ్యక్షుడి నానమ్మ వీరమ్మ మంగళవారం రాత్రి మృతిచెందింది. ఈమేరకు విషయం తెలుసుకున్న బిజెపి నియోజకవర్గ కాంటెస్టడ్ ఎమ్మెల్యే అభ్యర్థి కంబంపాటి పుల్లారావు గ్రామానికి చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట ఓబీసీ అధ్యక్షుడు పంజాల రాము, సీనియర్ నాయకులు వనపర్తి మల్లయ్య, వీరమల్ల మహేందర్, దామెరుప్పుల పెద్దశ్రీను, చిన్న శ్రీను, రాజ్‌కుమార్, నాగపూరి రాంబాబు, మామిడాల రమేష్, చీకటి చిరంజీవి, అమృనాయక్, లక్ష్మినర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీలు అమలు చేయాలి

### -ప్రజా సమస్యలపై సిపిఎం ఇంటింటి సర్వే

*నర్సంపేట, మార్చి 19, ప్రభాతవార్త*



కాంగ్రెస్ ప్రజాపాలన ఏడాది పూర్తి అయినా ఇచ్చిన హామీ ప్రకారం కొత్త పెన్షన్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, గ్యాస్ సబ్సిడీ అమలు చేయాలని సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని ఉన్న వార్డులలో ఇంటి ఇంటికి వెళ్లి సర్వే చేశారు.ఈ సందర్భంగా సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు కలకోట అనిల్, ఎండీ ఫరిదా, వజ్జంతి విజయ్, బిట్ర స్వప్న, ఉదయగిరి నాగమణి మాట్లాడుతూ సిపిఎం బృందం ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.సర్వే బృందానికి పెన్షన్‌దారులు వారి సమస్యను తెలపడం జరిగింది.వికలాంగులకు 6వేల రూపాయలు, వృద్ధులకు 4వేల రూపాయలు ఇస్తామని ప్రకటించి ఏడాది గడుస్తున్న కొత్త పెన్షన్ దారులంతా ప్రభుత్వం కొత్తగా పెంచి ఇస్తామన్న పెన్షన్లు వస్తాయని ఆశతో ఎంతో కాలంగా ఎదరురుచూస్తున్నారని ప్రభుత్వ హామీ ప్రకారం వికలాంగులకు 6వేల రూపాయలు వృద్ధులకు వితంతువులకు 4వేల రూపాయాలు పెన్షన్లను ఇచ్చేందుకుగాను ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ సర్వే కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శులు జగన్నాథం, కార్తీక్, గణిపాక విలియం కేరి, గణిపాక ఇంద్ర, పైస గణేష్, కానుగంటి మల్లేష్, లక్క రాజు, ఐటీపాముల వెంకన్న, రవి, మహేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంఈఓకి శుభాకాంక్షలు తెలియజేసిన పిఆర్‌టియు టిఎస్ మండల అధ్యక్షులు

*నల్లబెల్లి 19, ప్రభాతవార్త*



ఇటీవల నల్లబెల్లి మండల నూతన ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించిన ఎం.అనురాధని ఎమ్మార్సీ నల్లబెల్లిలో పిఆర్‌టియు టిఎస్ నల్లబెల్లి మండల ప్రధాన కార్యదర్శులు నకిరెడ్డి మహేందర్, ఉడుత రాజేందర్‌లు కలిసి శుభాకాంక్షలు తెలియజేసి,శాలువాతో సన్మానం చేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు నకిరెడ్డి మహేందర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యల పరిష్కారంకి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు పురం బద్రీనాథ్, కె వెంకటరామ నరసయ్య, లడే రవీందర్, జిల్లా కార్యదర్శి శనిగరం శ్రీనివాస్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఎంఆర్సి సిబ్బంది ఏంఐ ఎస్ రాజేశ్వరి, కంప్యూటర్ ఆపరేటర్ గుండాల విజయ్, ఐఈడిపి సంధ్య, సిఆర్‌పిలు వైనాల రవి, రాజేందర్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణపై ఇచ్చిన మాట నిలబెట్టుకున్న తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం

*నెక్కొండ,మార్చి 19, ప్రభాతవార్త*



టీపీసీసీ సభ్యులు సొంటి రంజిత్ రెడ్డి సూచన మేరకు బుధవారం నెక్కొండ మండలం అంబేద్కర్ సెంటర్ మరియు హైస్కూల్ సెంటర్‌లలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ,అదేవిదంగా బీసీలకు స్థానిక సంస్థలు, విద్యా, ఉద్యోగాలలో 42శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు గాను శాసనసభలో బిల్లు పెట్టి, ఆమోదించిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా నెక్కొండ మండల పట్టణ అధ్యక్షులు బక్కి అశోక్, పెండ్యాల హరిప్రసాద్ మాట్లాడుతూ ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర భాగంగా బీసీ కులగణన చేసి వెనుకబడిన వర్గాల వారికి 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తామని ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారన్నారు.ఈ కార్యక్రమంలో నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, కోమల్‌రెడ్డి సుధాకర్ రెడ్డి, రాచకొండ రఘు, సింగం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయం ముందు దళిత సంఘాల ఆధ్వర్యంలో ధర్నా

*నలబెల్లి, మార్చి 19, ప్రభాతవార్త*



నల్లబెల్లి ఎంపీడీవో కార్యాలయం ముందు దళిత సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.అనంతరం బట్టు సాంబయ్య, బోట్ల నరేష్ మాట్లాడుతూ నల్లబెల్లి మండల పరిధిలో గుండ్లపాడు, రాంపురం, రంగాపురం గ్రామాలలో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్లకు 2018 పంచాయతీ రాజ్ చట్టం వర్తించదా? అని అన్నారు.2018 పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం గ్రామాలలో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్లందరూ ప్రభుత్వం పంపిణీ చేసిన యూనిఫాంమ్ డ్రెస్ ధరించి గ్రామపంచాయతీ పారిశుద్ధ పనులు చేయాలని కానీ,గుండ్లపాడు, రాంపురం, రంగాపురం,మల్టీపర్పస్ వర్కర్ల తీరే సపరేట్ ఇప్పటివరకు వారు కారోబర్గా వ్యవహరించడం అంతరం ఏమిటనీ అన్నారు.పైగ్రామాలలో కేవలం దళిత యువకులు మాత్రమే పనిచేయడం ఇది కారా వివక్షత ఇట్టి విషయంలో గతంలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రివర్యులు సీతక్క, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఐఏఎస్, డిపిఓ దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ తీరుమారని కారోబార్లు ఇట్టి విషయంలో ఎంపీడీవో స్పందించకపోవడం బాధాకరమని అన్నారు.కలెక్టర్ స్పందించి ప్రభుత్వ నిబంధనలు పాటించని మల్టీపర్పస్ వర్కర్లపై చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు.

## మంచినీటి ఎద్దడి నివారణపై ప్రత్యేక సమావేశం

*చెన్నారావుపేట, మార్చి 19, ప్రభాతవార్త*



వేసవికాలం సమీపించినందున మంచినీటి ఎద్దడితో పాటు విద్యుత్ సమస్యపై బుదవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. మండల ప్రత్యేకాధికారి డా.ఎం.బాలకృష్ణ అధ్యక్షతన గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు త్రాగునీటి ఇబ్బంది పడకుండా చూడాలన్నారు. ఎలాంటి సమస్యలు ఏర్పడిన వెంటనే గుర్తించి నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే వ్యవసాయ బావులతో పాటు గృహాలకు నాణ్యమైన విద్యుత్‌ను అందించాలన్నారు. ఎలాంటి లోపాలు ఉన్నా వెంటనే పరిష్కరించాలన్నారు. ఇందుకోసం ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శ్రీవాణి, ఎంపివో శ్రీధర్‌రాజులతో పాటు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సమస్యలను సమన్వయంతో పరిష్కరించాలి.

**దివ్యాంగుల హక్కుల చట్టం పకడ్బందీగా అమలు చేయాలి.**

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

*వరంగల్ కలెక్టరేట్ మార్చ్ 19 ప్రభాతవార్త :*

దివ్యాంగుల హక్కుల చట్టాలను పకడ్బందీగా అమలు చేయుటకు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ఆర్పిడబ్ల్యుడి దివ్యంగుల హక్కుల చట్టం పై జిల్లా కోఆర్డినేషన్ కమిటీ, సమీక్షా సమావేశం జిల్లా సంక్షేమ శాఖ అధికారి రాజమణి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అదనపు కలెక్టర్ అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి జిల్లా కమిటీ సభ్యులు జిల్లాలోని దివ్యాంగుల సమస్యల గూర్చి వివరించడం జరిగింది. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ దివ్యాంగుల సమస్యల పై సానుకూలంగా స్పందించి ఈ సమస్యలకు సంబంధిత జిల్లా అధికారులకు పరిష్కార మార్గాలు సూచిస్తూ తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇందులో ముఖ్యంగా దివ్యాంగుల రైల్వే రాయితీ పాసుల, 2016 దివ్యాంగుల చట్టం అమలు, దివ్యాంగుల బస్ పాసులు, దివ్యాంగుల సబ్సిడీ రుణాలు, గీదీ।దీ (యుడిఐడి) కార్డుల గురించి, ఇందిరమ్మ ఇండ్లలో దివ్యాంగుల ఐదు శాతం ఇవ్వాలని, నకిలీ దివ్యాంగుల సర్టిఫికెట్లను రద్దు చేయుట, మెప్మాలోని దివ్యాంగుల గ్రూపుల ఋణాలు మంజూరి లో జీరో బ్యాలేస్ అకౌంట్స్, దివ్యాంగుల వివాహ ప్రోత్సాహ బహుమతి, బ్యాక్ లాగ్ ఉద్యోగల, దివ్యాంగుల డ్రైవింగ్ లైసెన్స్ ల గురించి జిల్లా కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు వివిధ శాఖల అధికారులతో చర్చించడం జరిగింది. ఇట్టి అంశాల పై జిల్లా కలెక్టర్ స్పందించి సంబంధిత అధికారులకు తగు చర్యలు తీసుకోవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ డిఆర్డిఓ పిడి కౌసల్య దేవి, జడ్పి సీఈవో రామ్ రెడ్డి, జిల్లా వైద్య శాఖ అధికారి సాంబశివరావు, జిడబ్ల్యూఎంసి డిప్యూటీ కమిషనర్ రాజశేఖర్ గారు, జిల్లా విద్యా శాఖ అధికారి జ్ఞానేశ్వర్, తిదిశి తిరుపతి, ఆర్టీవో శోభన్ గారు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సంతోషి గారు, ఎల్డీఎం రాజు, ఆర్టీసీ సూపర్డెంట్ సర్వోత్తమ్ రెడ్డి, ఏంజెల్ ఆర్ఎంఒ శ్రీనివాస్ గారు, డిస్టిక్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ చందు నాయక్, జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ మంజుల, మెప్మా డిఎంసి రేణుక, ఎస్సీ డెవలప్మెంట్ సీనియర్ అసిస్టెంట్ రాజీవ్ రాజ్, ఇండస్ట్రియల్ జిఎం రమేష్ వివిధ జిల్లా అధికారుల ఆర్పిడబ్ల్యుడి జిల్లా కమిటీ సభ్యులు అంబాటి రాజేందర్, బండి చక్రపాణి, గై. సతీష్, పిన్నింటి రవీందర్, వీరన్న నాయక్, నర్సక్క, రవీందర్, సునీత మొదలగువారు పాల్గొన్నారు.



# విద్యాశాఖకు గత ఏడాది కంటే 0.20శాతం తగ్గిన కేటాయింపులు

**కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న 15శాతం హామీకి ఆమడదూరంలో కేటాయింపు.**

**పిఆర్సి డిఎల ఊసే లేదు పెండెం రాజు,**

**టీఎస్ యుటిఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

ఈ సంవత్సరం రూ 304,965 కోట్ల బడ్జెట్లో విద్యకు కేటాయించింది రూ 23108 కోట్లు (7.57!!).గత సంవత్సరం రూ 274058 కోట్ల బడ్జెట్ లో విద్యకు కేటాయించింది రూ 21292 కోట్లు (7.77!!)అంకెల్లో రూ 1816 కోట్లు పెరిగినట్లుగా ఉన్నప్పటికీ శాతాల్లో చూస్తే గత సంవత్సరం కంటే తగ్గింది. విద్యాశాఖ పరిధిలో ఉన్న 26067 పాఠశాలలను గాలికొదిలేసి, రెసిడెన్షియల్, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ గురించి మాత్రమే ప్రభుత్వం మాట్లాడుతున్నది.గురుకులాల్లో చదివేది 5.5 లక్షల మంది మాత్రమే. ప్రభుత్వ, జిల్లాపరిషత్, మండల పరిషత్ పాఠశాలల్లో చదివే విద్యార్థులు 16 లక్షలు. వారిలో అత్యధికులు బడుగు బలహీన వర్గాల వారు మరియు బాలికలు. వీరికి నాణ్యమైన విద్య అందించడానికి ఈ కేటాయింపులు ఏమాత్రం సరిపోవు. విద్యాశాఖ పరిధిలోని పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు, మెరుగైన మధ్యాహ్నభోజనం అందించేందుకు, నాణ్యమైన విద్యను అందించడానికి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా విద్యకు 15!! నిధులు కేటాయించాలి. జూలై 1 ,2023 నుంచి అమలు చేయాల్సిన పిఆర్సి గురించి ప్రస్తావన లేదు .ఉద్యోగులకు కరువు బత్యం ఇచ్చుటకు నిధులు కేటాయించలేదు. వాటి ప్రస్తావన లేకపోవడం ఉద్యోగ, ఉపాధ్యాయులకు నిరాశ గురిచేసింది.



# పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 , బి ఎన్ ఎస్ ఎస్ అమలు

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

*వరంగల్ క్రైమ్, ప్రభాత వార్త*

వరంగల్ పోలీస్ కమిషనరెట్ పరిధిలో జరిగే పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో అయా పరీక్ష కేంద్రాల వద్ద మార్చి 21 నుండి ఏప్రియల్ 4 వరకు సెక్షన్ 163 తీవిళీళీ యాక్ట్ 2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని ఓ ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాలకు ఐదు వందల మీటర్ల దూరం వరకు ఇద్దరికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, ముసివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు



జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు సీపీ గారు తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు.

ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని సీపీ తెలిపారు.

# విద్య వైద్య రంగాలలో నిరుపేద ప్రజలను నిరాశపరిచిన రాష్ట్ర వార్షిక బడ్జెట్..

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండల కేంద్రములో ధర్మసమాజ్ పార్టీ జిల్లా కార్యదర్శి బొంకూరి రాజు సమావేశంలో మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్లో నిరుపేదలు చదువుకునే ప్రభుత్వ విద్యారంగానికి మొత్తం బడ్జెట్లో 7.6 శాతం మాత్రమే కేటాయించి ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తున్నారు ఇది కేవలం విద్యా వ్యవస్థ నిర్వహణకు మాత్రమే సరిపోతుంది ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడం భవనాలు శిథిలావస్థలో ఉండడం వలన నిరుపేద విద్యార్థులు విద్యకు దూరమయ్యే అవకాశం ఏర్పడుతుందనీ అంగన్వాడి బాల్ వాడి పాఠశాలలకు సంబంధించిన అభివృద్ధి ఏమి లేదని అన్నారు రాష్ట్రంలో అనేక గురుకుల పాఠశాలకు సొంత భవనాలు లేక వైద్య ఆరోగ్య రంగానికి మొత్తం బడ్జెట్లో 3.7 శాతం కేటాయించడం అత్యంత బాధాకరమన్నారు నిరుపేదలకు ప్రభుత్వ వైద్యం అందుబాటులో లేకుండా చేయడమే పాలకుల ఉద్దేశం నిరుపేదల ఆరోగ్య రక్షణకు మొత్తం బడ్జెట్లో 30 శాతం కేటాయింపు చేస్తేనే నిరుపేదలకు భరోసా ఉంటుందన్నారు గత ప్రభుత్వ మాదిరిగానే ఈ ప్రభుత్వం కార్పొరేట్ విద్యా వైద్య వ్యవస్థను ప్రోత్సహిస్తూ నిరుపేద ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తుంది అసంఘటితరంగా కార్మికుల సంక్షేమానికి నిరుపేదలకు పౌష్టికాహారాన్ని అందించడం కోసం ఆహార



భద్రత పథకానికి ప్రత్యేక కేటాయింపు లేకపోవడం విచారకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఈ సందర్భంగా బొంకూరి రాజు ఈ సందర్భంగా అన్నారు...

# రాష్ట్ర బడ్జెట్ దారుణం

**పనికి రాని ఎమ్మెల్యేలకు ఇంత జితామా?**

**మహిళా శిశు సంక్షేమకు ఎక్కువ కేటాయించాలి....**

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండల కేంద్రములో ఇందిరానగర్ గ్రామ శాఖ అధ్యక్షులు సీనియర్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు టీ అర్ అర్ ఎస్ గ్రామశా క అద్యక్షులు అంబాల రాజ్ కుమార్ ఈ సందర్భంగా వివరించారు

తెలంగాణ బడ్జెట్ 2025/26..3,04,965 కోట్లు మొత్తం వ్యయం..,2,26,982 కోట్లు రెవెన్యూ వ్యయం ..,36,504 కోట్లు



మూలధన వ్యయంకేటాయింపులు..,40,232 కోట్లు షెడ్యూల్డ్ కులాల సంక్షేమం..,31,605 కోట్లు పంచాయతీరాజ్ !! గ్రామీణం..24,439 కోట్లు వ్యవసాయం..,23,373 కోట్లు నీటిపారుద..,23,108 కోట్లు వ్యి..,21,221 కోట్లు ఇంధనం..,17,677 కోట్లు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్..,17,169 కోట్లు షెడ్యూల్డ్ తెగల సంక్షేమం..,12,393 కోట్లు ఆరోగ్యం..,11,405 కోట్లు వెనుకబడిన తరగతుల సంక్షేమం..,5,907 కోట్లు రోడ్లు !! భవనాలు..5,734 కోట్లు పౌర సరఫరాలు..,3,591 కోట్లు మైనార్టీ సంక్షేమం..,3,527 కోట్లు పరిశ్రమలు.,.2,862 కోట్లు మహిళలు మరియు శిశు సంక్షేమం..,1,674 కోట్లు పశుసంవర్ధకం..,1,023 కోట్లు అడవులు !! పర్యావరణం..900 కోట్లు యువజన సేవలు..,775 కోట్లు పర్యాటకం..,774 కోట్లు సమాచార సాంకేతిక..,465 కోట్లు క్రీడలు..,371 కోట్లు చేనేత....,ఇతర సంస్థలు ఉండగా ఎస్సీ, ఎస్టీ మైనారిటీలకు సంబంధించిన బడ్జెట్ పై నిరక్ష ్య వైఖరి తగదని విద్యావేత్తలు వ్యవసాయ రంగం కుటీర పరిశ్రమలు భారీ పరిశ్రమలపై నిరక్ష ్య వైఖరి మంచిది కాదని రాష్ట్ర బడ్జెట్లో అవుట్ సోర్సింగ్ సంబంధించిన అంగన్వాడి టీచర్లు ఆశ వర్కర్లు మధ్యాహ్న భోజన కార్మికులు స్కేవెంజర్స్ ... మొదలగు వృత్తిని నమ్ముకునే కార్మికులకు న్యాయబద్ధంగా లేదని ఈ సందర్భంగా అంబాల రాజ్కుమార్ అన్నారు కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం గ్రామ అధ్యక్షులు సందేలా నరేష్ తో పాటు అంబేద్కర్ యువకులు పాల్గొన్నారు....

# కేయూ వైస్ ఛాన్స్ లర్ ను కలిసిన సిపి

*వరంగల్ క్రైమ్ , ప్రభాత వార్త*



వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ కేయూ వీసీ కర్నాటి ప్రతాపరెడ్డిని బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం వీసీని సీపీ కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. అనంతరం పలు అంశాలపై చర్చించారు.!




# అన్నదాతలకు అండ "న్యాయ సహాయ కేంద్రం"

- 2023మార్చిలో బమ్మెరలో తొలికేంద్రం ప్రారంభం

- రెండేళ్లలో వందల కేసులు పరిష్కారం

<u>*పాలకుర్తి, మార్చి19 ప్రభాతవార్త :*</u>

అందరికీ అన్నం పెట్టే రైతన్నలకు అడుగడుగునా పలుసమస్యలు ఎదురవుతున్నాయి. దుక్కి దున్నడం నుంచి పంటలను మార్కెట్లో విక్రయించే వరకు వారికి ఇబ్బందులు తప్పడం లేదు. అయితే ఆయా సమస్యల పరిష్కారానికి ఎవరిని సంప్రదించాలో కూడా తెలియక పలువురు రైతులు సతమతమవుతున్నారు. సరైన పరిష్కార వేదికతో పాటు రైతు సమస్యలు కొన్నింటికైనా పరిష్కారం చూపాలని కొన్నేళ్లుగా న్యాయ నిపుణులు శ్రమిస్తున్నారు. వారి కృషి, చొరవతో దేశంలోనే తొలిసారి రైతు న్యాయ సహాయకేంద్రం జనగామ జిల్లా పాలకుర్తి మండలం బమ్మెరలో ప్రారంభించారు. 2023 మార్చి నెలలో నల్సార్ యూనివర్సిటీ, లీఫ్ సంస్థ న్యాయ సేవల అథారిటీ ఆధ్వర్యంలో రైతు సాగు న్యాయ కేంద్రం(అగ్రీ లీగల్ ఎయిర్ క్లినిక్) ఏర్పాటయ్యింది. ఈ క్లినిక్ ను వర్చువల్ విధానంలో అప్పట్లోనే సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తులు ఎంతో లాంఛనంగా ప్రారంభించారు.

**- సంయుక్త భాగస్వామ్యంతో..:**

బమ్మెర పంచాయతీ కార్యాలయంలో రైతులకు ఉచిత న్యాయ సేవలు గత రెండేళ్లుగా అందుతున్నాయి. నల్సార్ యూనివర్సిటీ, లీఫ్ సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా.. ఓ నిర్వాహకుడు అందుబాటులో ఉంటూ రైతుల నుంచి సమస్యల వినతులను స్వీకరిస్తున్నారు. ప్రస్తుతం రైతుకు స్వాధీనంలో ఉన్న భూమితో



పాటు చేతిలో పట్టా పాస్ పుస్తకం, రికార్డుల్లో పేరు ఉంటేనే భూమి హక్కుకు భద్రత ఉంటుంది. ఈ రోజుల్లో అలాంటివి తక్కువగానే ఉన్నాయి. గ్రామాల్లోని వేలాది మంది రైతుల భూములకు ఇప్పటికీ సరైన పత్రాలు కూడా లేవు. విద్యలేని రైతులు ఏం చేయాలో తెలియక ప్రభుత్వ పథకాలు, ఇతరాత్ర పత్రాలు, బ్యాంక్ రుణాలు పొందేందుకు నిత్యం తాసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతుంటారు. ప్రతిచోట 90శాతం ఇలాంటి సమస్యలే కలెక్టరేట్లో సైతం తరచూ వినిపిస్తుంటాయి. కొత్త విధానం, అగ్రి ఎయిడ్ క్లినిక్ తో రైతులకు సత్వర న్యాయం జరిగేందుకు అవకాశం ఉంది. ఎక్కడికక్కడే సలహాలు తీసుకుని ఎవరి దగ్గరకు వెళితే సమస్యకు పరిష్కారం అవుతుందో తెలుసుకునే వెసులుబాటు ఉంటుంది.

**- ధరణితోనూ ఇబ్బందులే..:**

తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణితో రైతులకు సమస్యలు ఏర్పడ్డాయి. మరికొందరికి ఈ విధానం వరంగాను మారింది. వ్యవసాయ భూములు ఇష్టారీతిలో ఒకరికి బదులు మరొకరు పేర్లు రికార్డులో నమోదయ్యాయి. సాగులో రైతులే ఉన్నప్పటికీ అనర్హులు ప్రభుత్వ పథకాలు పొందుతున్నారు. ధరణి సమస్యలు పరిష్కారం కావాలంటే పెద్ద ప్రక్రియ ఉంటుంది. దరఖాస్తు చేసుకున్న అన్నదాతలు అధికారులు, కార్యాలయాలు చుట్టూ కాళ్ళు ఆరిగేలా తిరుగుతుంటారు. కానీ సమస్య మాత్రం పరిష్కారం కాదు.

**- వందల సంఖ్యలో కేసుల పరిష్కారం..:**

ఒక్క పాలకుర్తి మండలం లోనే ఇప్పటివరకు సుమారు 30కేసుల వరకు పరిష్కారం అయ్యాయి. రైతులు న్యాయ నిపుణులను సంప్రదించి ఆయా కేసులు పరిష్కారం అయ్యేలా చొరవ తీసుకున్నారు. వల్మిడిలో ఓ రైతు కుటుంబానికి న్యాయం జరగగా.. పోలీస్ స్టేషన్, తాసిల్దార్ కార్యాలయాల్లో పదుల సంఖ్యలో రైతులు న్యాయ సలహాలు పొంది వారి సమస్యలను పరిష్కరించుకున్నారు. ఇప్పుడు ఇలాంటి న్యాయ సలహాకేంద్రాలు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అధికంగా ఉన్నాయి. వాటిల్లో కేసులు కూడా పెద్ద సంఖ్యలో పరిష్కారం అవుతున్నాయి.

**- పెద్ద లక్ష్యంతో ఏర్పాటు..: సునీల్ (లీఫ్స్ సంస్థ అధ్యక్షుడు)**

రైతులకు భూచట్టాలను పరిచయం చేయాలన్న బలమైన లక్ష్యంతోనే ప్రారంభించాం. న్యాయం కోసం న్యాయనిపుణుల సలహాలతో ముందుకు సాగుతున్నాం. ఇప్పటికీ వందల కేసులు పరిష్కారమయ్యాయి. పాలకుర్తిలో తొలికేంద్రం ఏర్పాటు చేయడం గర్వంగా ఉంది. పంటలసాగు నుంచి మార్కెట్ వరకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా సంప్రదించవచ్చు. ఈకేంద్రాన్ని సంప్రదించి ఉచితంగా న్యాయ సలహాలు కూడా పొందవచ్చు. రైతులు సద్వినియోగం చేసుకోవాలి.

## సజావుగా సాగుతున్న ఇంటర్ పరీక్షలు

- ఇంటర్ పరీక్షలను ఆకస్మిక తనిఖీచేసిన కలెక్టర్

<u>*జనగామ టౌన్, మార్చి19 ప్రభాతవార్త :*</u>



జనగామ జిల్లాకేంద్రంలోని స్థానిక సాంఘిక సంక్షేమ పాఠశాల/ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్ పరీక్షల తీరును బుధవారం కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా సందర్శించి ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతీ గదిలో పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించి విద్యార్థుల హాజరు గురించి ఆరా తీశారు. అదేవిధంగాకళాశాలలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల గురించి, పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు సెంటర్లో ఏర్పాటు చేసిన మౌలిక వసతులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. డిఐఈఓ జితేందర్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## బాబోయ్ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ దొంగలు

- రైతులు - అధికారులకు తలనొప్పిగా మరిన దొంగలు

<u>*బచ్చన్నపేట, మార్చి19 ప్రభాతవార్త :*</u>





పొలాలు నీళ్ళు అందక రైతులు కన్నీళ్ళు పెడుతుంటే కొందరు దొంగలు రైతుల పొలంలోని విద్యుత్ ట్రాన్స్‌ఫారాలకు గురిపెట్టి మరి దొంగతనాలు చేస్తున్న సంఘటన మండలంలో చోటుచేసుకుంది. రైతులకు ట్రాన్స్‌ఫార్మర్ దొంగలతో పరిస్థితి మరింత దయనీయంగా తయారైంది. భూగర్భ జలాలు లేక బోర్లు పోయక ఉన్నదాంట్లో అటు ఇటుగా నెట్టుకొస్తున్న రైతన్నలకు గత 15రోజులలో రెండు సార్లు ట్రాన్స్ఫార్మర్ విప్పి కాపర్ వైర్ దొంగలించడంతో రైతులకు షరాఘాతమైంది. విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ పగలగొట్టి కాపర్ వైర్ అపహరించిన సంఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. మండలంలోని చినరామచర్ల గ్రామ శివారులో 15 రోజుల వ్యవధిలో గుర్తు తెలియని దుండగులు పలుమార్లు చోరీకి పాల్పడ్డారు. 15 రోజుల క్రితం గ్రామంలో నాలుగు ట్రాన్స్ ఫార్మర్ నుండి కాపర్ వైర్ దొంగలించారు. ఇలా వరుస చోరీలకు పాల్పడుతున్న దుండగులతో మండల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. రాత్రి వేళలో నిద్రపోవాలంటే భయంగా ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చోరీకి పాల్పడుతున్న దుండగులను వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని చిన్నరామచర్ల గ్రామ సమీపంలోని పుర్మ శ్రీనివాస్‌రెడ్డి అనే రైతు చేనులో ఉన్న 25కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ని పగలగొట్టి అందులోగల కాపర్‌వైర్ ని గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారు. దొంగలు మద్యం సేవించి మద్యం బాటిళ్లు అక్కడే పడేసినట్టు రైతు తెలిపాడు. స్థానిక రైతు పుర్మ శ్రీనివాస్ రెడ్డి సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకున్న విద్యుత్ శాఖ అధికారులు ట్రాన్స్ ఫార్మర్ పరిశీలించి, స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి వరుస దొంగతనాలను సవాలుగా తీసుకున్న పోలీసులు దొంగల ఆచూకీ కోసం దర్యాప్తును ప్రారంభించారు.

## విద్యాశాఖకు హామీకి ఆమడదూరంలో కేటాయింపులు

- టీఎస్‌యుటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పి.చంద్రశేఖర్‌రావు

<u>*జనగామ టౌన్, మార్చి19 ప్రభాతవార్త :*</u>



తెలంగాణలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను అసెంబ్లీలో రాష్ట్ర ఆర్థికమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యాశాఖకు కాంగ్రెస్‌పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న దానికంటే 15శాతం హామీకి ఆమడదూరంలో కేటాయింపు ఉందని టీఎస్‌యుటీఎఫ్ జిల్లా అధ్యక్షులు పి.చంద్రశేఖర్‌రావు బుధవారం ఒక ప్రకటనలో విమర్శించారు. ఈ సంవత్సరం రూ.304,965 కోట్ల బడ్జెట్లో విద్యకు కేటాయించింది రూ.23108 కోట్లు (7.57). గత సంవత్సరం రూ.274058కోట్ల బడ్జెట్‌లో విద్యకు కేటాయించింది రూ 21292 కోట్లు (7.77) అంకెల్లో రూ.1816కోట్లు పెరిగినట్లుగా ఉన్నప్పటికీ శాతాల్లో చూస్తే గత సంవత్సరం కంటే తగ్గిందన్నారు. విద్యాశాఖ పరిధిలో ఉన్న 26067 పాఠశాలలను గాలికొదిలేసి, రెసిడెన్షియల్, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ గురించి మాత్రమే ప్రభుత్వం మాట్లాడుతున్నదన్నారు. గురుకులాల్లో చదివేది 5.5లక్షల మంది మాత్రమే కాగా, ప్రభుత్వ, జిల్లాపరిషత్, మండల పరిషత్ పాఠశాలల్లో చదివే విద్యార్థులు 16లక్షలు అని, వారిలో అత్యధికులు బడుగు బలహీన వర్గాల వారు, బాలికలు. వీరికి నాణ్యమైన విద్య అందించడానికి ఈ కేటాయింపులు ఏమాత్రం సరిపోవు అన్నారు. విద్యాశాఖ పరిధిలోని పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు, మెరుగైన మధ్యాహ్నభోజనం అందించేందుకు, నాణ్యమైన విద్యను అందించడానికి కాంగ్రెస్‌పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా విద్యకు 15శాతం నిధులు కేటాయించాలని టిఎస్ యుటిఎఫ్ డిమాండ్ చేస్తోందన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు ఘనమైన వీడ్కోలు

<u>*తరిగొప్పుల, మార్చి19 ప్రభాతవార్త :*</u>

జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం తొమ్మిదవ తరగతి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోతు రవీందర్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ఆటపాటలతో హుషారెత్తించి, తమకు గురువుల యందు గల అభిమానాన్ని , గౌరవాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారిణి నెల్లుట్ల జానకి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల దశలోనే ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని దాని సాధనకు కృషి చేయాలని, సమయాన్ని వృధా చేయకుండా,తమ విషయాల పట్ల కట్టుదిట్టమైన ప్రణాళికతో, నీతి, నిజాయితీ కలిగి పట్టుదల,క్రమశిక్షణ ,విలువలతో కూడిన విద్యను అభ్యసించినపుడే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని,పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో భయపడకుండ ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని, తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విశ్రాంత ఉపాధ్యాయులు చిరంజీవులు, పాఠశాల ఉపాధ్యాయులు పాలెపు విజయ, గాదె జోసెఫ్ బేబి, తాటిపల్లి పద్మ, ఆవుల అమర్నాథ్,దొంతుల శ్రీనివాస్,గూడ నాగరాణి, మారోజు కవిత శ్రీ,అజహర్ సుల్తానా, నాగవెల్లి అనిత, తెజావత్ శ్రీనివాస్, పుప్పాల సుమలత, ఎం రవి, పాకాల కుమారస్వామి, గొపగొని సంధ్య, జంగ బాబు,కౌడ లక్ష్మీనారాయణ, కన్నారపు అనూష తదితరులు పాల్గొన్నారు.



# పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణి

*నర్సంపేట, మార్చి 19, ప్రభాతవార్త*

మండలంలోని కమ్మపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సమాగ్రిని పూర్వ గణిత ఉపాధ్యాయుడు కే.మనోహర్ గ్రామానికి చెందిన గ్రామ పెద్దలు కొలిపాక రాజయ్య బహూకరణ చేయగా బుధవారం వారి వీడ్కోలు సందర్భంగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ అల్లె ప్రియాంక మాట్లాడుతూ దాతల సహాయం సద్వినియోగం చేసుకొని పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. పట్టుదలతో చదివి తల్లి దండ్రులు, ఉపాధ్యాయులకు పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జె.బిక్షపతి,



ప్రైమరి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సర్దార్, ఉపాధ్యాయులు జ్యోతి, వాణి, దార గణేష్, సరళ, యెహోషు, కర్ణాకర్, స్రవంతి, సీఆర్పి దూపటి చంద్రమౌళిలు పాల్గొన్నారు.

**భారతి మహిళా మండలి ఆధ్వర్యంలో.....**

పట్టణంలోని జిల్లా ప్రజాపరిషత్ పాఠశాలలో భారతి మహిళా మండలి నర్సంపేట అద్యక్షులు పెరుక కరుణ చేతుల మీదుగా కీ.శే.పెరుక ఉపేంద్రం జ్ఞాపకార్థం 60మంది విద్యార్థిని విద్యార్థులకు పరీక్షా ఫ్యాడ్స్ స్టేషనరి పంపిణి చేశారు. ఈ సందర్భంగా కరుణ మాట్లాడుతూ ఉపేంద్రం ఉపాధ్యాయ వృత్తిలో విద్యార్థుల భావితరాలకు వెలుగు బాట అయ్యారు వారి జ్ఞాపకాలు స్మరిస్తూ విద్యార్థిని విద్యార్థులు మీ భవిష్యత్తు మలుపు తిరిగే ఘట్టం పదవ తరగతి పరీక్షలో మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో గుర్రపు అరుణ, నల్ల భారతి, గుడిపూడి అరుణ, దుర్గా భవాని, నాగెల్లి విజయలక్ష్మి, భాగ్యమ్మ, శాంతకుమారి, పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## హమాలీ కార్మికులకు వెంటనే సభ్యత్వ గుర్తింపు కార్డులు మంజూరి చేయాలి

*నర్సంపేట, మార్చి 19, ప్రభాతవార్త*



నర్సంపేట వ్యవసాయ మార్కెట్లో పనిచేయుచున్న హమాలీ కార్మికులకు వెంటనే సభ్యత్వము ఇచ్చి గుర్తింపు కార్డులు మంజూరి చేయాలని ఏఐఎఫ్టీయు(న్యూ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మోడం మల్లేశం అన్నారు. బుధవారం అఖిల భారత కార్మిక సంఘాల సమైక్య(న్యూ) అనుబంధ వ్యవసాయ మార్కెట్ హమాలీల కార్మిక సంఘం నర్సంపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్‌కి వ్యవసాయ మార్కెట్లో పనిచేయుచున్న హమాలీ కార్మికులకు కూలీలకు సభ్యత్వము, గుర్తింపు కార్డులు ఇవ్వాలని వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం పట్టణ అధ్యక్షులు మంద మల్లయ్య, ప్రధాన కార్యదర్శి మెరుగు జనార్ధన్, కోశాధికారి బొల్లెన రమేష్, సంఘం నాయకులు ఇప్ప బాబు, ఎద్దు రాములు, రమేష్, రవీందర్, కుమారస్వామి, రాజు, వెంకన్న, సతీష్, వీరన్న, రాజాలు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బిల్లు ఆమోదంపై హర్షం

### సీఎం, ఎమ్మెల్యే దొంతిలకు పాలాభిషేకం

*నర్సంపేట, మార్చి 19, ప్రభాతవార్త*

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మాణం చేసినందుకు గాను హర్షిస్తూ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు పెండెం రామానంద్ కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్‌రావులు పాల్గొనగా ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఓర్సు తిరుపతి మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఎస్సీ వర్గీకరణ, బీసీ బిల్లులను ఆమోదించినందుకు గాను రాష్ట్ర వ్యాప్తంగా బడుగు బలహీన వర్గాలకు ఎంతో హర్షం వ్యక్తం చేస్తున్నాయన్నారు. ఎస్సీ వర్గీకరణకు తెలంగాణ రాష్ట్రం బాటలు వేసిందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటిస్తూ రాజకీయాల్లో సముచిత ప్రకటించడం ఎంతో హర్షనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్‌రెడ్డి, పేరం బాబురావు, మాజీ వైస్ ఎంపిపి చింతల సాంబరెడ్డి, మహిళానాయకురాల్లు ఆడెపు రమాదేవి, శ్రీలత, చిలువేరు రజిని భారతి, మాజీ కౌన్సిలర్లు ఓర్సు అంజలి తదితరులు పాల్గొన్నారు.



# దళిత జాతిపిత మందకృష్ణ మాదిగ

### -నాడు ఆరోగ్యశ్రీప్రధాత

### -నేడు వర్గీకరణ సాధించిన దాత

*నల్లబెల్లి, మార్చి 19, ప్రభాతవార్త*

నాడు ఆరోగ్య శ్రీ ప్రధాన నేడు ఎస్సీలలో ఏబీసీడీ వర్గీకరణ సాధించిన దాత దళిత జాతిపిత పద్మశ్రీ అవార్డు గ్రహిత మందకృష్ణ మాదిగ అని దళిత సంఘాల నాయకులు మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో గల అంబేద్కర్ ప్రాంగణంలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేదకం చేశారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ రాష్ట్ర నాయకులు అనగారిన వర్గాల ఐక్యవేదిక వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు పరికి కోర్నెల్, ఎంఆర్పిఎస్ రాష్ట్ర నాయకుడు బొట్ల ప్రతాప్(రణరంగం) మాట్లాడుతూ నాడు పేదవాడికి కార్పొరేట్ వైద్యం అందాలంటే అందని ద్రాక్ష పండులా మారిన తరుణంలో గుండె జబ్బులతో బాదపడుతున్న చిన్నారులతో ఏకదాటిగా మూడు రోజుల పాటు



దీక్ష కొనసాగించి అప్పటి ప్రభుత్వం దిగివచ్చేలా చేయడంతో పాటు ఆరోగ్యశ్రీ పథకానికి రూపకల్పన చేసి పేదవాడికి ఖరీదైన వైద్యం ఉచితంగా అందే విధంగా అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డిచే ఆ పథకాన్ని ఆమోదింప చేసి అప్పటి కేంద్ర ప్రభుత్వం ద్వారా మొత్తంలో ఈ పథకం అమలు అయ్యేలా చేసిన ఘనత మందకృష్ణ మాదిగకే దక్కుతుందన్నారు. గత 32 సంవత్సరాలుగా ఎలాంటి పదవులు ఆశించకుండా ఎస్సీలలో ఎబీసీడీ వర్గీకరణ కోసం నిర్విరామంగా ఉద్యమం చేసి నాడు ఆయా రాష్ట్రాల అసెంబ్లీలో వర్గీకరణ అమలయ్యేలా చేసిన ఘనుడు దళిత జాతిపిత అభినవ అంబేద్కర్ మంద కృష్ణ మాదిగ అని గుర్తు చేశారు. ఒక ఎస్సీ వర్గీకరణ కాక ఎస్టీ, బీసీ, మైనార్టీ అగ్రవర్ణాలలో నిరుపేదలకు రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ రిజర్వేషన్ ఫలాలు అందాలని లిఖించిన ఘట్టానికి అనుగుణంగా అన్ని వర్గాల ప్రజల కోసం వారి హక్కులను తెలియజేస్తూ ఆ సంక్షేమం ఫలాలు పొందే విధంగా రాష్ట్ర ప్రజలనే కాక దేశ ప్రజలను చైతన్యవంతం చేసి పరోపకరమే ప్రజాసేవ అని నమ్మిన సిద్ధాంతపరుడు మందకృష్ణ మాదిగని వారు గుర్తు చేశారు. ఇలాంటి మహనీయునికి ఏమిచ్చినా రుణం తీర్చుకోలేదని నేడు భారత జాతి గర్విస్తుందని వారు పేర్కొన్నారు. చంద్రుడికో నువ్వులు పోగుల ఆయన చిత్రపటానికి పాలాభిషక్త్రం చేశామని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ నాయకులు బొట్ల పవన్, బొట్ల పవన్, బొట్ల నరేష్, మనుకొండ ప్రసాద్, పరికి నవీన్, ఎల్లస్వామి, కనకం కోర్నెల్, పొడేటి శామ్యూల్, మనుగొండ సూర్య, పవన్ తదితర దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఆహ్లాదకరమైన వాతావరణంలో బోధన జరగాలి

*నర్సంపేట, మార్చి 19, ప్రభాతవార్త*



అభ్యాసన సామార్ధాలు పెరగాలంటే పాఠశాలలో ఆహ్లాదకరమైన బోధన జరుగాలని ఎస్ఈఆర్‌టి ప్రొ. ఎం. అహ్మెద్ అన్నారు. బుధవారం పట్టణ పరిధిలోని మహేశ్వరం గ్రామంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 9, 10వ తరగతి విద్యార్థులతో ఇంటరాక్ట్ అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల స్థాయికి దిగి టీఎల్ఎర్ సహాయంతో డిజిటల్ ఆఫ్స్ ఉపయోగిస్తూ స్మార్ట్ బోధించాలి. ఎఫ్ఎల్ఎన్ ఆధారంగా పిల్లల్లో కనీస సామార్థ్యాలను సాధించాలన్నారు. పాఠశాలలో కృత్యమేల పఠ వారోత్సవాలు, గణిత, సైన్స్ వారోత్సవాలు, సైన్స్, ఫెయిర్, మాక్ అసెంబ్లీ నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో కొర్ర సారయ్య, ఎస్ఆర్పి ఎండి.గౌస్, పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు బయ్య అర్జున్‌సాగర్, పీఎస్‌హెచ్ఎం సరితబాయి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 121 ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలను ఆపాలి

*నర్సంపేట, మార్చి 19, ప్రభాతవార్త*



121 ప్రభుత్వ భూమిలో అక్రమంగా కడుతున్న నిర్మాణాలను ఆపాలని 121 భూ పోరాట కమిటీ రామ్‌నగర్ కాలనీ వాసులు తహసీల్దార్, మున్సిపల్ కమీషనర్‌లకు బుధవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ భూమిలో గతంలో ఉండడానికి ఇంటి స్థలం లేక దళితులు గుడిసెలు వేసుకుంటే అక్రమంగా గుడిసెలు వేశారని 22మందిపై కేసులు బనాయించిన ప్రభుత్వం ఇప్పుడు ఎందుకు మౌనం పాటిస్తున్నారని దళితులు ఆవేదన వ్యక్తం చేశారు. పెద్దోడికి ఒక న్యాయం పేదోడికి మరో న్యాయమా అంటూ దళితులు ప్రశ్నిస్తున్నారు. వెంటనే అక్రమ నిర్మాణ దారుల నిర్మాణాలపై చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని సంరక్షించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మంద ప్రకాష్, మాదాసి సదానందం, తడుగుల విజయ్, వేల్పుగొండ రాజు, ఆగారపు స్వామి, బాణాల శ్రీను, గణిపాక రవితే, మంద ప్రభాకర్, బాణాల రమేష్,గాదె ఇసాక్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ మండల నాయకుడికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే

*నల్లబెల్లి, మార్చి 19, ప్రభాతవార్త*



నల్లబెల్లి మండలం మేడిపల్లి గ్రామం బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కన్నెబోయిన రవి ఇటీవలే గుండె పోటుతో మరణించగా వారి దిశ దిన కర్మ కార్యక్రమానికి నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, క్లస్టర్ బాధ్యులు, గ్రామ పార్టీ అధ్యక్షులు మరియు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ అసమర్థ పాలనకు నిదర్శనం ఈ బడ్జెట్..!

**ఆరు గారంటీలను తుంగలో తొక్కి**
**కాంగ్రెస్ కార్యకర్తల జేబులు నింపే కుట్ర..**
**యువ వికాసంలో విద్యార్థులకు బదులు కాంగ్రెస్ కార్యకర్తలు..!**
**తెలంగాణ ప్రజలను నట్టేట ముంచిన బడ్జెట్..**
**జయశంకర్ భూపాలపల్లి జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన రెండో బడ్జెట్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్థ పాలనకు నిదర్శనమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి తీవ్రంగా విమర్శించారు. ఎన్నికల ముందు వంద రోజుల్లో అమలు చేస్తామన్న ఆరు గారంటీలను తుంగలో తొక్కి కాంగ్రెస్ కార్యకర్తల జేబులు నింపడానికి ప్రజాధనం దుర్వినియోగం చేయడానికి బడ్జెట్ లో కేటాయింపులు చేయడం సిగ్గు చేటన్నారు. వంద రోజుల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చిన ఆరు గారంటీలను 500 రోజులైనా అమలు చేయకపోగా అందులో పేర్కొన్న అంశాలను తప్పుదారి పట్టించే ప్రక్రియకు ప్రభుత్వం కుట్రలు చేస్తోందన్నారు. ఆరు గారంటీల్లో యువ వికాసం పేరుతో ప్రతి విద్యార్థికి రూ. 5 లక్షల విద్యాభరోసా కార్డు ఇస్తామని చెప్పి ఇప్పుడు యువ వికాసం పథకాన్ని కాంగ్రెస్ కార్యకర్తల జేబులు నింపే పథకంగా మార్చారన్నారు. అందులో భాగంగా బడ్జెట్ లో రూ. 6 వేల కోట్లు కేటాయించి వాటిని విద్యార్థులకు బదులు కాంగ్రెస్ కార్యకర్తలకు పప్పు, బెల్లంలా పంచిపెట్టాలని చూస్తున్నారని విమర్శించారు. రూ. 2 లక్షల 90 వేల కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టిన గత సంవత్సరంలోనే రూ. 70 వేల కోట్ల లోటుందని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే ప్రకటించి ఇప్పుడు రూ. 3 లక్షల 5 వేల కోట్లకు ఎలా పెంచారని, గత సంవత్సరంతో పోల్చితే ఇప్పుడు ఆదాయం ఎలా పెరిగిందని ఆయన ప్రశ్నించారు. కొత్తగా రూ. 500 కోట్ల పెట్టుబడి పెట్టడానికి కూడా తన ప్రభుత్వం వద్ద డబ్బులు లేవని బేల మాటలు మాట్లాడిన ముఖ్యమంత్రి ఆరు గారంటీలను అమలు చేయడం మానుకుని రూ. 6 వేల కోట్లు కార్యకర్తలకు పంచడానికి బడ్జెట్ కేటాయించడం ఎంతవరకు సమంజసమన్నారు. ఎవడబ్బ సొమ్మని కాంగ్రెస్ కార్యకర్తలకు పంచుతారని, తెలంగాణ అక్కాచెల్లెళ్లకు ప్రతినెలా ఇస్తా అన్న రూ. 2500 కు బడ్జెట్ లో కేటాయింపులు ఎందుకు చేపట్టలేదని ప్రశ్నించారు. పరిపాలన చేతకాక తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టను జాతీయ స్థాయిలో దిగజార్చిన రేవంత్ రెడ్డి ఇప్పటికైనా అబద్దాల పునాదుల మీద చేస్తున్న పరిపాలనకు ఫుల్ స్టాప్ పెట్టి వాస్తవంలోకి రావాలని కోరారు. అప్పు చేసి పప్పుకూడు రాష్ట్రనికి ముప్పని రేవంత్ రెడ్డి చెప్తే ఇక అతను అబద్దాలను మానేసి, అప్పులకు తావులేకుండా అసలు సిసలు బడ్జెట్ ప్రవేశ పెడతాడని ఆశించిన ప్రజలకు నిరాశయే ఎదురైందన్నారు. అంకెల గారడీతో ఆరు గారంటీలకు ఎగనామం పెట్టి, రైతులను, విద్యార్థులను, నిరుద్యోగులను, ఆటో డ్రైవర్లను, గిగ్ వర్కర్లను, మహిళలను, ఉద్యోగులను సబ్బండ వర్గాలను నిండా ముంచిన బడ్జెట్ అని వారు విమర్శించారు.



# పదవ తరగతి పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

ఈ నెల 21వ తేదీ నుండి ప్రారంభం కాను1న0వ తరగతి పరీక్షలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. జిల్లాలో ఈసారి నూరు శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా బోధన సాగిందని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధనకై విద్యార్థులకు పునశ్చరణ తరగతులు, రెండుసార్లు ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహించామని అన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించామని, ఫలితాలు తప్పక ఆశాజనకంగా ఉంటాయని పేర్కొన్నారు. 10వ తరగతి వార్షిక పరీక్షల నేపథ్యంలో ఏర్పాట్లుపై ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఉత్తమ ఫలితాలు సాధనకు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉదయం, సాయంత్రం రెండు గంటల పాటు అదనంగా ప్రత్యేక తరగతులు నిర్వహించి సన్నద్ధం చేశామని తెలిపారు. గతేడాది వార్షిక ఫలితాల్లో 93 శాతం ఉత్తీర్ణతతో, రాష్ట్రంలో 16వ స్థానంలో నిలిచిందని తెలిపారు. ఈ సంవత్సరం ఉత్తమ ఫలితాలు సాధన లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో వసతుల కల్పనతో పాటు ప్రతి పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని తెలిపారు. వేసవి దృష్ట్యా చల్లని తాగునీటిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. సీఎస్ సమక్షంలో సిసి కెమెరాల పర్యవేక్షణలో ప్రశ్నపత్రాలను తెరవనున్నారని తెలిపారు. ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహించడంతో పాటు విద్యార్థులకు ఓఎంఆర్ షీట్స్ పై అవగాహన కల్పించామని తెలిపారు. పరీక్ష ముగిసిన తదుపరి సమాధాన పత్రాలకు పకడ్బందీగా సీల్ వేసేలా జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు. విద్యార్థులు హాల్ టికెట్లునేరుగా వెబ్సైట్ నుంచి డౌన్ చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని తెలిపారు. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయు విధంగా యనున్నారు. ప్రతి కేంద్రంలో అత్యవసర వైద్య ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. వేసవి దృష్ట్యా ఓ అర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచడంతో పాటు మొబైల్ అత్యవసర వాహనాలు అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. విద్యార్థులను ఉదయం 9 గంటల నుండి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తామని తెలిపారు. సిఎస్ లు, డిపార్ట్మెంట్ అధికారులు ఉదయం 8 గంటలకు పోలీస్ స్టేషన్ నుండి ప్రశ్న పత్రాలను తీసుకుని పరీక్షా కేంద్రాలకు పోలీస్ బందోబస్తు మధ్య క్లోజ్డ్ వాహనంలో తరలించాలని ఆదేశించారు. మొత్తం 3449 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నట్లు తెలిపారు. పరీక్షలు నిర్వహణకు 12 జోన్స్ గా విభజించామని, 20 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 20 మంది డిపార్ట్మెంటల్ అధికారులు, సి కేంద్రాలకు ముగ్గురు కస్టోడీయన్స్, రెండు రూట్లు గా విభజించి ఇద్దరు రూటు అధికారులను, రెండు ఫ్లైయింగ్ స్క్వాడ్స్, రెండు సిట్టింగ్ స్క్వాడ్స్, 230 మంది ఇన్విజిలేటర్లును నియమించినట్లు ఆయన తెలిపారు.



# ఉత్తమ ఫలితాలు భవిష్యత్తును సాధిస్తుంది

*భూపాలపల్లి రూరల్, మార్చి 19 , ప్రభాతవార్త:*

విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని డిఈఓ రాజేందర్, పౌర సంబంధాల అధికారి శ్రీనివాస్ తెలిపారు. గొల్ల బుద్ధారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ విద్యార్థులు కృషి పట్టుదలతో ముందుకు సాగితే భవిష్యత్తును సాధించగలరని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సంతకం చేసిన అందరూ చదవాలి.. అందరూ ఎదగాలి అనే ప్రేరణ కరపత్రాన్ని విద్యార్థులకు



ఫోన్ చేశారు వారి చదువుకు తోడ్పడేలా పరీక్షా ప్యాడు పెన్నులు కూడా పంపిణీ చేశారు అనంతరం కలెక్టర్ ఎస్ఎస్సి విద్యార్థులకు వ్రాసిన అందరూ చదవాలి అందరి ఎదగాలి సందేశాన్ని విద్యార్థిని విద్యార్థులకు వినిపించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి, ప్లానింగ్ కోఆర్డినేటర్ రాజ్ గోపాల్, ఉపాధ్యాయులు పాఠశాల కమిటీ చైర్మన్ సునీత, గ్రామస్తులు లక్ష్మీ మ్మనారాయణ తిరుపతిరెడ్డి విద్యార్థులు తల్లిదండ్రులు డిఎన్టిపిఎస్ ప్రధాన ఉపాధ్యాయులు సుహాసిని తదితరులు పాల్గొన్నారు..

జయశంకర్ వార్త

## నైన్ పాక ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

*చిట్యాల, మార్చి 19 ప్రభాతవార్త :*




మండలం లోని నైన్ పాక ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి , పాఠ్యాంశాలను బోధించారు. ప్రధానోపాధ్యాయురాలుగా మహమ్మద్ సన వ్యవహరించగా, ఎంఈఓ గా రేపాల శ్రేయసిని వ్యవహరించారు. ఉపాధ్యాయులుగా సాత్వి క్, తనుశ్రీ, అను శ్రీ, హర్షవర్ధ న్, శ్రీ తేజ, యువీన, చైత్ర, శార్వా ణి , సోను, నిహారిక, వైష్ణవి, జనని, లతో పాటు మరో 10 మంది విద్యార్థు లు ఉపాధ్యాయులుగా వ్యవహరించి ఆకట్టుకున్నారు. పరిశీలకులుగా ఎంపీపీ ఎస్ కొత్తపల్లి ప్రధానోపాధ్యాయుడు బి నాగరాజు వ్యవహరించారు. విద్యార్థినీ విద్యార్థులు వివిధ రకాల దుస్తులలో పాఠశాలకు రావడంతో పాఠశాల ఆవరణ అంతా పండగ వాతావరణం సంతరించుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ పూడెపాక రఘుపతి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఊర్మిళ, ప్రధానోపాధ్యాయుడు పాము కుంట్ల తిరుపత య్య లు హాజరై మాట్లాడారు. నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్ణయించబడుతుంద ని తెలిపా రు. క్రమశిక్షణతో చది వి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. అనంత ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థు లు తమ అనుభవాలను వివరించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్యాంసుందర్, ఇ క్రముద్దీన్, సదానంద ం, అనిల్ గవాస్కర్, హసీనా, రాజేష్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ కైరునిస్సా విద్యార్థులు పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ పరీక్ష చట్టరీత్యా నేరం

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

లింగ నిర్ధారణ పరీక్ష చట్టరీత్యా నేరమని పరీక్ష చేయించిన వారు, చేసిన వారు,ప్రోత్సహించిన వారు,శిక్షార్హులు అవుతారని జయశంకర్ భూపాలపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలోని వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన జిల్లా అడ్వైజరీ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు,జిల్లాలో ప్రస్తుతం 14 స్కానింగ్ సెంటర్లు ఉన్నాయని ఇందులో ఐదు ప్రభుత్వాధీనంలో 9 ప్రైవేట్ సెంటర్లో పనిచేస్తున్నాయని తెలిపారు లింగ నిర్ధారణ పరీక్షల నిరోధంపై దృష్టి పెట్టాలన్నారు. పరీక్షలు చేయకూడదని లింగ నిద్దరణ పరీక్ష నిషేధ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు అలా చేసిన చేయించి ప్రోత్సహించిన వారికి మూడేళ్ల జైలు శిక్షతోపాటు రూపాయలు 50 వేల జరిమానా విధిస్తారని ఆచరించారు ఎవరైనా లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే 944 0 586 98 2 నంబరుకు సమాచారం అందించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ కవిత గైనకాలజిస్టు, డాక్టర్ సురేందర్ పీడియాట్రిషన్, సోషల్ వర్కర్లు, డెమో శ్రీదేవి మొదలగు వారు పాల్గొన్నారు.



# చెరువులు, కుంటల మరామత్తులకై నిధులు మంజూరు చేయాలి

**-ప్రిన్సిపల్ సెక్రటరికి వినతి అందజేసిన ఎమ్మెల్యే మురళినాయక్**

*మహబూబాబాద్ బ్యూరో,మార్చి19,ప్రభాతవార్త:* గత సీజన్‌లో కురిసిన భారీ వర్షాలకు మహబూబాబాద్ నియోజకవర్గంలోని వి.ఎస్ లక్ష్మీపురం, అయోధ్య, రావిరాల, రాజులకొత్తపల్లి తదితర గ్రామాల్లో చెరువులు, కుంటలు, చెక్‌డ్యాంలు ధ్వంసం అయ్యాయని వాటి మరామత్తులకు నిధులు మంజూరు చేయాలని



మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కోరారు. బుధవారం నీటిపారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి సీనియర్ ఐఏఎస్ అధికారి రాహుల్ బుజ్జను హైద్రాబాద్‌లో కలిసి సంబందిత వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో కురిసిన అతిభారీ వర్షాలకు భారీ నష్టం వాటిల్లిందని వాటి పునర్నిర్మాణం కోసం సుమారు 5.40కోట్ల నిధులను మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. స్పందించిన వారు వారం రోజుల్లో మంజూరు చేస్తామని హామి ఇచ్చినట్లు తెలిపారు.

## మహబూబాబాద్ వార్త



## టి.బి నియంత్రణ దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

**-డియంహెచ్‌వో డాక్టర్ మురళిధర్**

*మహబూబాబాద్ టౌన్,మార్చి19,ప్రభాతవార్త:*



ఈ నెల 24న జరిగే టి.బి నియంత్రణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళిధర్ అన్నారు. బుధవారం జిల్లా వైద్యశాఖ కార్యాలయంలో సంబందిత పోస్టర్‌లను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ టిబి వ్యాది సోకిన వారు క్రమం తప్పకుండా మందులు వాడితే పూర్తిగా నయం అవుతుందని అన్నారు. క్షేత్రస్థాయిలో ఆరోగ్యశాఖ సిబ్బంది ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. జిల్లా టి.బి ప్రొగ్రాం ఆఫిసర్ డాక్టర్ విజయ్‌కుమార్, డాక్టర్ శ్రావణ్, జిల్లా డిప్యూటి మాస్‌మీడియా అధికారి కొప్పు ప్రసాద్, ఆరోగ్య విద్యాబోధకులు కె.వి రాజు, టి.బి ప్రొగ్రాం మేనేజర్ నీలిమ శ్వేత, కోఆర్డినేటర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## వందశాతం ఫలితాలు సాదించాలి

*మరిపెడ,మార్చి19,ప్రభాతవార్త:*



త్వరలో జరుగబోయే పదొవతరగతి పరీక్షల్లో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాదించాలని మహబూబాబాద్ జిల్లా యోజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు జర్పుల విజయనాయక్ కోరారు. బుధవారం మండలంలోని వీరారం గ్రామం జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాలలో పదోవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదొవతరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాదించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అదిరోహించాలన్నారు. తల్లిదండ్రుల కష్టం వృదాకాకుండా సమయపాలన పాటిస్తూ చదువుపై దృష్టి సారించాలన్నారు. చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందన్నారు. ప్రధానోపాధ్యాయులు లక్ష్మి నిర్మల, ఉపాధ్యాయ బృందం మధు, వెంకట్, అనిల్‌కుమార్, వెంకన్న, పంచాయతీ కార్యదర్శి రమేష్‌నాయక్, కాంగ్రెస్ నాయకులు బుర్ర యాదగిరి, బావ్‌సింగ్, గోపి, రవి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్‌రెడ్డి

*బయ్యారం,మార్చి19,ప్రభాతవార్త:*



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నాయిని శ్రీనివాస్‌రెడ్డికి నియామకపత్రాన్ని రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్, అడ్వకెట్ ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ రజినికాంత్‌లు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నాయిని శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ మలిదశ ఉద్యమంలో ముఖ్యంగా 2007 నుండి 2014 వరకు జరిగిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం అలుపెరుగని పోరాటం చేసిన నాకు ఈ అవకాశం ఇచ్చినందున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఉప్పలపాడు పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు,గ్లాసుల వితరణ

*బయ్యారం,మార్చి19,ప్రభాతవార్త:*



బయ్యారం మండలంలోని ఉప్పలపాడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం వార్షికోత్సవం, పదొవ తరగతి వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గార్లమండలం రామాపురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండా హన్మంతు ఉప్పలపాడు పాఠశాలలో 60మంది విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం చేయడానికి రూ.10వేల విలువైన ప్లేట్లు, గ్లాసులు వారి మాతృమూర్తి కొండా ముత్తమ్మ జ్ఞాపకార్థంగా అందజేశారు. అదేవిధంగా ఉప్పల శ్రీనివాస్, కత్తి రమేష్‌లు పాఠశాలలోని 9,10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేశారు. వీరితో పాటు బానోత్ థావు, గోపు శ్రీనివాస్ పదొవ తరగతి విద్యార్థులకు పౌష్టికాహారం అందించడానికి ఆర్థికసాయం చేశారు. అనంతరం ఆర్థికసాయం చేసిన వారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొమిరె ఉప్పలయ్య, శ్రీనివాసాచారి, గాడిపల్లి శ్రీను, రత్తు, అలీ, శ్రీనివాస్, జ్యోతి, బాబులాల్ తదితరులు పాల్గొన్నారు.

## 108లో ప్రసవించిన మహిళ

*బయ్యారం,మార్చి19,ప్రభాతవార్త:*



నేటి కాలంలో సాధారణ ప్రసవాలు అరుదుగా ఉంటున్న నేపథ్యంలో మార్గమద్యలో సహాజ ప్రసవం జరగడం గ్రామస్థులను ఆనందానికి గురిచేసింది. మారుతున్న ఆహారపు అలవాట్లు, జీవనశైలిలో మార్పుల కారణంగా సాధారణ ప్రసవాల సంఖ్య గణనీయంగా తగ్గుముఖం పట్టింది. ఈ క్రమంలో బుధవారం కంబాలపల్లి కొత్తూరు గ్రామానికి చెందిన ఎం.సింధుజ పురిటినొప్పులు రావడంతో 108వాహనానికి కాల్ చేశారు. వెంటనే స్పందించిన సిబ్బంది బాధితురాలిని వాహనంలో ఎక్కించుకొని వెళ్తుండగా మార్గమద్యలో నొప్పులు రావడంతో 108 వాహనంలోనే నార్మల్ డెలివరీ చేశారు. డిలివరి అనంతరం బాలింతను గంధంపల్లి పిహెచ్‌సిలో అడ్మిట్ చేశారు. ఈ సందర్భంగా ఈఎమ్ టి.నవీన్, పైలట్ రాంబాబులను పలువురు అభినందించారు.

## ఘనంగా సైన్స్ ఫెయిర్ నిర్వహణ

*మరిపెడ,మార్చి19,ప్రభాతవార్త:*



మరిపెడ మున్సిపాలిటి కేంద్రంలో బుధవారం సెయింట్ అగస్టీన్ హైస్కూల్లో ఘనంగా సైన్స్‌ఫెయిర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఈవో అనితాదేవి హాజరై సైన్స్‌ఫెయిర్‌ను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ సైన్స్‌ఫెయిర వల్ల పిల్లల మానసిక పరివర్తన అభివృద్ధి చెందుతుందన్నారు. వేగంగా ప్రపంచ దేశాల అభివృద్ధిని తెలుసుకోవడానికి పిల్లలకు ఇలాంటి వేధికలు చాలా అవసరం అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మహాశాత్రవేత్తలు కనుగొనబడే ప్రతి విషయాన్ని విద్యార్థులు సైన్స్‌ఫెయిర్ ద్వారా తమ ఆలోచన పరిధిని పెంపొందించుకోవడానికి దొహదపడుతుందన్నారు. పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు అందరి మెదళ్లకు పదునుపెట్టి తమ సామర్థ్యాన్ని మంచి సైన్స్‌ఫెయిర్‌లో తమ కళానైపుణ్యంతో చాలా రకాలైన వస్తువులను తయారుచేడయమే కాకుండా నిర్మాణాత్మకంగా తెలియజేయడంలో సఫలం అయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్, అంథోని, పరిష్, సిస్టర్ షీనా టామ్ మేనేజర్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహాజన సంఘం జిల్లా అధ్యక్షునిగా చింత వెంకన్న

*మరిపెడ,మార్చి19,ప్రభాతవార్త:*



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల పూలే మహాజన సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మంతూరి ఆంజనేయులు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సుద్దాల శ్రీనివాస్‌లు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షునిగా చింత వెంకన్నను నియమిస్తూ బుధవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకు ఈ అవకాశం ఇచ్చిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. మహానీయుల ఆలోచనా విధానంతో మహబూబాబాద్ జిల్లాలోని ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీ వర్గాలను కలుపుకొని ప్రజాసమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తానన్నారు.

## విద్యార్థులను పీజుల పేరుతో ఒత్తిడి చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

*మహబూబాబాద్ అగ్రికల్చర్,మార్చి19,ప్రభాతవార్త:*



ఫీజుల పేరుతో పదొవతరగతి విద్యార్థులకు హాల్‌టికెట్‌లు ఇవ్వకుండా ఒత్తిడికి గురిచేస్తున్న పాఠశాలలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర నాయకుడు శాంతికుమార్ డిమాండ్ చేశారు. బుధవారం సంబందిత వినతిపత్రాన్ని జిల్లా విద్యాశాఖ అధికారికి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఫీజులు కడితేనే హాల్‌టికెట్‌లు ఇస్తామని, కట్టకపోతే మీరు పాస్ అవ్వలేరని విద్యార్థులను భయబ్రాంతులకు గురిచేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఫీజు నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టి వెనుకబడిన విద్యార్థులకు ప్రతి ప్రైవేట్ పాఠశాలలో 25శాతం ఉచిత విద్యను అందించని పాఠశాలలపై విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయని ప్రైవేట్ పాఠశాలల గుర్తింపు రద్దుచేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఆయన వెంట సాయికుమార్, సూర్యప్రకాష్‌లు ఉన్నారు.

## రాజీవ్‌యువ వికాస పథకాన్ని రేషన్‌కార్డులతో ముడిపెట్టవద్దు

*గార్ల, మార్చి19 ప్రభాతవార్త:*

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రకాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువవికాసం పథకాన్ని రేషన్‌కార్డులతో ముడిపెట్టి నిరుద్యోగ యువతను ఆందోళనకు గురిచేయరాదని సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న బుధవారం ఒక పత్రికా ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో గత10 సంవత్సరాలు అధికారంలో ఉన్న టిఆర్‌ఎస్ ప్రభుత్వం అర్హులైన లబ్దిదారులకు రేషన్‌కార్డులు మంజూరు చేస్తామని నమ్మించి మోసంచేశారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టి ప్రభుత్వం ఏర్పాటు చేసి సంవత్సరాల కాలం పూర్తిచేసుకున్నా నేటికి రేషన్‌కార్డులు అందిస్తామని నమ్మబలుకుతూ జారిచేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. అర్హులైన లబ్దిదారులకు రేషన్‌కార్డులు అందక ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరం అవుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రేషన్‌కార్డులతో సంబంధం లేకుండా ధరఖాస్తులను స్వీకరించాలని లేని ఎడలా పార్టి ఆద్వర్యంలో నిరుద్యోగ యువతతో పెద్దఎత్తున ఆందోళన చేస్తామన్నారు.

# కాంగ్రెస్‌తోనే బడుగు,బలహీన వర్గాలకు న్యాయం

**సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం**

*తొర్రూరు,మార్చి 19,ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీతోనే బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్యా నాయక్ అన్నారు.బుధవారం పట్టణ పార్టీ కాంగ్రెస్ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ ఆధ్వర్యంలో తెలంగాణ అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్,ఎస్సీ వర్గీకరణ బిల్లులను ఆమోదించి,రాష్ట్రంలో నిరుద్యోగ యువతి యువకులకు శిక్షణ ఇచ్చి ఆర్థికంగా రుణ సుదపాయం కల్పించి వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి రాజీవ్ యువవికాస్ పథకం తెచ్చినందుకు హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క,బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్,పాలకుర్తి ఎమెమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నియోజవర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.అనంతరం జాటోత్



హమ్యానాయక్ మాట్లాడుతూ సామాజిక న్యాయాన్ని కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేస్తుందన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కే దక్కిందన్నారు.పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డిల సమకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ పార్టీ అధ్యక్షుడు మేకల కుమార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి పెదగాని సోమయ్య,మాజీ మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్‌లు మంగళపల్లి రామచంద్రయ్య,జీనుగా సురేందర్ రెడ్డి,మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షురాలు పింగిలి ఉష,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మహేష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు గంజి దేవేందర్ రెడ్డి, తాళ్లపల్లి బిక్షం గౌడ్,బచ్చలి లక్ష్మణ్,వెంకన్న యాదవ్, దొంగరి శంకర్,వెన్నెం సోమిరెడ్డి, ఇమ్మడి శ్రీనివాస్,ముదసాని సురేష్,గూడెల్లి రామచంద్రయ్య, వెంకట్ రెడ్డి, నాగిరెడ్డి, జలీల్,అరవింద్,వెలుగు మహేశ్వరి, సహదేవ్, మోకాటి వెంకన్న,రమేష్ నాయక్,మేఘ్యా నాయక్, శ్రీనివాస్ గౌడ్, దీకొండ మధు,రోహిన్ కుమార్, అమల ,హేమంత్, దేవుడు, చంటి, ఉపేంద్ర,ఎన్.మధు,సురేందర్,గోపి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

*నెల్లికుదురు,మార్చి 19, ప్రభాతవార్త*



ఇటీవల తెలంగాణ రాష్ట్రప్రభుత్వం తరుపున అసెంబ్లీలో బిసిలకు 42% రిజర్వేషన్ బిల్లును ఆమోదిస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టిన బిల్లును స్వాగతిస్తూ మండలం కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో బిసి మండల సంఘం ఆధ్వర్యంలో సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా బిసి సంఘం మండల అద్యక్షులు వరిపెల్లి ఉప్పలయ్య మాట్లాడుతూ... బిసిలకు 42% బిల్లుతో విద్య,ఉద్యోగ నియమాకాల్లో ప్రయోజనం చేకూరనుందన్నారు.బిసిల బిల్లుకోసం సిఎం రేవంత్‌రెడ్డి కేంద్రప్రభుత్వ ఆమోదానికి లేఖ రాయడంతో పాటు తెలంగాణ రాష్ట్ర అఖిలపక్షంతో ప్రధానిని కలిసి విన్నవిస్తామని,కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో 42% బిసి బిల్లు సాధించే వరకు విశ్రమించేది లేదన్న సిఎం రేవంత్‌రెడ్డికి,బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు బిసిల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు.బిసి రాజ్యాదికార సమితీ జిల్లా ఉపాద్యక్షులు కె మౌనేందర్,మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వరిపెల్లి పూర్ణచందర్,నెల్లికుదురు కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు రత్నపురం యాకయ్య,ఉపాద్యక్షులు ఎ కోంరెల్లీ,బిసి సంఘం మండల నాయకులు వేముల సంపత్,మామిడాల లోకేష్,యాకన్న,ఓబిసి మండల అద్యక్షులు ఎ నర్సయ్య,మల్లయ్య,వెంకన్న,ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ యువసేన ఆద్వర్యంలో ఇఫ్తార్‌విందు

*గార్ల, మార్చి19 ప్రభాతవార్త:*

పవిత్రరంజాన్ మాసం సందర్భంగా ఉపవాస దీక్షలలో ఉన్న ముస్లీం సహోదరులకు బుధవారం గణేష్ యువసేన కమిటి ఆద్వర్యంలో మండల కేంద్రంలోని వర్తకసంఘ భవన్‌లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా గణేష్‌యువసేన కమిటి మాట్లాడుతు గతసంవత్సరం మండల కేంద్రంలో వినాయక నిమజ్జన కార్యక్రమంలో భాగంగా శోభయాత్రలో ముస్లీయువత కులాలకు అతీతంగా ఫ్రెండ్స్ యూత్ ఆద్వర్యంలో మజ్జిగ, మినరల్‌వాటర్ సరఫరా చేయడం జరిగిందని, అదేస్పూర్తితో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లీసహోదురలకు ఇఫ్తార్‌విందు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బిన్నత్వంలో ఏకత్వంగా కలిసి మెలిసి ఉండాలని, ముస్లింసహోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

తెలిపారు. ఈకార్యక్రమంలో గణేష్‌యువ సేనకమిటి సభ్యులు కమల్‌కుమార్ అగ్రవాల్, కాలా విశాల్‌జైన్, పతంగిప్రవీణ్, కొదుమూరి రాకేష్, కట్టారమేష్, కందునూరి మనోజ్‌కుమార్, ఉపేందర్‌రెడ్డి, కత్తికోటేష్, ముస్లీం పెద్దలు, ఫ్రెండ్స్ యూత్ సభ్యులు, తదితరులున్నారు.

## విద్యార్థులకు పరీక్షప్యాడ్సులు అందచేత : వేం నరేందర్‌రెడ్డి ట్రస్టు

*నెల్లికుదురు,మార్చి 19,ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో వేం నరేందర్‌రెడ్డి ట్రస్టు ఆధ్వర్యంలో పాఠశాల ఎచ్‌ఎం నరేందర్ అద్యక్షతన,ముఖ్య అతిథిగా విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదెళ్ళ యాదవరెడ్డి స్ధానిక ఎంఈఓ రాందాసు చేతుల మీదుగా బుధవారం వార్షిక పరీక్షలు రాయబోతున్న 10వ తరగతి విద్యార్థులకు పరీక్షప్యాడ్సులు,పెన్నులను అందచేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్‌గౌడ్,మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ పార్టీ నెల్లికుదురు గ్రామశాఖ అధ్యక్షులు రత్నపురం యాకయ్య,బక్కిరెడ్డి,కిషన్‌నాయక్,తోట యాకన్న,పెరుమాండ్ల జగన్‌లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## కంటిచూపుతో బాధపడుతున్న బాలికలకు కంటిఅద్దాలు పంపిణి

*గార్ల, మార్చి19 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని కస్తూరిబాగాంధి బాలికల పాఠశాలలో కంటిచూపుతో బాధపడుతున్న బాలికలకు సంబందిత కంటిఅద్దాలు పంపిణి చేశారు. మండల ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్ ఆద్వర్యంలో బుధవారం పాఠశాలలో ప్రత్యేక కంటి శిభిరం ఏర్పాటు చేసి పరీక్షలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు పాఠశాలలో బాలికలకు ప్రత్యేక కంటి పరీక్షలు చేయడం జరిగిందని, అందులో 21మంది కంటిచూపుతో బాధపడుతున్న బాలికలను గుర్తించడం జరిగిందని అన్నారు. వీరికి కంటిఅద్దాలు అందించడం జరిగిందని, తీవ్రకంటి సమస్యతో బాధపడుతున్న ముగ్గురు బాలికలను గుర్తించి వారిని సరోజినిదేవి కంటి ఆసుపత్రికి పంపడం జరిగిందన్నారు. తినే ఆహారంలో ఆకుకూరలు ఎక్కువ పాలల్లో ఉండే విధంగా చూసుకోవాలని, క్యారట్ వంటి పోషక విలువలున్న ఆహారాన్ని ఎక్కువ తీసుకోవాలని దీంతో కంటి సమస్యలను దూరం చేసుకోవచ్చని ఆయన సూచించారు. ఆర్‌బిఎస్‌కె వైద్యులు డాక్టర్ సాయిలక్ష్మి, పాఠశాల ప్రత్యేక అధికారిణి ఉషారాణి, డాక్టర్ కోట్యానాయక్, సిబ్బంది తారా, సుందర్‌లాల్, లెనిన్, బాలికలు, తదితరులున్నారు.

# తొర్రూరు వార్త

## ఎస్సీ వర్గీకరణ బిల్లు రాజ్యాంగ విరుద్ధం

*తొర్రూరు,మర్చి 19,ప్రభాతవార్త*



ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టడం రాజ్యాంగానికి విరుద్ధమని మాల మహానాడు జాతీయ కార్యదర్శి అశోద భాస్కర్ అన్నారు.బుధవారం పట్టణ కేంద్రలో మాల మహానాడు సమావేశం నిర్వహించారు.జిల్లా అధ్యక్షుడు చిట్టిమల్ల మహేష్‌తో కలిసి యశోద భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ కాకుండా దళితుల రిజర్వేషన్లు పెంచే దిశగా కృషి చేయాలని కోరారు.శాసనసభలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ దళిత జాతిని విచ్ఛిన్నం చేసే కుట్రలో భాగంగా మనువాదుల మెప్పుకోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ విధంగా నిర్ణయం తీసుకోవడం మంచిది కాదని హెచ్చరించారు.దళిత జాతి రిజర్వేషన్లను పెంచేందుకు జాతీయ మాల మహానాడు ముందుండి జాతీయ మాల మహానాడు ముందుండి పోరాటం చేస్తుందని,దళిత జాతి బిడ్డలందరు పాల్గొనాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏకసభ్య కమిషన్ వేసి దళితుల సంఖ్యను తక్కువ చూపించి రిజర్వేషన్ తగ్గించడానికి కుట్రలు పన్నుతున్నారని,తక్షణమే వర్గీకరణ బిల్లును రద్దు చేయాలని కేంద్ర,రాష్ట్ర వర్గీకరణ బిల్లును రద్దు చేయాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.దళితుల మధ్య చిచ్చు పెట్టడంలో బాగంగానే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టారని దుయ్యబట్టారు.మాలలంతా ఒక్కటే రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా ప్రచార కార్యదర్శి చదల యాకాంతం,డివిజన్ అధ్యక్షులు గొడిశాల నవీన్, యువజన నాయకులు యనమల రాకేష్,మండల అధ్యక్షులు అనపర్తి నగేష్,పట్టణ అధ్యక్షులు గార అనిల్,ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగాల్ని విస్మరించిన కాంగ్రెస్

*తొర్రూరు,మార్చి 19,ప్రభాతవార్త*



2025,26 ఆర్థిక సంవత్సరానికి తెలంగాణ రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన బడ్జెట్లో వ్యవసాయ సంక్షేమ రంగాలను పూర్తి గా విస్మరించిందని బి ఆర్ ఎస్ నేత మాజీ జెడ్పిటిసి మంగళంపల్లి శ్రీనివాస్ అన్నారు.బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బడుగులకు సామాన్యులకు, దళితులకు,ఆదివాసి గరిజనులకు, మహిళలకు నిరుద్యోగ యువతకు ఆశించిన రీతిలో సంక్షేమ పథకాలకు రాయితీల గురించి పేర్కొలేదని సాంకేతిక విద్యా,వైద్యం రంగాన్ని విస్మరించింది,గత సంవత్సరం బడ్జెట్లో కేటాయించిన విధంగా ఖర్చు పెట్టకుండా పేదలకు అన్యాయం చేసిందని స్కిల్ డెవలప్మెంట్ గాని ఇతర వృత్తి నైపుణ్యత కార్యక్రమాల్ని అభివృద్ధి పరుస్తామని గొప్పలుచెప్పుతున్న ప్రభుత్వం బడ్జెట్లో ఆశాజకమైన కేటాయింపులు చేయకపోవడం దురదృష్టకరం అన్నారు. కుల వృత్తులపై ఆధారపడిన దళితులు,గొల్ల కురుమలు, ముదిరాజులు గంగ పుత్రులు,గౌడ కార్మికులకు చేనేత వృత్తిదారులకు బీడీ కార్మికులకు చేనేత వృత్తిదారులకు బీడీ కార్మికులకు అనేక మందికి బడ్జెట్ కేటాయింపులో అన్యాయం జరిగిందని కేవలం ఇది పూర్తిగా పేదలను విస్మరిచింన బడ్జెట్ గా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చిన్న భారీ నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణాలు పూర్తి చేయుటకు కావలసిన బడ్జెట్ అసంపూర్తిగా ఉందని విమర్శించారు.

## మరిపెడ అంగడి పాట 26.2లక్షలు

**-మున్సిపల్ కమిషనర్ కంచర్ల నరేష్‌రెడ్డి**

*మరిపెడ,మార్చి19,ప్రభాతవార్త:*

మరిపెడ మున్సిపాలిటి వారంతపు సంత అంగడివేలం పాట 2025-26కు గాను 26.2లక్షలకు బహిరంగ వేలంపాటలో బానోత్ కిషన్ దక్కించుకున్నట్లు మరిపెడ మున్సిపల్ కమిషనర్ కంచర్ల నరేష్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరిపెడ మున్సిపాలిటి నియమ నిబందలనకు అనుగుణంగా రుసుములు వసూలు చేయాలన్నారు. వ్యాపారుల వద్ద అధిక ధర వసూలు చేస్తే సహించేది లేదన్నారు. ప్రభుత్వం నిర్ధేశించిన గడువు ప్రకారం డబ్బులు చెల్లించాలన్నారు. వ్యాపారుల సౌకర్యార్థం అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ వేలంపాటలో మున్సిపల్ ప్రజలు, హెల్త్ ఇన్‌స్పెక్టర్ వీరన్న, సిబ్బంది మాధవి తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 21 నుండి ఎస్ఎస్‌సి వార్షిక పరీక్షల సందడి మొదలు

## గూడూరులో ఎస్ఎస్‌సి పరీక్షాకేంద్రాలు మూడు
## 14 పాఠశాలల నుండి 510 మంది విద్యార్థులు

*గూడూరు, మార్చి 19, ప్రభాతవార్త*

ఈనెల 21 నుండి ఎస్ఎస్‌సి వార్షిక పరీక్షల సందడి మొదలు కానుంది. ఇప్పటికే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు జరుగుతుండగా అవి ఈనెల 20తో ముగియనున్నాయి. మండలంలోని నాలుగు కళాశాలలకు చెందిన ఇంటర్ విద్యార్థులు స్థానిక జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో ఈనెల 5 నుండి పరీక్షలు రాస్తున్నారు. ఇంటర్మీడియట్ పరీక్షలు ముగిసిన తెల్లవారి నుండే ఎస్ఎస్‌సి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. మండలంలోని వివిధ యాజమాన్యాల కింద నడుస్తున్న 14 ఉన్నత పాఠశాలలకు చెందిన 510 మంది విద్యార్థులు ఈ సంవత్సరం ఎస్ఎస్‌సి వార్షిక పరీక్షలకు హాజరు కానున్నారు. ఇందుకొరకు మండల కేంద్రంలో మూడు పరీక్షా కేంద్రాలు నిర్వహించనున్నారు. గూడూరులోని బాలుర ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, చంద్రగూడెం ప్రాంతంలోని గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలు పరీక్షా కేంద్రాలుగా కొనసాగనున్నాయి. ఈ మూడు పాఠశాలలకు చెందిన ఎస్ఎస్‌సి విద్యార్థులతో పాటు తీగలవేణి, అయోధ్యాపురం, మచ్చర్ల, పొనుగోడు జెడ్పీ ఉన్నత పాఠశాలలు, దామరవంచ గిరిజన గురుకులం, బ్రాహ్మణపల్లి కెజిబివి, మర్రిమిట్ట ఎంజెపి పాఠశాల, గూడూరు, సీతానాగారం, మట్టెవాడ గిరిజన ఆశ్రమోన్నత పాఠశాలలు, స్థానిక అరవింద విద్యాలయంతో కలిసి మొత్తం 14 విద్యాలయాల నుండి 510 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. ఇందులో 244 మంది బాలురు కాగా 266 మంది బాలికలు ఉన్నట్లు అధికారుల ద్వారా తెలిసింది. పరీక్షా కేంద్రాలుగా గుర్తించిన మూడు పాఠశాలల్లో నెలకొని ఉన్న వసతి సౌకర్యాలను ఇప్పటికే స్థానిక రెవెన్యూ అధికారులు పరిశీలించారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని పరీక్షా కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. గ్రామపంచాయతి ఆధ్వర్యంలో పారిశుద్య పనులు చేపడుతున్నారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో ముందు జాగ్రత్త చర్యగా పోలీసులు 163 సెక్షన్ అమలు చేయనున్నారు. ఇదిలా ఉండగా పరీక్షా కేంద్రాల్లో ఇన్విజిలేటర్లుగా విధులు నిర్వహించనున్న వారి తుది జాబితా కూడా బుధవారం నాటికి పూర్తి చేసినట్లు తెలిసింది. గూడూరు బాలుర ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో సిఎస్‌గా పిజి హెచ్ఎం కె శ్రీనివాస్, డిఓగా జుంకీలాల్, బాలికల ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో సిఎస్‌గా ఆ పాఠశాల హెచ్ఎం సుజాత, డిఓగా వి సాంబయ్య, చంద్రుగూడెం గిరిజన బాలికల ఎహెచ్ఎస్ పరీక్షా కేంద్రంలో సిఎస్‌గా పి వీరస్వామి, డిఓగా బి భద్రులాల్‌లను అధికారులు నియమించినట్లు తెలిసింది.



## క్రమశిక్షణతోనే ఉన్నత శిఖరాలు చేరుతారు

*కేసముద్రం, మార్చి 19, ప్రభాతవార్త*

క్రమశిక్షణతో విద్యనభ్యసించి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినప్పుడే ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని కేసముద్రం ఎమ్మీఓ కాలేరు యాదగిరి అన్నారు. మండలంలోని పెనుగొండ ఉన్నత పాఠశాలలో బుధవారం ఎస్ఎస్‌సి విద్యార్థులకు ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి పాఠశాల విద్యార్థికి ఎస్ఎస్‌సి విద్య మరచిపోలేనిదన్నారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులకు వార్షిక పరీక్షలకు హాజరు కాబోతున్న ఎస్ఎస్‌సి విద్యార్థులకు దిశానిర్ధేశం చేసారు. ఈ సందర్భంగా ఎస్ఎస్‌సి విద్యార్థులకు కేసముద్రం లయన్స్‌క్లబ్ వారి ఆధ్వర్యంలో పరీక్షా సమాగ్రిని అందజేసారు. వీడ్కోలు సమావేశంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలో పాఠశాల ఇంచార్జి హెచ్ఎం అంజయ్యతో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అదేవిధంగా తొమ్మిది మాసాలుగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో ఉన్న భారతీయ సంతతికి చెందిన అమెరికా వ్యోమగామి సునితా విలియమ్స్ బుధవారం సురక్షితంగా భూమిపైకి చేరుకోవడాన్ని హర్షిస్తూ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు చప్పట్లతో శుభాకాంక్షలు తెలిపారు.



## గత బడ్జెట్‌కి కొనసాగింపు

**- డాక్టర్ తిరునహరి శేషు**

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 19 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 3.04 లక్షల కోట్ల రూపాయలతో ప్రవేశపెట్టిన బడ్జెట్ గత బడ్జెట్ కి కొనసాగింపుగానే కనపడుతుందని డాక్టర్ తిరునహరి శేషు అన్నారు. ఆర్థిక మంత్రి అభివృద్ధి సంక్షేమం జోడు గుర్రాల లాంటివని చెప్పినా బడ్జెట్ లో సంక్షేమానికి పెద్ద పీట వేసినట్లుగా కనిపిస్తుంది. వివిధ సామాజిక వర్గాల సంక్షేమానికి 72 వేల కోట్ల రూపాయలు ఆరు గ్యారెంటీలకు 56 వేల కోట్ల రూపాయలు కేటాయించారు ఈ రెండు పద్దులకే బడ్జెట్ లో లక్ష 28 వేల కోట్ల రూపాయలను కేటాయించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణానికి 11,600 కోట్లు రాజీవ్ యువ వికాసం పథకానికి 6000 కోట్ల రూపాయల కేటాయింపులే బడ్జెట్ లో కొత్త కేటాయింపులు. విద్యారంగానికి అదనంగా 2000 కోట్ల రూపాయలను కేటాయించటం నిరాశపరిచింది మహిళలకు నెలకి 2500, వృద్ధాప్యపు పెన్షన్లను నాలుగువేల రూపాయలకు పెంపు ప్రస్తావన బడ్జెట్ లో లేకపోవటం శోచనీయం.



## హాస్టల్ లో మెరుగైన సౌకర్యాలు ఉండాలి... కలెక్టర్ ప్రావీణ్య.

*.ప్రభాతవార్త సుబేదారి:*

హాస్టల్ లో విద్యార్థులకు సౌకర్యాలు మెరుగ్గా ఉండేలా చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. బుధవారం హనుమకొండ నయీమ్ నగర్ లోని బీసీ సంక్షేమ హాస్టల్ ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్లో విద్యార్థులు ఎంతమంది ఉన్నారు, సౌకర్యాలు ఎలా ఉన్నాయని బీసీ సంక్షేమ అధికారి రామ్ రెడ్డి, హాస్టల్ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వంట గదిలో విద్యార్థుల కోసం తయారుచేసిన భోజనాన్ని తనిఖీ చేశారు. మెనూ చార్ట్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సమావేశమై ఏయే కళాశాలల్లో చదువుతున్నారు, ఏయే ప్రాంతాలకు చెందినవారు, కళాశాలలకు ఎలా వెళ్తారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. స్టడీ అవర్స్, ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం భోజనం గురించి విద్యార్థులను కలెక్టర్ అడిగారు. వాటర్ సప్లై ఎలా ఉంది, ఫుడ్ కమిటీ ఉందా, కొత్త మెనూ ప్రకారం హాస్టల్ లో సదుపాయాలు అందిస్తున్నారా, ఫ్రూట్స్ ఇస్తున్నారా, ఏవైన సమస్యలు ఉన్నాయా అని విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ కళాశాలకు వెళ్లి వచ్చిన తరువాత హాస్టల్ వార్డెన్ అనుమతి లేనిదే బయటకు వెళ్లొద్దన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం అన్ని సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ అన్నారు.

## ఆర్ట్స్ కళాశాల అధ్యాపకునికి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఉద్యోగం!

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 19 ప్రభాతవార్త :*

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని రసాయన శాస్త్ర విభాగంలో రోజువారి అధ్యాపకునిగా పనిచేస్తున్న డాక్టర్ మోటి రాజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణత సాధించి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఉద్యోగం పొందినట్లు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలిపారు. బుధవారం కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ జ్యోతి మోటే రాజును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యాలయం చరిత్ర విభాగం పూర్వ ఆచార్యులు విజయబాబు, డాక్టర్ మంద శ్రీనివాస్, డాక్టర్ ఉషారాణి, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ శ్రీధర్ కుమార్, డాక్టర్ చందులాల్, డాక్టర్ నాగయ్య డాక్టర్ సంజీవ, డాక్టర్ లక్ష్మీనారాయణ కళాశాల అధ్యాపకులు బోధనేతర సిబ్బంది రాజును అభినందించారు.




## తహసిల్ కార్యాలయంలో ఫ్రీజర్ ఏర్పాటు

*గూడూరు, మార్చి 19, ప్రభాతవార్త*

గూడూరు తహసిల్ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన కూల్‌వాటర్ ఫ్రీజర్‌ను తహసిల్దార్ ఎస్ స్వేత, డిటి కోమలలు బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. ఆ కార్యాలయంలో రికార్డు అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఓ ఉద్యోగి తన తండ్రి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం ఈ కూల్ వాటర్ ఫ్రీజర్‌ను కార్యాలయానికి బహుకరించారు. కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చేవారికి ఈ వేసవి కాలంలో దాహార్తిని తీర్చేందుకు ఈ ఫ్రీజర్ ఎంతగానో ఉపయోగపడుతుందని తహసిల్దార్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఓ సములత, ఎంఆర్ఐ మల్లయ్య, కార్యాలయ సిబ్బంది, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.



## స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం

*కేసముద్రం, మార్చి 19, ప్రభాతవార్త*

మండలంలోని కోరుకొండపెల్లికి చెందిన గుజ్జునూరి యాకయ్య ఇటీవల మృతి చెందగా అతని ఇంటర్మీడియట్ బ్యాచ్ మిత్రులు ఆయన కుటుంబ సభ్యులను బుధవారం కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా మిత్రులందరు సేకరించిన రూ.35 వేల నగదును మృతుడు యాకయ్య భార్య, పిల్లలకు అందజేసారు. ఈ కార్యక్రమంలో పొరండ్ల లక్ష్మణ్, ఎండి జావిద్, నర్సింగోజు రాజయ్య, వెన్ను భిక్షపతి పాల్గొన్నారు.



## సంక్షేమ బడ్జెట్...

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 19 ప్రభాతవార్త :*

తెలంగాణలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్ర ఆర్థిక మంత్రి మల్లు బట్టి విక్రమార్క బడ్జెట్ను ప్రవేశపెట్టారు. అర్థశాస్త్ర విభాగాధిపతి కేయూ పాలకమండలి సభ్యులు ఎస్‌డిఎల్‌సి ఈ సంచాలకులు ఆచార్య సురేష్‌లాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన బడ్జెట్ సంక్షేమ బడ్జెట్ అని తెలిపారు. యువత కోసం రాజీవ్ యువ వికాస్‌కు ఆరువేల కోట్లు కేటాయించడం వలన యువతకు ఉద్యోగా ఉపాధి అవకాశాల కల్పన జరుగుతుందని తెలిపారు. యంగ్ స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ సిటీ ఏర్పాటు చేయడం వలన సాంకేతిక రంగంలో విప్లవాత్మక మార్పులు వస్తాయని తద్వారా యువతకు సాంకేతిక విజ్ఞానంతో పాటు తెలంగాణ ప్రగతిని ప్రపంచవ్యాప్తంగా అ ం ద ే జ ే య ్ ు డా ని క ి ఉపయోగపడుతుందని తెలిపారు. సంక్షేమానికి పెద్ద పీట వేయడం వలన బడుగు బలహీన వర్గాల కు ఇతోదికమైన సహకారం అందించడానికి అవకాశం కలుగుతుందని తెలిపారు.



## వచ్చే విద్యా సంవత్సర అడ్మిషన్ల పెంపునకు కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**మల్హర్ రావు, మార్చి 19, ప్రభాతవార్త:**
మండలంలోని ఎడ్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోగల తెలంగాణ మోడల్ స్కూల్ ను బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సందర్శించారు. ఈ సందర్భంగా పిఎం శ్రీ అభివృద్ధ పనులను పరిశీలించారు. పాఠశాల మొదటి అంతస్తులో నిర్మిస్తున్న సైన్స్ ల్యాబ్, మరుగుదొడ్ల నిర్మాణం పనులను పరిశీలించారు. ఆర్ ఓ ప్లాంటును పరిశీలించి ఉపాధ్యాయులతో మాట్లాడారు. పాఠశాల మొదటి అంతస్తులో కిటికీ డోర్స్, గ్రిల్స్ తలుపులు ఏర్పాటు చేయాలని కోరగా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిఎం శ్రీ పథకం ద్వారా పాఠశాలలో కొనసాగుతున్న పనులలో వేగం పెంచాలని, నాణ్యమైన సామగ్రిని ఉపయోగించాలని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. వచ్చే విద్యాసంవత్సరంలో విద్యార్థుల అడ్మిషన్లను పెంచేందుకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పూర్ణచందర్ రావు, తహసీల్దార్ రవి కుమార్, ఎంపీడిఓ శ్యాం సుందర్ తదితరులు పాల్గొన్నారు.






## ఎస్ఎస్సి పరీక్షలు పక్కడ్బందీగా నిర్వహించాలి

### జిల్లాలో 49 పరీక్ష కేంద్రాలకు మూడు ప్లేయింగ్ స్క్వాడ్లు

### పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

### భయాందోళన లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసేలా చర్యలుండాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ కలెక్టరేట్ మార్చ్ 19 ప్రభాతవార్త:**
ఈనెల 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు పదవ తరగతి వార్షిక పరీక్షలను అధికారులు సమన్వయంతో పక్కడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. బుధవారం కలెక్టరేట్లో సంబంధిత శాఖల అధికారులతో పరీక్షల నిర్వహణపై సమీక్షి ంచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 వరకు పరీక్షలు నిర్వహిస్తారని, జిల్లాలో 49 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, అందుకు 49 ముఖ్య పర్యవేక్షకులు 49 శాఖ అధికారులు, మూడు ఫ్లయింగ్ స్క్వాడ్లు , నలుగురు కస్టోడియన్లు 461 మంది ఇన్విజిలేటర్లను నియమించామని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు,144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్ష కేంద్రాల సమీపంలో జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచాలన్నారు. వేసవి దృష్ట్యా పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు తాగునీరు, నిరంతర విద్యుత్ కల్పించడంతోపాటు



ఏఎన్ఎం ,ఫస్ట్ ఎయిడ్, ఓఆర్ఎస్ తో అందుబాటులో ఉండాలని, ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన రూట్లలో ప్రశ్న, జవాబు పత్రాలు తరలింపు సమయంలో పోలీస్ అధికారులు తప్పనిసరిగా ఉండాలన్నారు. మాస్ కాపీయింగ్ జరగకుండా చూడాలని అన్నారు. విద్యార్థులు ఎలాంటి భయభ్రాంతులకు గురి కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి ్మి, డీఈఓ జ్ఞానేశ్వర్, జిల్లా పరీక్షల సహాయ కమిషనర్ కే అరుణ, డీఎంహెచ్ఓ డాక్టర్, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వేసవి దృష్ట్యా జిల్లాలో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి

### వడదెబ్బ, ఎండదెబ్బ తగులకుండా విస్తృత ప్రచారం చేయాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్




**మహబూబాబాద్ బ్యూరో, మార్చి19, ప్రభాతవార్త:**
వేసవికాలం దృష్ట్యా జిల్లాలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తూ ఎండదెబ్బ, వడదెబ్బ తగులకుండా ప్రజలకు అవగాహన కల్పించి విస్తృత ప్రచారం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా అధనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్‌టొప్పో, కె.వీరబ్రహ్మచారిలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తీవ్రమైన ఎండల నేపథ్యంలో ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ వడదెబ్బ నుండి ఎలాంటి చర్యలు తీసుకోవాలనే పూర్తి అవగాహన కార్యక్రమాలు ప్రజలకు అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామి పనులు, పారిశుద్ధ్య కార్మికులు, వ్యవసాయ కూలీలు క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న కూలీలకు సమయంలో మార్పు చేసి వారికి కావాల్సిన త్రాగునీరు, ఓఆర్ఎస్ తదితర వసతుల సౌకర్యాలు కల్పించాలన్నారు. పశుసంవర్ధకశాఖ అధికారులు పశుసంపద సంరక్షణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియపరుచాలన్నారు. అటవీశాఖ అధికారులు అడవుల్లో అగ్నిప్రమాదాలు జరుగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటూ సంబందిత అధికారులతో సమన్వయ పరుచాలన్నారు. జిల్లావ్యాప్తంగా ఓఆర్ఎస్, తదితర వస్తువులు ముందస్తుగా సిద్ధంచేసుకోవాలని, వైద్యసిబ్బందిని ఆదేశించారు. బస్టాండ్, రైల్వేస్టేషన్, జనసంద్రాలు కలిగిన ప్రదేశాల్లో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. అన్నిశాఖలు సమన్వయంతో పనిచేసి ఎండదెబ్బ వలన ఎలాంటి ప్రాణ, ఆస్తినష్టం జరుగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. వాతావరణ మార్పుల నివేదికను ప్రతినిత్యం జిల్లా అధికారులు సంబందిత సిబ్బందికి తెలియపరుచాలన్నారు. అనంతరం సంబందిత కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు కృష్ణవేణి, గణేష్, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదనరాజు, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళీధర్, జెడ్పిసీఈవో పురుషోత్తం, డిపిఓ హరిప్రసాద్, డిఏఓ విజయనిర్మల, ఉద్యానవన అధికారి మరియన్న, ఉప వైద్యాధికారి ప్రమీల, ప్రొగ్రాం అధికారి నాగేశ్వర్‌రావు, మున్సిపల్ కమిషనర్లు శాంతికుమార్, రవీందర్, నరేష్‌రెడ్డి పాల్గొన్నారు.

## మందకృష్ణ పోరాట ఫలితమే ఎస్సీవర్గీకరణ ఆమోదం

### ప్రొ.పొడేటి శ్రీనివాస్

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 19 ప్రభాతవార్త :**
మందకృష్ణ మాదిగ గారు సుదీర్ఘ కాలం మడమ తిప్పకుండా రాజీలేని పోరాటం చేయడం వలన నేడు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందిందని ప్రో.. పొడేటి శ్రీనివాస్ అన్నారు.కాకతీయ యూనివర్సిటీ లైబ్రరీ ముందు ఎస్సీ వర్గీకరణ ఆమోదం పొందడాన్ని స్వాగతిస్తూ ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొచ్చు తిరుపతి మాదిగ,కేయూ అధ్యక్షులు కుమ్మరి శ్రీనాథ్ మాదిగ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు నిర్వహించడం జరిగింది.అలాగే మాదిగ అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాణసంచా కాల్చి మిఠాయిలు పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రో. శ్రీనివాస్ మాట్లాడుతూ " మంద కృష్ణ మాదిగ లేకుంటే ఎస్సీ వర్గీకరణ పోరాటం లేదని అన్నారు.తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ ఆమోదం పొందడం ద్వారా 70ఏళ్ల మాదిగల కల నెరవేరిందని అన్నారు.డా.అంబేద్కర్ దళితులకు రిజర్వేషన్లు అందిస్తే మంద కృష్ణ మాదిగ రిజర్వేషన్లను దళితుల్లోని అన్ని కులాలకు అందిస్తున్నారని అన్నారు.న్యాయమైన లక్ష్యంకోసం పోరాటం బలంగా చేస్తే ఏనాటికైనా విజయం వరిస్తుందని ఎమ్మార్పీఎస్ ఉద్యమం రుజువు చేస్తుందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం సహకరించిన అన్ని పార్టీలకు, సంఘాలకు కృతజ్ఞతలు తెలిపారు.ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలులోకి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో డా.పుల్ల శ్రీనివాస్ డా.సుజాత గారు డా.గజ్జెల మల్లేష్ ఎంఎంఎస్ఎఫ్ అధికార ప్రతినిధి అడ్డురి గణేష్ మాదిగ ప్రధాన కార్యదర్శి మరపల్లి రాణా ప్రతాప్ మాదిగ రణధీర్ మాదిగ ప్రశాంత్ మాదిగ, ఎఫ్రెమ్ రాజు, బీసీ నాయకుడు మెట్టు రవి, బొక్క మొగిలి, మాదిగ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజలు పన్నులుచెల్లించి అభివృద్ధికి సహకరించాలి

### పన్నువసూళ్లలో ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్లండి

### నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

### జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
జనగామ ప్రజలు ఆస్తిపన్ను చెల్లించి మునిసిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని, అదేవిధంగా పన్నూవసూళ్లలో సిబ్బంది ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్లాలని జిల్లాకలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆదేశించారు. బుధవారం ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్ మీద మున్సిపల్ కమిషనర్, ఆర్ఓ, బిల్ కలెక్టర్, వార్డ్ ఆఫీసర్స్ లతో కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి బుధవారం జూమ్ మీటింగ్ ద్వారా సమీక్షించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోజుకి ఎన్ని గంటలు పన్ను వసూళ్లకు కేటాయిస్తున్నారు, ఎన్ని ఇల్లు తిరుగుతున్నారు, ఎంత టార్గెట్‌కి ఎంత వసూలు చేస్తున్నారు, ఎంత మందికి డిమాండ్ నోటిస్‌లు ఇచ్చారు. అనే తదితర అంశాల మీద క్షుణ్ణంగా కలెక్టర్ సమీక్షించారు. టాక్స్ కట్టని వారిపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.నూరుశాతం ఆస్తి పన్ను వసూళ్ల లక్ష్యంగా మున్సిపల్ సిబ్బంది క్షేత్ర స్థాయి లో పని చేయాలని కలెక్టర్ మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. రేపటి నుండి పన్నువసూళ్లల్లో పురోగతి కనపడకపోతే సహించేది లేదన్నారు.ఆస్తిపన్ను బకాయిపడిన వారి నుంచి పన్ను వసూలుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.రోజువారీగా లక్ష్యాలను నిర్ధారించుకుని ఆ లక్ష్యాలను గడువులోగా చేరుకోవాలని పేర్కొన్నారు.ఆస్తిపన్ను బకాయిదారులపై మున్సిపాలిటీ చట్టం ప్రకారం చర్యలు తప్పవన్నారు.అనంతరం నీటి పన్ను, ట్రేడ్ లైసెన్స్ లక్ష్యం ఎంత ఉంది, ఇప్పటివరకు ఎంత చేశారని మున్సిపల్ కమిషనర్‌ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

## మైనార్టీల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యాచరణ

### ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలు సద్వినియోగం చేసుకోవాలి

### రంజాన్ చాలా గొప్ప పండుగ

### ముస్లిమ్ సోదరులకు అడ్వాన్స్ రంజాన్ పండుగ శుభాకాంక్షలు.

### ఇఫ్తార్ పార్టీలో పాల్గొన్న మంత్రి సీతక్క

**ములుగు, మార్చి 19, ప్రభాతవార్త :**
మైనార్టీల సంక్షేమ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ రూపొందించిందని, ముస్లింల కోసం ప్రవేశపెట్టిన పథకాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం లీలా గార్డెన్లో ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో మంత్రితో పాటు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్ పి షభరిష్ పాల్గొన్నారు. బుధవారం సాయంత్రం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం మంత్రి సీతక్క ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ముస్లిం సోదరులను అన్ని రంగాల్లో రాణించడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించారని, ముఖ్యంగా పలు రంగంలో ప్రతిభ చాటిన యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ముస్లిం మహిళలు అన్ని రంగాల్లో రాణించడానికి ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని, ప్రభుత్వం కలిపిస్తున్న అవకాశాలను అన్ని వర్గాల ముస్లింలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముస్లింలకు రంజాన్ పండుగ ఎంతో పవిత్రమైనదని, నెలరోజులపాటు ఉపవాస దీక్షలు చేయడం చెప్పుకోదగ్గ విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమములో అదనపు కలెక్టర్ సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, గ్రంధాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, ఆర్డీఓ వెంకటేష్, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, డి పి ఆర్ ఓ రఫీక్, డి పి ఓ దేవ్ రాజ్, ముస్లిం మత పెద్దలు, ప్రజా ప్రతినిధులు, ముస్లిం మతస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీవర్గీకరణ చట్టబద్ధతో ఎమ్మార్పిఎస్ ఆద్వర్యంలో సంబురాలు

*గార్ల, మార్చి19 ప్రభాతవార్త:*

ఎస్సి రిజర్వేషన్‌ల వర్గీకరణ చట్టబద్ధత కోసం సుప్రీంకోర్టు తీర్పుకు అనుకూలంగా శాసనసభ సమావేశాల్లో బిల్లు ప్రవేశపెట్టి సంపూర్ణ మద్దతు తెలిపిన సందర్బంగా బుధవారం మండల కేంద్రంలో ఎమ్మార్పిఎస్ ఆద్వర్యంలో సంబురాలు చేశారు. స్థానిక అమరవీరుల సెంటర్‌లోని ఎమ్మార్పిఎస్ జెండావద్ద స్వీట్లు పంచిపెట్టి పటాసులు కాల్చి సంబురాలు చేశారు. ఈసందర్భంగా ఎమ్మార్పిఎస్ సీనియర్ నాయకులు, మండల ఇన్‌చార్జి గంట శ్రీనివాస్ మాట్లాడుతు గత మూడు దశాబ్దాలుగా ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత కోసం చేస్తున్న శాంతియుత పోరాటాలను గౌరవించి తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఆద్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం సుప్రింకోర్టు ఇచ్చిన తీర్పుకు అనుకూలంగా శాసనసభా సమావేశాల్లో బిల్లు ప్రవేశపెట్టినారని తెలిపారు.



అందుకు సంపూర్ణ మద్దతు తెలిపిన కాంగ్రెస్, బిఆర్ఎస్, ఎంఐఎం, సిపిఐ పార్టి సభ్యులకు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. మాదిగల న్యాయమైన పోరాటాలకు భారతప్రధానమంత్రి నరేంద్రమోడి మద్దతుగా నిలవడం, ఆదినుండి వెన్నుదన్నుగా నిలిచిన మాజి బారత ఉపరాష్ట్రపతి ముప్పారపు వెంకయ్య నాయుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ సీనియర్ నాయకులు గిన్నారపు మురళి తారకరామారావు, కొత్తపల్లి వెంకన్న, తిప్పారపు హనుమంతరావు, జల్లాశ్రీను, కోండ్రు ముత్యం, పెంటికలాలు, మహేష్, సాయి, చెరుకుపల్లి శ్రీను, పుల్లూరు వెంకటేశ్వర్లు, కోండ్రు జయరాజు, వెలమకంటి వెంకన్న, ఇమ్మడి వెంకన్న, దూదెపాంగు శ్రీను, డోర్నకల్ మండల నాయకులు పుట్టల వెంకటేశ్వర్లు, స్వామి, లక్ష్మయ్య, గద్దపాటి నరసింహారావు, దేశపాక మురళికృష్ణ, గిరివర్మ, చిరంజీవి, మెరుగు వినోద, సిపిఎం జిల్లాకార్యదర్శి వర్గసభ్యులు కందునూరి శ్రీనివాస్, సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, తెలంగాణ విద్యావంతుల వేధిక రాష్ట్ర ఉపాద్యక్షులు జంపాల విశ్వ, తదితరులున్నారు.

## పద్మశ్రీ, మాన్యశ్రీ మందకృష్ణ మాదిగకి పాలాభిషేకం

*నెక్కొండ, మార్చి 19, ప్రభాతవార్త*



మూడు దశాబ్దాల పాటు తెలుగు రాష్ట్రాలోన కొనసాగిన ఎమ్మార్పిఎస్ ఎస్సీ వర్గీకరణ పోరాటం ఫలించి ఎస్సీ వర్గీకరణ జరగడంలో తన ప్రాణాన్ని పణంగా పెట్టి పాదయాత్రలు, సైకిల్ యాత్రలలో ఆహో రాత్రులు నిద్రమాని 58 ఉపకులాలకు న్యాయం జరగాలని చేసిన పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ అని ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు ఈదునూరి వెంకన్న అన్నారు. బుధవారం నెక్కొండలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పిఎస్ పోరాటంలో అసువులు బాసిన అమరులకు నివాళులర్పించి మందకృష్ణ మాదిగకి పాలాభిషేకం చేశారు. సుప్రీంకోర్టు 01-08-2024న ఇచ్చిన తీర్పు మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో అని రాజకీయ పార్టీలు ఏకగ్రీవంగా అంగీకరించి ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ జిల్లా నాయకులు ఎక్స్ ఎంపీటీసీ ఈదునూరి ప్రభాకర్, జంజాల యాకూబ్, కోర్లపాటి ప్రభాకర్, బిర్రు సుదర్శన్, దీక్షకుంట గ్రామ అధ్యక్షులు కొమ్మాలు, నాయకులు రాఘవులు, డెక్క యాకయ్య, గారె శ్యామ్, ఇటుకాల సంజీవ, ఒడ్డూరి సారయ్య, వెంకటేష్, పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

*ఖానాపురం, మార్చి 19, ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు బీసీ రిజర్వేషన్ల పెంపు, ఎస్సీ వర్గీకరణ బిల్లులు ఆమోదం హర్షించదగ్గ విషయమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి, నర్సంపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ మండల పార్టీ అధ్యక్షులు శాఖమూరి హరిబాబులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డిల చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే తప్పదని అన్నారు. అసెంబ్లీ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు అనుకూలమైన తీర్మానాలను ఆమోదింప చేయడం సంతోషకరమన్నారు. మండల యూత్ అధ్యక్షులు ఎలగందుల రాజు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు వేములపల్లి వెంకటప్రసాదరావు, నాయకులు కమాలుద్దీన్, జలేంద్ర చారి, శివరాత్రి ఎల్లస్వామి, గోనె రవీందర్, అన్నం అశోక్, చాంద్ పాషా, చెడిపాక ఉపేందర్, లాలు సాహెబ్, నాగరాజు, బిక్షం రెడ్డి, రాజ్‌కుమార్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్‌ల ఆమోదం చారిత్రాత్మక నిర్ణయం

*చెన్నారావుపేట, మార్చి 19, ప్రభాతవార్త*



ఎస్సీ, బీసీ కులాల వర్గీకరణ నిర్ణయం చారిత్రాత్మకమని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్ అన్నారు. రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్‌ల పెంపు నిర్ణయం అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదించిన విషయం తెలిసిందే. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల చెన్నారావుపేట మండల కేంద్రంలో బుదవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హర్షాతిరేకం వ్యక్తం చేశారు. ఈ మేరకు మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లపల్లి నర్సయ్యగౌడ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మొగిళి వెంకటరెడ్డి, మాజీ ఎంపిపి కేతిడి వీరారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు రమేష్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి సదయ్య, వర్కింగ్ ప్రసిడెంట్లు రమేష్, కిసాన్‌సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, సంపత్‌రెడ్డి, తూటి రమేష్, బండి హరీష్, ఆవుల రాములు, అమిరోద్దిన్, చీర అశోక్, జోరు వీరయ్య, మల్లారెడ్డి, మెంతుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

**ఎంఎస్పి ఆధ్వర్యంలో....**

ఎస్సీ వర్గీకరణ అసెంబ్లీ ఆమోదించడం పట్ల ఎంఎస్పీ ఆధ్వర్యంలో చెన్నారావుపేటలో హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు జిల్లా ఉపాధ్యక్షుడు మేకల సదానందం ఆధ్వర్యంలో పద్మశ్రీ అవార్డు గ్రహిత మంద కృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మేకల నర్సయ్య, మేకల ఎల్లస్వామి, పరకాల కొమురయ్య, జన్ను రమేష్, ప్రశాంత్, స్వామి, యోగి, సాగర్, శ్రీను, కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా చూడాలి

*దుగ్గొండి, మార్చి 19, ప్రభాతవార్త*

ఈ వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చూసుకోవాలని మండల ప్రత్యేక అధికారి సంగీతలక్ష్మి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నీటి ఎద్దడి పై పంచాయతీ కార్యదర్శులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 34 గ్రామపంచాయితీలో ఏ గ్రామాలలో నీటి సమస్య ఉంటే బావులను అద్దె తీసుకోని ప్రజలకు నీటిని అందేవిధంగా చేయాలన్నారు. మండలంలోని 82 వాటర్ ట్యాంకులు ఉన్నాయన్నారు. ప్రతి ట్యాంక్‌కు నీరు అందేవిధంగా చేయాలన్నారు. గ్రామంలోని పైపులైన్ లీకేజీ అయితే వెంటనే మరమ్మత్తు చేయించాలన్నారు. గ్రామంలో ఎన్ని బోరింగ్‌లు ఉన్నాయి, ఎన్ని పని చేస్తున్నాయి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో విద్యుత్ సమస్యలేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ డాక్టర్ లెక్కల అరుంధతి, ఆర్‌డబ్లూఎస్ ఏఈ మంగీలాల్, వాటర్ గ్రీడ్ ఏఈ సాయిరాం, ఇరిగేషన్ ఏఈ సంతోష్ కుమార్, ఎంపీఓ శ్రీధర్ గౌడ్, డీటీ ఉమారాణి, డాక్టర్ శారద, బాలాజీ, సోమేశ్వర్, విద్యుత్ ఏఈ రాంమూర్తి, పంచాయతీ కార్యదర్శులు కొండల్‌రెడ్డి, నూనె వేణుప్రసాద్, సంతోష్, వైనాల రాజు, సతీష్ కుమార్, దిలీప్, శివకుమార్, ఎస్కే యాస్మిన్, కవిత, వాణి, స్పందన, స్రవంతి, కావ్య, వైనాల యాదగిరి, శ్రీనివాస్, నరేష్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీల నమోదు వందశాతం చేయాలి

*దుగ్గొండి, మార్చి 19, ప్రభాతవార్త*



గ్రామాల్లో గర్భిణీ స్త్రీల నమోదు వందశాతం పూర్తి చేయాలని హెచ్ఈఓ సాంబయ్య అన్నారు. మండలంలోని మల్లంపల్లి ఉపకేంద్రాన్ని ఆకస్మికంగా బుధవారం తనిఖీ చేశారు. ముందుగా రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు నాలుగు పరీక్షలు చేయించాలన్నారు. సాదారణ ప్రసవాలు అయ్యేలా చేయాలన్నారు. చిన్న పిల్లలు తప్పిపోకుండా ఇంటింటి తిరిగి టీకాలు వేయించే విధంగా చేయాలన్నారు. టీబీపై అవగాహన కల్పించాలన్నారు. క్షయ వ్యాధిపై అవగాహన కల్పించారు. వడదెబ్బ తగలకుండా పలు సూచనలు సలహాలు సిబ్బంది ఇవ్వాలన్నారు. గ్రామాల్లో సిబ్బంది ఉపకేంద్రాల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉంచుకోవాలన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం రవాణా సౌకర్యం మందులు, పారితోషకం ప్రభుత్వం అందిస్తుందన్నారు. పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం కోమల, ఆశా కార్యకర్తలు వెండి శ్రీదేవి, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

## దుగ్గొండిలో ఎమ్మార్పిఎస్ నాయకులు సంబరాలు

### -ఎమ్మార్పిఎస్ నాయకులు స్వీట్ల పంపిణీ

*దుగ్గొండి, మార్చి 19, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదించిన సందర్భంగా మండల కేంద్రంలో బుధవారం ఎమ్మార్పిఎస్ నాయకులు టపాకాయలు పేల్చి స్వీట్లను పంపిణీ చేశారు. అనంతరం మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పిఎస్ మండల గౌరవ అధ్యక్షులు కోలగాని రవి మాట్లాడుతూ అసెంబ్లీలో బిల్లును ఆమోదం తెలిపిన ప్రభుత్వానికి పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల పాటు తన జాతి కోసం అలుపెరగని పోరాటం చేసి వర్గీకరణ సాధించేవరకు నిర్వీర్యమంగా పోరాడరన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడిని అమర వీరుల త్యాగ ఫలితం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ మండల కార్యదర్శి గంగారపు రవీందర్, నాయకులు పర్లపెల్లి సదానందం, దుగ్గొండి టౌన్ అధ్యక్షులు పర్లపెల్లి యుగంధర్, మాజీ ఎంపిపి బూర్గు రవీందర్, జన్ను రవి, దోర్నాల భాస్కర్, గై రవీందర్, ఎర్రెల్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

*తరిగొప్పుల, మార్చి19 ప్రభాతవార్త :*

ఎస్సీ రిజర్వేషన్ కు అసెంబ్లీలో ఆమోదం ముద్ర పొందిన సందర్భంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల కన్వీనర్ చింతల జైపాల్ ఆధ్వర్యంలో మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి బుధవారం పాలాభిషేకం చేసి, సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి రాష్ట్ర జిల్లా నాయకుడు చుంచు రాజు మాదిగ, ఎమ్ఎస్పి జిల్లా అధ్యక్షుడు గద్దల కిషోర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ మందకృష్ణ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం మాదిగ జాతి అమరుల బలిదానం సమాజంలోని సబ్బండ వర్గాల మద్దతుతో ఈరోజు విజయం సాధించామని,సుప్రీంకోర్టులో గత ఆగస్టు ఒకటో తేదీన తీర్పు వచ్చుటకు సహకరించిన భారతదేశ ప్రధాని మోదికి, నిన్న అసెంబ్లీలో బిల్లు ఆమోదింప చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాదిగ జాతి తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని, ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధతకు సహకరించిన రాష్ట్రంలో దేశంలో ఉన్నటువంటి అన్ని రాజకీయ పార్టీల పెద్దలందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొంపల్లి అంబేద్కర్ మాదిగ, భూక్య జూంలాల్, మండల ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, ఎస్సీ, ఎస్టీ ,బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తోనే గ్రామాల అభివృద్ధి

*నర్మెట, మార్చి19 ప్రభాతవార్త :*



కాంగ్రెస్ హయాంలోనే గ్రామాలు అభివృద్ధికి నోచుకున్నాయని, ఎన్నికల హామీలను నెరవేరుస్తూ సీఎం రేవంత్‌రెడ్డి ఆదర్శంగా నిలుస్తున్నాడని డిసిసి ఉపాధ్యక్షుడు గంగం నరసింహారెడ్డి అన్నారు. మండలంలోని సూర్యాబండ తండాలో రూ.16లక్షల ఉపాధిహామీ నిధులతో బుధవారం పనులు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొమ్మూరి చొరవతో మండలంలో 50లక్షల సిసి రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరైనాయని ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు రాజమైన లక్ష్మీనారాయణ, జిల్లా మండల నాయకులు గొల్లపల్లి కుమారస్వామి, ఫరీదుల యాదయ్య, గొల్లపల్లి బాలచందర్, బుర్ర నరేష్‌గౌడ్, వలబోజుశ్రీనివాస్, హరి సింగ్ చందర్, నరేందర్, మహేందర్, శ్రీకాంత్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## చదువుతో పాటుగా క్రీడల్లో రాణించాలి

*బచ్చన్నపేట, మార్చి19 ప్రభాతవార్త :*




విద్యార్థుల్లోని క్రీడానైపుణ్యాన్ని పాఠశాల స్థాయిలో గుర్తించి ప్రోత్సహిస్తే ఉత్తమ క్రీడాకారులుగా తయారవుతారని తహసీల్దార్ ఎన్.టి ప్రకాష్‌రావు, ఎస్ఐ హమీద్, ఎంఈవో వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం మండలకేంద్రంలొని ఆదర్శపాఠశాలలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ భారతిదేవి ఆధ్వర్యంలో వార్షికోత్సవ క్రీడోత్సవాలు నిర్వహించారు. విద్యార్థులు చదువుతోపాటుగా క్రీడల్లో రాణిస్తూ క్రీడా కుసుమాలుగా తయారవుతున్నారని, జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదిగి క్రీడల్లో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలలకు, గ్రామాలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచిపేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధీర్ కుమార్, శ్రీనివాస్,వెంకటేశ్వర్లు, శ్రీహరి విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## జనగామకు సర్వాయి పాపన్న పేరు నామకరణ చేయాలి

*రఘునాథపల్లి, మార్చి19 ప్రభాతవార్త :*



జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరునామకరణ చేయాలని గోపా మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పుల్ల రవిగౌడ్, గైని శ్రీనివాస్ గౌడ్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 21న జనగామ కలెక్టరేట్ వద్ద పాపన్న జిల్లా సాధన కోసం చేపట్టిన ధర్నా వాల్ పోస్టర్లను బుధవారం మండలకేంద్రంలో మాజీ వైస్ ఎంపీపీ మల్కపురం లక్ష్మయ్యగౌడ్, సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌పార్టీ కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్లో ఇచ్చిన వాగ్దానం మేరకు వెంటనే జనగామ జిల్లాకు పాపన్న పేరు పెట్టాలన్నారు. ప్రభుత్వం వెంటనే గెజిట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పాపన్న జిల్లాగా పేరు నామకరణ చేసే వరకు గౌడ సంఘాలతో కలిసి ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కలెక్టరేట్ వద్ద నిర్వహించే ధర్నాకు అన్ని వర్గాల మద్దతుగా తరలివచ్చి విజయవంతం చేయాలని వారు పిలుపు నిచ్చారు. సమావేశంలో గోపాసంఘం నాయకులు మల్కపురం శ్రీకాంత్ గౌడ్, బాల్నె శ్రీనివాస్ గౌడ్, చెరుకు భాస్కర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ సంబరాలు

*నర్మెట, మార్చి19 ప్రభాతవార్త :*



మాదిగ వర్గీకరణ బిల్లుకు అసెంబ్లీ ఆమోదముద్ర వేయడంతో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి సంఘాలు మండలకేంద్రంలోని చౌరస్తాలో బుధవారం సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించిన నాయకులు బాణాసంచా పేల్చి స్వీటు పంపిణీ చేశారు. అనంతరం రాష్ట్ర జిల్లా నాయకులు చుంచు రాజు గద్దల కిషోర్ కొంపెల్లి అంబేద్కర్ మాట్లాడుతూ ఈ విజయాన్ని వర్గీకరణ పోరులో అమరులైన వారికి అంకితం చేస్తున్నామని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీకి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పోరాటానికి సహకరించిన అన్ని వర్గాల వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు చరణ్, బిచ్చల వంశీ, ఇరుగు కృష్ణమూర్తి కాంగ్రెస్ మండలశాఖ అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి భూక్య జయరాం, ప్రజ్ఞాపురం శ్రీధర్, గొల్లపల్లి బాలచందర్, బానోతు బాల్ సింగ్, జంజాల బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సంరక్షణలో మామిడితోటలు చూసుకోవాలి

**- వ్యవసాయశాఖ మండల అధికారి విద్యాకర్‌రెడ్డి**

*బచ్చన్నపేట, మార్చి19 ప్రభాతవార్త :*

వేసవిలో ఎండ తీవ్రత నుండి మామిడి పూత, కాతను రక్షించుకొనుటకు సంరక్షణ చేయాలి అని వ్యవసాయ శాఖ మండల అధికారి విద్యాకర్ రెడ్డి అన్నారు. ప్రతి మొక్కకు 6 నుండి 8 డ్రిప్పర్లతో రోజుకు 3గంటలు బిందు నీటిపారుదల ఇవ్వాలని, ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున నేలలో తేమ సమతుల్యతను కాపాడుకోవడానికి ఉదయం 1.50 గంటలు, సాయంత్రం 1.5గంటలు నీటిపారుదల ఇవ్వాలన్నారు. డ్రిప్పర్లను చెట్టు కాండం నుండి 1.5మీటర్ల దూరంలో ఉంచాలని, డ్రిప్పర్ యొక్క స్థానాన్ని క్రమం తప్పకుండా తనిఖీ చేయాలన్నారు. పండ్ల పెరుగుదలను వేగవంతం చేయడానికి 10సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న చెట్లకు 500గ్రాముల యూరియా, 500 గ్రాముల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ వేయాలన్నారు. త్రిప్స్ గమనించినట్లయితే లీటరు నీటికి ఫిప్రోనిల్ 2మి.లీ. చల్లాలని, మామిడి తోటకు ప్రతిరోజూ క్రమం తప్పకుండా నీటిపారుదల ఇవ్వడం వాతావరణ మార్పు ప్రభావాలను తగ్గించడానికి కీలకమని తెలిపారు. ఇది అత్యంత వాతావరణ ఉపశమన వ్యూహం అన్నారు. సాధారణంగా మామిడి తోట వ్యాపారులు తక్కువ నీటిపారుదల లేదా ప్రత్యామ్నాయ రోజులలో ఇస్తే ఒత్తిడి, పండ్లు రాలిపోతాయి.

## ఆకస్మికంగా నర్సింహులపేట పోలీస్ స్టేషన్ తనిఖీ

**మహబూబాబాద్ జిల్లా ఎస్పీ రామ్ నాథ్ కేకన్**

*మహబూబాబాద్, నర్సింహులపేట,ప్రభాతవార్త...:*



మహబూబాద్ జిల్లా నర్సింహులపేట మండల పోలీస్ స్టేషన్ ను బుధవారం జిల్లా ఎస్పీ రామ్ నాథ్ కేకన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.పలు రికార్డుల నిర్వహణ,స్టేషన్ కేసుల స్థితిగతులు పరిశీలించారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవాలని సూచించారు.ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని,క్రైమ్ రేటును మరింత తగ్గించేందుకు కృషి చేయాలన్నారు.కేసులను త్వరగతిన పూర్తిచేసి బాధితులకు తగు న్యాయం జరిగేలా పనిచేయాలని ఆదేశించారు.ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. మండలంలో దొంగతనాల కట్టడిపై దృష్టి పెట్టాలన్నారు.రాత్రి వేళల్లో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తొర్రూర్ డిఎస్పి కృష్ణ కిషోర్,సిఐ గణేష్,స్థానిక ఎస్ఐ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## దృష్టిలోపం ఉన్న విద్యార్థినులకు కళ్ళజోళ్ళు పంపిణీ

*ఇనుగుర్తి ప్రభాతవార్త మార్చి 19*



మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో రాష్ట్రీయ బాలస్వాస్థ్య ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థినిల కు కంటి పరీక్షలు నిర్వహించి దృష్టిలోపం ఉన్న విద్యార్థినిల ను గుర్తించి కళ్ళజోళ్ళు అందించారు ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ కుమార్,డా శివరాం,డా సుభాషిని,గురుకుల ప్రిన్సిపల్ జయశ్రీ, ఇతర మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సాగు నీరు అడిగినందుకు అన్నదాతలపై కేసులు

**నీటి పారుదల శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్**

*నర్సింహులపేట,ప్రభాతవార్త...*

పంటలు ఎండుతున్నాయని రైతులు సాగునీరు అడిగినందుకు నీటిపారుదల శాఖ అధికారులు రైతులపై కేసులు పెట్టించి రోజంతా పోలీస్ స్టేషన్ లోనే ఉంచారని లోక్యాతండా గ్రామస్తులు బుధవారం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని లోక్యాతండా పరిధిలో వరి పంటలు ఎండుతున్నాయని ఎస్సారెస్పీ కాలువ డిబిఏం 60 కేఎల్ 11 దగ్గర కాలువ నీటిని మళ్లిస్తుండగా నీటిపారుదల శాఖలో అధికారులు వచ్చి తమను దుర్భాషలాడుతూ సెల్ ఫోన్ లు తీసుకుని రైతులపై కేసులు నమోదు చేయించి పోలీస్ స్టేషన్లో ఉంచారని తెలిపారు.ప్రభుత్వం ఉన్నతాధికారులు స్పందించి సంబంధించిన శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని గుగులోతు రవి, గూగులోత్ సిరి,గాగ్ల కోరారు.



## మండల కేంద్రంలో సంబరాలు

నరసింహులపేట ప్రభాతవార్త



రాష్ట్ర అసెంబ్లీలో నేడు ఎస్సీ వర్గీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం తెలపడంతో మండల కేంద్రంలో బుధవారం ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్లో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి అనంతరం ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొమరె ఉపేందర్ మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ఫలితంగా మందకృష్ణ నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం తెలపడంతో మండల కేంద్రంలో సంబరాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో యాకయ్య నరసయ్య రవి రవీందర్ యాకయ్య శేఖర్ మహేష్ వెంకటమ్మ భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

### మరిపెడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్

నరసింహుల పేట,ప్రభాతవార్త



ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ సహకారంతో మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దామని మరిపెడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాస రోజు రాజశేఖర్ అన్నారు బుధవారం మండలంలోని కొమ్ములమంచి శివారు దుబ్బ తండలో ఉపాధి హామీ పథకం ద్వారా అంతర్గత సీసీ రోడ్డు పనులను ప్రారంభించి అనంతరం ఆయన మాట్లాడుతూ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ సహకారంతో మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దామన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిప్యూటీ ఇంజనీర్ నరసింహా నాయక్ గ్రామ పార్టీ అధ్యక్షులు మైదా మల్లయ్య నాయకులు వ్యాగ్యానాయక్ మధు వీరన్న రాజు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు తొలిమెట్టు ఎస్సై సురేష్

నరసింహుల పేట,ప్రభాతవార్త



విద్యార్థుల భవిష్యత్తుకు పదవ తరగతి తొలిమెట్టు లాంటి దని స్థానిక ఎస్సై సురేష్ విద్యార్థులకు సూచించారు. బుధవారం మండలంలోని కస్తూరిబా పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు మెటీరియల్ను పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమ దృష్టిలో పెట్టుకొని మండల కేంద్రానికి చెందిన ఎనగాండ్ల కృష్ణారెడ్డి స్కూల్ మెటీరియల్ అందించిన పట్ల వారిని అభినందించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా టాపర్ గా సువిద్య డిగ్రీ కళాశాల

చిట్యాల, మార్చి 19 ప్రభాత వార్త :

కాకతీయ యూనివర్సిటీ ప్రకటించిన మొదటి, మూడు ,ఐదు సెమిస్టర్ యూజీ ఫలితాలలో మండలకేంద్రం లోని సువిద్య డిగ్రీ కాలేజీ జిల్లాలోనే మొదటి స్థానం లో నిలిచిందనీ కళాశాల కరస్పాండెంట్ కందికొండ రాజు తెలిపారు. ఒక మారుమూల మండల కేంద్రంలో ఉన్నటువంటి మన సువిద్య డిగ్రీ కళాశాల ప్రతి సెమిస్టర్ ఫలితాలలో భూపాలపల్లి జిల్లాలో మొదటి స్థానంలో రావడం చాలా సంతోషం గా ఉందని పేర్కొన్నారు. ఉత్తమ ఫలితాల కోసం కృషి చేసినటువంటి అధ్యాపక బృందానికి విద్యార్థిని విద్యార్థులకు కళాశాల కరస్పాండెంట్ కందికొండ రాజు అభినందించారు .ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ్ నోముల వేణు లోకేందర్ రెడ్డి మమత, ప్రియతమ కుమార్ , ప్రీతి, రజిత, ప్రశాంత్ , తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## దళిత వృద్ధుడిని అరెస్టు చేసిన సిసిఎస్ పోలీసులు

ఇనుగుర్తి ప్రభాతవార్త మార్చి 19

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనను విమర్శిస్తూ పరుషమైన పదాలు వాడినందుకు తెలంగాణ సిసిఎస్ పోలీసులు అరెస్టు చేసిన సంఘటన మండలంలో బుధవారం చోటు చేసుకుంది వివరాల్లోకి వెళితే మండలంలోని చిన్న ముప్పారం గ్రామానికి చెందిన దర్శనం వెంకటయ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై పురుష పదజాలంతో మాట్లాడిన వీడియో ప్రసారం చేసినందుకె గత వారం రేవతి తన్వి యాదవ్ అనే మహిళా జర్నలిస్టులను అరెస్ట్ చేసిన పోలీసులు బుధవారం మధ్యాహ్నం మఫ్టిలో ఉన్న పోలీసులు వెంకయ్య ఇంటి వద్దకు చేరుకొని అరెస్ట్ చేసినట్లు అనారోగ్యంతో ఉన్నాడని కుటుంబ సభ్యులు చెప్పినా వినిపించుకోకుండా అరెస్టు చేశారని కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు ఇతని అరెస్టుపై పూర్తి సమాచారం ఇంకా తెలియాల్సి ఉంది.

## నడకతోనే సంపూర్ణ ఆరోగ్యం

### ఇంటర్నేషనల్ వాకర్స్ అసోసియేషన్ ఏరియా ఉపాధ్యక్షులు తడుక కుమారస్వామి గౌడ్

భూపాలపల్లి రూరల్, మార్చి 19, ప్రభాతవార్త:



ప్రతి మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే నడక తప్పనిసరి అని ఇంటర్నేషనల్ వాకర్ అసోసియేషన్ ఏరియా ఉపాధ్యక్షుడు తడుక కుమారస్వామి గౌడ్ అన్నారు. బుధవారం భూపాలపల్లి పట్టణంలోని జయశంకర్ పార్కు ఆవరణలో వాకర్స్ నూతన కమిటీకి ప్రమాణ స్వీకారం చేపించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమానికి గవర్నర్ కూరాకుల భారతి అధ్యక్షత వహించగా ముఖ్యతిగా కుమారస్వామి గౌడ్ హాజరై మాట్లాడారు. నడక సంపూర్ణ ఆరోగ్యానికి మూలమన్నారు. డాక్టర్లు సైతం ప్రతి మనిషి ఆరోగ్యంగా ఉండడానికి నడక అవసరం అని చెబుతున్నారు. నడకతో పాటు మానసిక ప్రశాంతతకు యోగా ధ్యానాలు కూడా అవసరమని సూచించారు. ఇంటర్నేషనల్ వాకర్స్ అసోసియేషన్ కేవలం నడక కోసమే కాకుండా అనేక సేవా కార్యక్రమాలలో పాల్గొంటుందని తెలిపారు. రక్తదానం, పర్యావరణ పరిరక్షణకు మొక్కలు పెంచడం, వివిధ రకాల ప్రకృతి వైపరీత్యాలకు గురైన కుటుంబాలను ఆదుకోవడానికి ఆర్థిక సాయం అందించడం వంటి కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ కోఆర్డినేటర్ జంగా గోపాల్ రెడ్డి,, క్యాబినెట్ సెక్రెటరీ బూర రామచందర్ పలు విషయాలపై వివరించారు. అనంతరం హాట్ ఫుల్ నెస్ యోగ సంస్థ నోడల్ కోఆర్డినేటర్ లక్ష్మణ్ ధ్యానం గురించి వివరించారు. కార్యక్రమంలో జయశంకర్ వాకర్ అసోసియేషన్ అధ్యక్షుడు రొడ్డ రవీందర్, కార్యదర్శి కోల తిరుపతి గౌడ్, కోశాధికారి గూడకు గౌరవ అధ్యక్షులు బిల్లా రాజిరెడ్డి, ఉపాధ్యక్షుడు కట్కోజుల రాజు, ప్రచార కార్యదర్శి భీమనాధుని సత్యనారాయణ సలహాదారుడు మూర్తి, అంబేద్కర్ వాకర్ అసోసియేషన్ అధ్యక్షుడు మంతెన సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## అవార్డు గ్రహీతకు సింగరేణి విజయం అభినందన

కోల్ బెల్ట్, మార్చి 19, ప్రభాత వార్త

భూపాలపల్లి ఏరియా సింగరేణి కేటీకే ఓసిపి త్రీ ప్రాజెక్ట్ ఉద్యోగి అయిన బూడిది రాజ్ కుమార్, వెన్నెల కుమారుడు బూడిది దిలీప్ కుమార్ హైదరాబాద్ లో జరిగిన ఉగాది పురస్కారాలో డాన్స్ రంగంలో జాతీయస్థాయి స్వర్ణ నంది అవార్డు గెలుచుకోవడం జరిగింది. భూపాలపల్లి సింగరేణి జీఎం కార్యాలయంలో ఏనుగు రాజేశ్వర్ రెడ్డి దిలీప్ కుమార్ విజయానికి సహకరించిన తల్లిదండ్రులని స్థానిక జిఎం కార్యాలయంలో ఘనంగా సన్మానించారు . డాన్స్ మాస్టర్ కల్యాణ్ , ఖుషల్ ను అభినందించారు..రాజ్ కుమార్ మరియు వెన్నెలను ఆదర్శంగా తీసుకొని తల్లిదండ్రులు వారి పిల్లల నైపుణ్యాలని గుర్తించి వారి అభివృద్ధికి బాటలు వేయాలని ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి సింగరేణి కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం కవీంద్ర, భూపాలపల్లి ఏరియా ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ బేతెల్లి మధుకర్ రెడ్డి , జనరల్ సెక్రటరీ పశునుటి రాజేందర్ , బ్రాంచ్ సెక్రటరీ మహమ్మద్ అలీమ్ పాల్గొన్నారు.

## కులమతాలకు అతీతంగా రంజాన్ మాసం

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మండల కేంద్రంలోని మజీద్ లలో ఇఫ్తార్ విందు

గణపురం మార్చ్ 19 ప్రభాతవార్త



కుల మతాలకు అతీతంగా రంజాన్ మాసమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని బుధవారం సాయంత్రం మండల కేంద్రంలోని జామ మజీద్ ఫాతిమా మసీదులో ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముస్లిం సోదరులకు అడ్వాన్స్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రతికగా రంజాన్ మాసం నిలుస్తుంద న్నారు. ప్రతి సంవత్సరం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గ్రామాల్లోకి తెల్లారక ముందే మద్యం బాటిళ్లు.!

### ఆటోలో యదేచ్ఛగా సరఫరా చేస్తున్న వైనం

### అంబేద్కర్ కూడలిలో అడ్డుకున్న డివైఎఫ్ఐ

### నాయకులు ఆటోలో ఎదుట బైఠాయించి ఆందోళన..

భూపాలపల్లి రూరల్, మార్చి 19, ప్రభాతవార్త :

భూపాలపల్లి మండల పరిధిలోని వివిధ గ్రామాలకు మద్యం సరఫరా జోరుగా సాగుతోంది. తెల్లారక ముందే గ్రామంలోకి మధ్యాహ్నం సరఫరా చేసి బెల్ట్ షాపులకు బహిరంగంగానే వేస్తున్నారు. సిండికేట్ గా ఏర్పడి గత కొంతకాలంగా మూడు పువ్వులు.. ఆరు కాయలుగా సాగుతోంది. అంబేద్కర్ కూడలిలో అడ్డుకున్న డివైఎఫ్ఐ నాయకులుగ్రామాల్లోకి అక్రమ మద్యాన్ని ఆటోలో సరఫరా చేయడాన్ని టివైఎఫ్ఐ నాయకులు అడ్డుకున్నారు. అంబేద్కర్ కూడలిలో సుమారు రెండు ఆటలను అడ్డుకొని ఆ ఆటోల ఎదుట బైఠాయించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్ మాట్లాడారు. గ్రామాల్లోకి మధ్యన్ని తరలించడం ద్వారా యువత పెడదారిన పడుతుందన్నారు. మద్యం తో పాటు గంజాయికి అలవాటు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం సరఫరా పై సిబ్బందిని అడిగితే సూపర్డెంట్ తమకు అనుమతి ఇచ్చాడని, అందరికీ లంచాలు ఇస్తూ దందాలు నడిపిస్తున్నామని సిబ్బంది చెప్పడం విచిత్రంగా ఉందన్నారు. అనేకమార్లు ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదంటూ ఆయన మండిపడ్డారు. ఆందోళనకారులను పోలీస్ స్టేషన్కు తరలించిన పోలీసులుఅక్రమంగా మధ్యన్నీ తరలిస్తున్న ఆటోలను అడ్డుకొని నిరసన తెలుపుతున్న డివైఎఫ్ఐ ఆందోళనకారులను పోలీసులు అక్కడికి చేరుకొని వారిని బలవంతంగా పోలీస్ స్టేషన్కు తరలించారు. అయితే ఆటోను కూడా స్టేషన్ వైపుకు తరలించారు.కానీ తదుపరి గంటల వ్యవధిలోనే ఆటోను వదిలివేశారని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్ మండిపడ్డారు. ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని డివైఎఫ్ఐ నాయకులతోపాటు ప్రజలు కోరుతున్నారు.



## శాసనసభకు హాజరుకాని ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలి

**టీఎం హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ తాజొద్దీన్**

*పరకాల మార్చి 19 (ప్రభాతవార్త)*

శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచిన అభ్యర్థులు శాసనసభ సమావేశాల కు హాజరు కాకుండా ప్రజా సమస్యలపై చర్చించకుండా, వేలల్లో, లక్షలల్లోవేతనాలు పొందు తున్న నాయకులపై అనర్హత వేటు వేయాలనిటీఎం హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ తాజొద్దీన్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం అధికారం లోకి రాగానే ఎమ్మెల్యేలకు, మంత్రులకు, ముఖ్య మంత్రి కి



వేలల్లో, లక్షలల్లో భారీగా వేతనాలు పెంచుకొని, ఇతర అలవెన్సులు కూడా పొందుతున్నారన్నారు. ఒక ప్రభుత్వ ఉద్యోగికి వర్తింపచేసే రూల్స్ ప్రజా ప్రతినిధులకు కూడా వర్తింప చేయాలని కోరారు. ప్రజా ప్రతినిధులు శాసనసభకు హాజరు కావడం లేదో వారి వేతనాలు, ఇతర అలవెన్సులు రద్దు చేసి ,వారిని పదవీచ్యుతుడిని చేయాలాన్నారు .ప్రజాధనాన్ని దుర్వినియోగం కాకుండా చూడాలని తెలంగాణ ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ తాజోద్దీన్ కోరారు.

## వర్గీకరణపై ఎమ్మార్పీఎస్ శ్రేణుల హర్షం

*పరకాల మార్చి 19 (ప్రభాత వార్త)*

ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీ లో ఆమోదం తెలపటంపై ఎమ్మార్పీఎస్ శ్రేణులు బుధవారం పరకాల పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి హర్షం వ్యక్తం చేశారు. అనంతరం వర్గీకరణ కోసం పోరాటం చేసిన మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. 30 ఏళ్ల ఉద్యమానికి పరిష్కారం దొరికిందని, మాదిగ, మాదిగ ఉపకులాలకు ఇది చారిత్రాత్మక దినం అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ అన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ డప్పు కళాకారుల సంఘం నాయకులు కొయ్యడ విష్ణు, మడికొండ ప్రమోద్ , బొచ్చు చిన్ని కృష్ణ ,బొచ్చు అభినవ్ , విద్యార్థి సంఘం నాయకుడు పెండల మహేందర్ , సిల్వర్ కోటి, శనగరపు బచ్చన్, శనిగరపు శ్రీధర్ , పెండల రవీందర్ ,ఏకు రమేష్, మచ్చ సురేష్ , కోకిల రమేష్ , కొయ్యడ అఖిల్ ,బొట్ల యాకూబ్, బొట్ల జాను, కోయిల రాకేష్ , కోయిల కిరణ్, చింటూ, రమేష్, రాకేష్, దప్పు కళాకారుల సంఘం నాయకులు పాల్గొన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల చిత్రపటానికి పాలాభిషేకం

*పరకాల మార్చి 19 (ప్రభాతవార్త)*

ఎన్నో ఏండ్లుగా నలుగుతున్న సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా బీసీలకు రాజకీయ, ఉద్యోగ, విద్య, ఆర్థిక రంగాలలో 42 శాతానికి రిజర్వేషన్ల పెంపు బిల్లు,ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదింపజేయడం చారిత్రాత్మకమని పరకాల పట్టణ, మండల అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ కట్కూరి దేవేందర్ రెడ్డి అన్నారు.బుధవారం పరకాల బస్ స్టేషన్ చౌరస్తాలో టీపీసీసీ పిలుపుమేరకు అసెంబ్లీ లో బీసీ బిల్లు ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదంపై హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహా, పొన్నం ప్రభాకర్, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చిత్రపటానికి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ లోక్ సభ విపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు అన్ని వర్గాలకు సమన్యాయం జరిగేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలన కొనసాగిస్తుందన్నారు. ముఖ్యంగా జనాభా దామాషా ప్రకారం బీసీలకు రాజకీయంగా ఆర్థికంగా జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించిన ప్రజా ప్రభుత్వం బీసీ కులగణన నిర్వహించి బీసీ రిజర్వేషన్లు పెంచేలా అసెంబ్లీలో బిల్లు పెట్టి ఆమోదింపజేయడం ద్వారా యావత్ బీసీ సమాజానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేలు చేకూర్చాలని కొనియాడారు. మరోవైపు ఎస్సీ వర్గీకరణ పోరాటాన్ని ఆ వర్గ ప్రజల ఆకాంక్షలను గౌరవించి ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదింపజేసి 30 ఏండ్ల కలను సాకారం చేశారని కొనియాడారు. ఒకే రోజు రెండు చారిత్రాత్మక బిల్లులను అసెంబ్లీ లో ప్రవేశ పెట్టడం తో పాటు ఉభయ సభలలో వాటిని ఆమోదించడం ద్వారా తెలంగాణ అసెంబ్లీ నిర్ణయాలు యావత్ భారతావనికే ఆదర్శంగా నిలుస్తాయనడంలో అతిశయోక్తి లేదన్నారు. ప్రజల పక్షాన పనిచేస్తూ, ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ అన్ని వర్గాలకు సమన్యాయం చేయడం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని మరోసారి రుజువైందన్నారు.ఈ కార్యక్రమం పరకాల పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనైనది ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి , సమన్వయ కమిటీ సభ్యుడు సోద రామకృష్ణ, కుంకుమేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, మల్లక్కపేట అంజనేయ ఆలయ కమిటీ చైర్మన్ అంబీరు మహెందర్, మార్కెట్ డైరెక్టర్ దాసరి బిక్షపతి , పరకాల మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, ఆయా గ్రామాల అద్యక్షులు కార్యదర్శు లు, సీనియర్ నాయకులు, యువజన సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రాష్ట్ర బడ్జెట్ లో విద్య రంగానికి మొండి చేయి

**చూపించిన కాంగ్రెస్ ప్రభుత్వం పి డి ఎస్ యు**

**హనంకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రంజిత్**

*మార్చి 19, ప్రభాతవార్త బాలసముద్రం :*

బుధవారం కాకతీయ యూనివర్సిటీ మొదటి గేట్ ముందు పి డి ఎస్ యు జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ పత్రాలు దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రంజిత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి మొండిచేయి చూపెట్టినట్టు ఉందన్నారు కేవలం 7. 57 శాతం నిధులు కేటాయించడం అనేది విద్యారంగాన్ని నిరక్ష్యంచేయడమే అన్నారు. ఎన్నికల ముందు మేనిఫెస్టోలో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యతలో విద్యారంగం లేదు అని ఈ బడ్జెట్ చూస్తే అర్థమవుతుందన్నారు. కొఠారి కమిషన్ చెప్పినట్లు రాష్ట్ర బడ్జెట్లో 30 శాతం నిధులు కేటాయిస్తే తప్ప రాష్ట్రాలలో విద్యారంగం అభివృద్ధి జరగదనే విషయాన్ని ప్రభుత్వాలు పెడచెదన పెట్టినట్టు ఈ బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయి అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి విద్యారంగం పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే బడ్జెట్ సవరించి విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ ప్రధాన కార్యదర్శి పవన్ కళ్యాణ్, జిల్లా నాయకులు ముషరాఫ్, ఆదిత్య, ఠాగూర్, యుగేందర్, రాజు,





## ఎస్ డి ఎల్ సి డైరెక్టర్ సురేష్ లాల్ ను కలిసిన డి వై ఎస్ ఓ అశోక్ కుమార్

*ప్రభాతవార్త హన్మకొండ (విద్యా విభాగం) మార్చ్ 19:*

కాకతీయ యూనివర్సిటీ దూరవిద్య కేంద్రం డైరెక్టర్ గా నియమితులైన డాక్టర్ సురేష్ లాల్ ను హనుమకొండ యువజన క్రీడాభివృద్ధి అధికారి గుగులోతు అశోక్ కుమార్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కాకతీయ యూనివర్సిటీ ఎస్డిఎల్ సి భవనంలో మంగళవారం హనుమకొండ



డిఎస్ఎ కోచులతో డీ వై ఎస్ ఒ అశోక్ కుమార్ కలిసి అభినందించారు. ఈ సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ స్వయంకృషితో అంచలంచలుగా ఎదుగుతూ ప్రతిష్టాత్మకమైన కాకతీయ యూనివర్సిటీ ఎస్ డి ఎల్ సి డైరెక్టర్ గా నియమితులవడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కోచ్ లు నరేందర్, శ్రీమన్నారాయణ, రమేష్ నవీన్, అఫ్జల్, రాజు, జీవన్, ప్రభుదాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ హై స్కూల్ (ఐఐటి) ఎక్సైజ్ కాలనీ హనుమకొండ వారి ఘన వార్షికోత్సవం

*ప్రభాతవార్త హన్మకొండ (విద్యా విభాగం) మార్చ్ 19:*

స్థానిక ఎక్సైజ్ కాలనీ ఆదర్శ హై స్కూల్ (ఐఐటీ) వార్షికోత్సవం సోమవారం నాడు అంబేద్కర్ భవన్లో ఘనంగా నిర్వహించారు. ఇందులో ఏటూరు నాగారం సిఐ కిరణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు చదువు తో పాటు ఆట, పాటల్లో వారికి నచ్చిన రంగాల్లో



ప్రతిభను ప్రోత్సహించాలని తల్లి దండ్రులకు విన్నవించారు.ఈ సందర్భంలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొని అదరగొట్టారు.ఆదర్శ హై స్కూల్ డైరెక్టర్లు శ్రీపాల్ రెడ్డి, శివ నాగేశ్వర్ , నరసింహారావులు మాట్లాడుతూ మా పాఠశాల చరివిన విద్యార్థులు ఐఐటి లో మంచి ర్యాంకులు సాధించారని, విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేసిన ప్రిన్సిపాల్ ప్రపన్న, వైస్ ప్రిన్సిపాల్ కవిత ఉపాధ్యాయ బృంధానికి, విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు

## రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం

**ఏ .ఐ.ఎస్. బి రాష్ట్ర కన్వీనర్ హకీమ్ నవీద్ , ఆరోపణ.**

*ప్రభాతవార్త హన్మకొండ (విద్యా విభాగం) మార్చి 19:*

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025/2026 రాష్ట్ర బడ్జెట్ 3,04,956 లో విద్యా రంగానికి కేవలం 23,108 కోట్ల రూపాయలు (7.57!!) కోట్లు మాత్రమే నిధులు కేటాయించడం కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులు లో విద్యారంగానికి తీరని అన్యాయం చేసిందని ఏ.ఐ.ఎస్.బి రాష్ట్ర కన్వీనర్ హకీమ్ నవీద్ ఆరోపించారుఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో 30!! నిధులు కేటాయించాలని అనేక సందర్భంలో ప్రభుత్వానికి డిమాండ్ చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా గత ప్రభుత్వాల మాదిరిగానే విద్యారంగానికి తక్కువ నిధులు కేటాయించి, తీవ్ర నిరక్ష్యం చేసిందని హకీమ్ నవీద్ ఆవేదన వ్యక్తం చేశారు, గత ప్రభుత్వాల నిరక్ష్యం వల్ల, పేరుకుపోయిన కొన్ని వేల కోట్ల రూపాయల ఫీజు రీయంబర్స్మెంట్ ఈ ప్రభుత్వ హయాంలో బాకీలు తీరుతాయని ఎన్నో ఆశలు పెట్టుకున్న సందర్భంలో, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కేటాయింపులు లో "ఫీజు రీయంబర్స్మెంట్ ఊసే లేదు" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర బడ్జెట్ను సవరించి విద్య రంగానికి 30!! నిధులు కేటాయించి , పెండింగ్ లో ఉన్న ఫీజు రీఎంబర్స్మెంట్ కొరకు ప్రత్యేక నిధులను కేటాయించాలని హకీమ్ నవీద్ డిమాండ్ చేశారు

# టీ జి ఎస్ ఆర్ టి సి కి ఒక్క రూపాయి అదనంగా ఇవ్వని బడ్జెట్

## బడ్జెట్ ను సవరించి ఆర్టీసీ కి 10000 కోట్లు కేటాయించాలి

## స్టాఫ్ వర్కర్స్ ఫెడరేషన్ డిమాండ్

*మార్చి 19, ప్రభాతవార్త బాలసముద్రం :*

202425 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ కు 202526 సంవత్సరం బడ్జెట్ లో ఒక్క రూపాయి కూడా అదనంగా కేటాయంచకుండా ఆర్టీసీ కి అన్యాయం చేసారు. బడ్జెట్ లో సవరణ చేసి10,000 కోట్లు ఆర్టిసి కి కేటాయించాలని టీ జి ఎస్ ఆర్ టి సి స్టాఫ్ !! వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది. మహాలక్ష్మి ్మ పథకం లో ఇస్తున్న జీరో టికెట్స్ విలువ నెలకు 400 కోట్లు, అంటే సంవత్సరం కు 4800 కోట్లు ఉంటుండగా బడ్జెట్ లో కేవలం 3084 కోట్లు అంటే నెలకు 256 కోట్లు మాత్రమే కేటాయించారు. ఎస్సీ, ఎస్టి సబ్ ప్లాన్ నిధుల నుండి మరో 1000 కోట్లు సమాకురుస్తారన్నా మొత్తం 4084 కోట్లు అంటే నెలకు 340 కోట్లు గానే ఉంటుంది. విద్యార్థులు, ఇతర సెక్షన్స్ కు ఇస్తున్న రాయితీల విలువ 600 కోట్లు ఉంటుంది. అలాగే విద్యుత్ బస్ ల నిర్వహణలో ఆదాయానికి, ఖర్చుకు మధ్య వస్తున్న గాప్ ను ప్రభుత్వం చెల్లించాలి. అలాగే మండల మహిళా సమాఖ్య ల నుండి అద్దెకు తీసుకొనే బస్ లకు 6 శాతం ఆర్టీసీ లపై అదనంగా పడే వడ్డీ భారం ప్రభుత్వం ఇవ్వాలి. రాష్ట్రం లో ప్రయాణికుల సంఖ్య 20 లక్షలు పెరిగింది. అందుకు అనుగుణంగా బస్ లు పెంచడం కోసం ఆర్టీసీ కి నిధులు కేటాయించకుండా గత ప్రభుత్వం దారిలోనే నడుస్తున్నది. కార్మికుల పిఎఫ్, ఎస్ ఆర్ బి ఎస్, ఎస్ బి టి, సి సి ఎస్, సంస్థల డబ్బులు 3200 కోట్లు ఆర్టీసీ వాడుకొన్నది. ఆర్టీసీ నుండి రిటైర్ అయిన కార్మికులకు టెర్మిన లీవ్ ఎనకాష్ మెంట్ 2022



నుండి ఏప్రిల్ నుండి చెల్లించలేదు. 2017 పే స్కేల్ అరియర్స్, 179 నెలల దీతి అరియర్స్ చెల్లించలేదు. 2021 ఆర్ పి ఎస్ చేయలేదు. 2025 ఏప్రిల్ 1 నుండి మరో ఆర్ పి ఎస్ ఉంది. అందుకే ఆర్టీసీ కి ఉన్న అప్పులు అన్నింటిని ప్రభుత్వ ఈక్విటీ గా మార్చాలని లేదా బడ్జెట్ లో 3 శాతం నిధులను 3 సంవత్సరాల పాటు కేటాయించాలని ఎస్డబ్ల్యుఎఫ్ డిమాండ్ చేస్తూ వస్తున్నది. మొత్తం ఆర్టీసీ కార్మికొద్యమం కూడా ఇదే డిమాండ్ చేస్తున్నారు.కానీ ప్రభుత్వం ఒక్క సమస్యకు పరిష్కారం కూడా ఈ బడ్జెట్ లో చూపించలేదు. ఆర్టీసీ బస్ లు పెంచామని, 6400 కొత్త ఉద్యోగాలు ఇచ్చామని ఏ ప్రాతిపదికన చెప్తున్నారో ఆర్థిక మంత్రి గారు ప్రజలకు వివరించాలి. ప్రభుత్వం వచ్చిన 15 నెలల కాలంలో 3500 మంది కార్మికులు రిటైర్ అయితే ఒక్కరిని కూడా కొత్త గా రిక్రూట్మెంట్ చేయక పోగా, కొంత మంది సర్వీస్ లో ఉండి చేసనిపోయిన కుటుంబాలలో దాదాపు 500 మంది కి అది కూడా 3 సంవత్సరాలు కన్సలిడేటెడ్ పద్ధతిలో నియమించారు. 3040 మందిని రిక్రూట్ చేస్తామని పదే పదే చెప్పడం తప్ప రిక్రూట్మెంట్ చేయలేదు. అంతే కాక విద్యుత్ బస్ లు తీసుకొచ్చి ఉన్న వారినే ఇంటికి పంపే దానికి కేంద్ర ప్రభుత్వం తెచ్చిన విధానానికి రాష్ట్ర ప్రభుత్వం వత్తాసు పలుకుతున్నది. తక్షణమే ఆ విధానాలను మార్చుకొని ఆర్టీసీ కి బడ్జెట్ లో 10,000 కోట్లు కేటాయించాలని, వాటిని ప్రతినెలా ఆర్టిసి కి సక్రమంగా ఇవ్వాలని టీజీఎస్ఆర్టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది అని రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్య దర్శులు వీరాంజనేయులు, వి ఎస్ రావు అన్నారు.

# దామెరకొండ కొమురయ్యను పరామర్శించిన బిసి సంఘం నాయకులు.

*శాయంపేట, మార్చి 19, (ప్రభాతవార్త)*

శాయంపేట మండలం ఆరేపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు దామెరకొండ కొమురయ్య పటేల్ అనారోగ్యంతో ఇటీవల



శస్త్ర చికిత్స జరిగిన అనంతరం వారిని వరంగల్ 26 వ డివిజన్ నాయకులు బిఎల్ఎఫ్ కార్యదర్శి ఐతం నగేష్, బీసీ బహుజన సంఘ రాష్ట్ర అధ్యక్షులు ధర్మపురి రామారావు, తెలంగాణ ఉద్యమకారులు రౌతు శ్రీనివాస్ లు పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో జరుగుతున్న రాజరికపు పాలనపై పోరాడేందుకు ఆ భగవంతుడు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని కోరినట్లు పేర్కొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

## బీసీ కులగణన ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించిన సందర్భంగా

## సీఎం ంవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

*రాయపర్తి ప్రభాతవార్త మార్చ్ 19*

ఈరోజు రాయపర్తి మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం దేశంలోనే అత్యంత శాస్త్రీయంగా పారదర్శకంగా కుల గణన చేసి విద్య, ఉద్యోగం రాజకీయాలలో 42!! బీసీ రిజర్వేషన్లు కు చట్టబద్ధత కల్పించి,మరియు దశాబ్దాలుగా కొనసాగిన ఎస్సీ వర్గీకరణ హేతుబద్ధీకరణ బిల్లుకు సభ ఆమోదం చేసిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి,ఎంమ్మెల్యే శ్రీమతి యశస్విని ఝాన్సీ రెడ్డి,నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి గార్ల చిత్ర పటాలకు పాలభిషేకం చేసి,రాష్ట్ర ప్రజా ప్రభుత్వానికి,మరియు కాంగ్రెస్ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపి బాణా సంచా కాల్చి,మిఠాయి లు పంచుకొని ్నసబారాలు చేసుకున్న కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.!!ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి,మాట్లాడుతూ,!!ఎన్నో ప్రజల ఆకాంక్షను ప్రభుత్వం నెరవేర్చిందని, విద్య ఉద్యోగం రాజకీయాలలో గ్రామీణ పట్టణ స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించే రెండు బిల్లులను రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధి లక్ష ్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని, రిజర్వేషన్లు కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్లో చేర్చి రాజ్యాంగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు, రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం అన్ని వర్గాలుగా అభివృద్ధి చెందుతుందని, రానున్న రోజుల్లో మిగిలిన అన్ని పథకాలు అమలు చేస్తుందని అన్నారు.ఈకార్యక్రమంలో తొర్రూర్ బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్, మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ పీఎం కృష్ణమాచార్యులు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్మండల ఎస్సీ అధ్యక్షులు చిర మల్లయ్య,మండల పార్టీ ఉపాధ్యక్షులు భూక్యా సమయ్య,వల్లాపు కుమార్ రాయపర్తి పట్టణ అధ్యక్షులు మచ్చ రమేష్ ఉపాధ్యక్షులు చేగొండ సాయి కుమార్,టౌన్ జనరల్ సెక్రెటరీ సోడెపు శ్రీనివాస్ ముదిరాజ్, ఊళ్లేంగల యాదగిరి,ఊళ్లేంగల నర్సయ్య, కందికట్ల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



# విద్యకు ప్రాదన్యమివ్వని రాష్ట్ర బడ్జెట్ కడారి భోగేశ్వర్

## టి పి టి ఎఫ్.పూర్వ రాష్ట్రకార్యదర్శి

*వరంగల్ బ్యూరో , ప్రభాత వార్త*

ప్రభుత్వ బడుల వసతుల కల్పనలో జాతీయస్థాయిలో 36 రాష్ట్రాల్లో తెలంగాణ 32వ స్థానంలో ఉండగా.. నాణ్యమైన విద్య, సమర్థంగా బడుల నిర్వహణలో 27వ స్థానంలో ఉందని తెలంగాణ విద్యా కమిషన్ తెలిపితే, ఆ స్థితిని మెరుగు పరిచే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజు ప్రవేశపెట్టిన రెండో బడ్జెట్లో విద్య కు నిధుల కేటాయింపు లేదు. గత సంవత్సర కేటాయింపు 21,292 ఉండగా , ఈ సంవత్సరం 0.26 శాతం నిధుల



కేటాయింపు అధికంగా ఉంది. ఇది మొత్తం బడ్జెట్ 3,04,965 కోట్లలో విద్య కు 23,108 కోట్ల రూపాయలు ( 7.57 శాతం నిధులు) ప్రభుత్వ విద్యా సంస్థల అభివృద్ధి కి ఏ మాత్రం సరిపోవు. గత సంవత్సరం కన్నా బడ్జెట్ పరిమాణం 1816 కోట్లు మాత్రమే పెరిగినట్లు కనిపించినా , పెరిగిన ధరలు, ద్రవ్యోల్బణానికి సరిపోతుంది. ఉప ముఖ్యమంత్రి తన ప్రసంగంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ గురించి గొప్పగా చెప్పారు. కాని 18,259 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు, 4843 ఉన్నత పాఠశాలల గురించి ప్రస్తావన లేదు. అవి నిధుల లేమితో కునారిల్లుతాయి.కాగా కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్ లో 15 శాతం నిధులు కేటాయిస్తామని సగమే కేటాయించడం ప్రజల కు ఇచ్చని హామీని నెరవేర్చ లేదు. 662 గురుకులాలు స్వంత భవనాలు లేవని ప్రసంగంలో ప్రస్తావించిన మంత్రి భవనాల కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించలేదు.వెరసి బడ్జెట్లో విద్యారంగ అభివృద్ధికి ప్రాధాన్యత కొరవడిందని భోగేశ్వర్ అన్నారు.

# అవయవ దానం మరో వ్యక్తికి పునర్జన్మ నిస్తుంది

*హసన్ పర్తి, మార్చి 19, ప్రభాతవార్త.*

మనం మరణించిన తర్వాత మనలోని అవయవాలను దానం చేయడం ద్వారా మరో వ్యక్తికి పునర్జీవాన్ని ప్రసాదించవచ్చని నేత్ర, అవయవ దాన సేకరణ సభ్యులు తెలిపారు హసన్ పర్తి 66వ డివిజన్ లోని మీసర కొండ నరసయ్య ఇటీవల మృతి చెందిన విషయం తెలిసినదే. వారి కుటుంబ సభ్యుల సహకారంతో నరసయ్య నేత్రాలను సేకరించి, మరో ఇద్దరికి చూపును ప్రసాదించడం జరిగినదని వారు తెలిపారు. మరణించిన తర్వాత వృధాగా పోయే అవయవాలను ఇతరులకు ఇవ్వడం ద్వారా వారి జీవితాలను నిలబెట్టిన వారవుతారని, ఇదే ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకొని నేత్ర, అవయవ దానాలకు ముందుకు రావాలని వారు సూచించారు. ఈ సందర్భంగా నరసయ్య కుటుంబ సభ్యులకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బుధవారం జరిగిన నరసయ్య సంస్మరణ దినం సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రశంస పత్రాన్ని అందజేశారు.




# అంబేద్కర్ విగ్రహనికి గ్రానెట్ బండలు ఉచితంగా అందించిన ఆటో డ్రవర్ రుక్ కుటుంబీకులు

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండలములోని దామెర గ్రామములో నూతనంగా గ్రామస్తులు ఏర్పాటు చేసుకున్న అంబేద్కర్ విగ్రహానికి కొంతమంది యువతి యువకులు ఆర్థిక సహాయాన్ని అందించగా దామెర గ్రామంలో అంబేద్కర్ విగ్రహన్ని ఏర్పాటు చేయుటకు పలు యువకులు ముందు నడిపి అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు కోసం దాతలు ముందుకు రావడం జరిగింది దానిలో ఆటో



డ్రైవర్ సంబంధించిన శిరీ గ్రానైట్ కు చెందిన ధామెర నివాసి శీద. ఖలీల్ పాష తండ్రి రుక్మద్దీన్ (ఆటో డ్రైవర్) కుటుంబ సభ్యులు అంబేద్కర్ విగ్రహానికి కొన్ని బండలను ఉచితంగా అందించడం జరిగిందని అంబేద్కర్ సంఘ సభ్యులు తెలిపారు వారికి కుటుంబ సభ్యులకు అంబేద్కర్ సంఘం రుణపడి ఉంటారనిఈ సందర్భంగా వారు తెలిపారు.....

# చదువులో ఏకగ్రత ఉంటే అత్యుత్తమ స్థాయికి చేరుతారు.

## ప్రిన్సిపల్ మామిడి పృథ్వి.

*శాయంపేట, మార్చి 19, (ప్రభాతవార్త)*

విద్యార్థులకు చదువులో ఏకాగ్రత ఉంటే అత్యుత్తమ స్థాయికి చేరుకుంటారని నవోదయ ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ మామిడి పృథ్వి అన్నారు. బుధవారం పాఠశాల ప్రాంగణంలో 2024 25 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థిని విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ మేరకు పృథ్వి మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు ఏకగ్రతతో పాఠ్యాంశాలను అభ్యసించి గత వార్షిక పరీక్షల్లో మొదటి స్థాయిలో కనబరిచారని విద్యార్థులకు సూచించారు. రాబోయే వార్షిక పరీక్షలు విద్యార్థులు ఏకాగ్రతతో లికించి మొదటి స్థానంలో రావాలని ఆకాంక్షి ంచారు. అనంతరం పదవ తరగతి విద్యార్థుల విద్యార్థులు, 9వ తరగతి విద్యార్థులు విద్యార్థులు గతంలో జరిగిన అనుభూతులను గుర్తుచేసుకొని ఆనందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ మామిడి అనురాధ తో పాటు ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు ఉన్నారు.

